

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-7-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 155 పేజీలు : 10+4 వెల : 6.50



భారీ వర్షాలతో కేరళ అతలాకుతలం

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం.. 10 మంది మృతి

5లో


## కిషన్‌రెడ్డికి రాష్ట్ర బిజెపి పగ్గాలు



### నాలుగు రాష్ట్రాలకు కొత్త సారథులు

ఎపి: పురందేశ్వరి

పంజాబ్: సునీల్ జాఖడ్

జార్ఖండ్: బాబూలాల్ మరాండి

**తెలంగాణలో పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈటల నియామకం**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై4:** వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు,త్వరలో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ బిజెపి సంస్థాగత మార్పులు చేపట్టింది. తెలుగు రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాలకు నూతన అధ్యక్షులను నియమించింది. ఈ మేరకు జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా... తెలంగాణకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించారు. ఎపిలో కేంద్ర మాజీ మంత్రి పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. అలాగే, తెలంగాణలో ఎన్నికల నిర్వహణ >>2

## అసమాన వీరుడు అల్లూరి

### అతడి పోరాటం, దేశభక్తి స్ఫూర్తిదాయకం: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### గడ్డి పరకలను గడ్డపారలుగా మార్చిన యోధుడు: సిఎం కెసిఆర్

### గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి

సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపులో 30 అడుగుల కాంస్యవిగ్రహం ఆవిష్కరించిన రాష్ట్రపతి



మంగళవారం హైదరాబాద్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల్లో విల్లు ఎక్కుపెట్టిన రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో గవర్నర్ తమిళిసై, ముఖ్యమంత్రి కెసిఆర్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై4:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125 జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో అంగరంగ వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అతిథిగా హాజరయ్యారు. ఆమెతో పాటు ఈ వేడుకల్లో గవర్నర్ తమిళిసై,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు,కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీలోని భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి స్మృతివనాన్ని వర్చువల్‌గా ద్రౌపది ముర్ము ప్రారంభించారు. అలాగే 30 అడుగుల అల్లూరి కాంస్య విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ద్రౌపది ముర్ము... అన్యాయాలపై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన >>2

## కాషాయ జెండా ఎగరడం ఖాయం



### కిషన్‌రెడ్డితో కలిసి కెసిఆర్‌ను ఓడిస్తాం: ఈటల

**హైదరాబాద్ (హాయత్‌నగర్), జులై 4 ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ హైకమాండ్ శబాష్ అనేలా కాషాయజెండా ఎగురవేయడమే లక్ష్యంగా కిషన్‌రెడ్డితో కలసికట్టుగా పనిచేస్తామని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా ఎంపికైన తరుణంలో మంగళవారం ఆయన హాయత్‌నగర్‌లో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఇటీవల హైటెక్‌సిటీలో జరిగిన బీజేపీ నేషనల్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డా ఆధ్వర్యంలో సంస్థాగత మార్పులకు నిర్ణయించినట్లు తెలిపారు. 2019లో ఎన్నికల సమయంలోనే >>2

## పొంగులేటితో రాజగోపాల్‌రెడ్డి భేటీ



### తిరిగి కాంగ్రెస్‌లో చేరికపై చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై4:** కాంగ్రెస్‌లో చేరికల జోష్ కన్పిస్తోంది. ఈ క్రమంలోనే బిజెపి, బిఆర్ఎస్ ముఖ్య నాయకులను హస్తం గూటికి రప్పిం చేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఈ క్రమంలోనే ఈ నెల చివరి వారంలో పెద్ద ఎత్తున చేరికలు ఉండే అవకాశాలు ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగా ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు కూడా పార్టీలో చేరడానికి సిద్దంగా ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. వీరు కాకుండా హస్తం నుంచి బిజెపిలోకి వెళ్లిన నాయకులను ఘర్‌వాపసి పేరుతో తిరిగి పార్టీలోకి రప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం మాజీ ఎంపీ,కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో బిజెపి నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భేటీ అయ్యారు. కాంగ్రెస్‌లో >>2

## రాష్ట్రానికి మరో 330 కోట్ల పెట్టుబడి

### పరిశ్రమల మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జులై 4 ప్రభాతవార్త:** హైదరాబాద్ లైఫ్ సైన్సెస్ రంగంలో మరో భారీ పెట్టుబడి చేరింది. తాజాగా ఆరిజన్ ఫార్మాస్యూ టికల్స్ర్వీసెస్ సంస్థ సుమారు రూ.330కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రపంచస్థాయి తయారీయూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. హైదరాబాద్ నగరంలో ఉన్న జినోద్ వ్యాలీలో ఈ యూనిట్ ఏర్పాటు కానున్నది. ఫార్మా దిగ్గజ సంస్థ డా.రెడ్డీస్ లాబరేటరీ సబ్సిడరీ >>2







మంగళవారం హైదరాబాద్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల్లో రాష్ట్రపతి ముర్ముకు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం కెసిఆర్

# అసమాన వీరుడు అల్లూరి

మన్యం వీరుడు అల్లూరి జీవనగాథ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆమె సూచించారు. భగత్ సింగ్ బలిదానం తరహాలో.. అల్లూరి సీతారామరాజు త్యాగనిరతి యావత్ దేశ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాటం,దేశభక్తి అసమానమైనదని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ద్రౌపది ముర్ము మాట్లాడుతూ...' నేతాజీ పోరాటం వల్లే అల్లూరి సీతారామరాజు పోరాటం కూడా ప్రజల్లో స్ఫూర్తి నింపింది. మహనీయుల చరిత్రను భవిష్యత్ తరాలకు భద్రంగా అందించాలి. అల్లూరి ఒక ప్రత్యేకమైన యుద్ధ నైపుణ్యంతో ఆంగ్లేయులపై పోరాటం చేశారు' అని రాష్ట్రపతి వివరించారు. అల్లూరి జీవితం ఒక స్ఫూర్తిదాయకమని గవర్నర్ తమిళసై అన్నారు. అలాంటి వ్యక్తి జయంతి వేడుకల్లో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. అల్లూరి భారతమాత ముద్దుబిడ్డ అని కొనియాడారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో ఏర్పాటు చేసిన అల్లూరి 30 అడుగుల కాంస్య విగ్రహం, స్మృతి వనాన్ని హైదరాబాద్ నుంచి రాష్ట్రపతి వర్చువల్‌గా ప్రారంభించారు.

**కొత్త తరానికి ఆయన పోరాట స్ఫూర్తి: సిఎం కెసిఆర్**

అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాలు కొత్త తరానికి ఆయన పోరాటం స్ఫూర్తిని తెలియజేశాయని సిఎం కెసిఆర్ అన్నారు.' బ్రిటీష్ బంధనాల నుంచి భారతమాత విముక్తి కోసం పోరాడిన మన్యం వీరుడు అల్లూరిఅని చెప్పారు. అల్లూరి గొప్పతనాన్ని,చరిత్రను ముందు తరాలకు తీసుకెళ్లాలి అని చెప్పారు. అల్లూరి సీతారామరాజు దైవాంశ సంభూతుడిని భావిస్తా. మహాకవి శ్రీశ్రీ అల్లూరి గురించి రాసిన తెల్లవారి గుండెల్లో నిదురించిన వాడా... మాలో నిదురించిన పౌరుషాగ్ని రగిలించిన వాడా' సినిమా ఆపట చాల పాపులర్ అయిందన్నారు.

ఆ పాటను నేను చాలా ఇష్టంగా వినేవాడిని అని చెప్పారు. 26 సంవత్సరాల పిన్న వయసులోనే రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారు. భరతజాతి చెప్పుకొనే ఎంతో మంది అమరవీరుల సరసన మేము తక్కువ కాదని మన తెలుగుజాతి నిలబెట్టిన గొప్ప మహనీయుడు అల్లూరి అని సిఎం కెసిఆర్ కొనియాడారు. అన్నెంపున్నెం ఎరుగనటువంటి మన్యం బిడ్డల కన్నీరు తుడిచి, గడ్డిపరకలను గడ్డపారలుగా మార్చిన మహాయోధుడు మన అల్లూరి అని పేర్కొన్నారు.

**గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు: కిషన్‌రెడ్డి**

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... గొప్ప వ్యక్తుల స్మరణతోనే చరిత్రకు గుర్తింపు వస్తుందన్నారు. చరిత్ర స్మరించుకోదగ్గ వీరుడు అల్లూరి సీతారామరాజు అని అభిప్రాయపడ్డారు. 125వ జయంతి వేళ దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి గుర్తు చేశారు. అల్లూరిలో వీరత్వమే కాదు...అనేక కోణాలు ఉన్నాయని, అల్లూరి ఒక వర్గానికే పరిమితమైన వ్యక్తి కాదన్నారు. సూర్యచంద్రులు ఉన్నంత వరకు విస్మరించలేని క్షత్రియ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అల్లూరి వీరుడు మాత్రమే కాదని, వైద్యుడు, ఆధ్యాత్మిక వేత్త కూడా అని పేర్కొన్నారు. 125 జయంతి వేళ అల్లూరికి దేశమంతా గర్వంగా నివాళి అర్పిస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు.

# బండి సంజయ్‌కి కీలక బాధ్యతలు?

**హైదరాబాద్, జూలై 4 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కొత్త అధ్యక్షులు కిషన్‌రెడ్డికి మాజీ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ ట్విట్టర్‌లో శుభాకాంక్షలు తెలిపారు. కిషన్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ కోసం పనిచేస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు. ఇన్నాళ్లు అధ్యక్షుడిగా అవకాశమిచ్చినందుకు పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షుడిగా పార్టీ కోసం కష్టించి పనిచేశానని వెల్లడించారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా సైతం బండి సంజయ్ సేవలను వాడుకుంటామన్నారు. అధ్యక్షుడిగా పనిచేశామని నడ్డా అభినందించారు. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటానని నడ్డా అభినందించారు. అధిష్టానం నిర్ణయం మేరకు నడుచుకుంటానని నడ్డాతో బండి సంజయ్ తెలిపారు. ఏ పని అప్పగించినా చిత్తశుద్ధితో నిర్వహిస్తానని జెపిని నడ్డాకు హామి హామి ఇచ్చారు.

**కిషన్‌రెడ్డి లక్కీ హ్యాండ్: ఎంపీ అరవింద్**

బిజెపి రాష్ట్ర నాయకుడిగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని నియమించిన బిజెపి అధిష్టానానికి బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కిషన్‌రెడ్డి పరిపక్వత కలిగిన రాజకీయ నాయుడు అని ఎంపి ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. కిషన్‌రెడ్డికి లక్కీహ్యాండ్‌గా పేర్కొన్నారు.

**మార్పు బాధాకరం: విజయశాంతి**

రాష్ట్రంలో బిజెపికి నిప్పులు పుట్టించే నడకలు నేర్పిన అధ్యక్షులు బండి సంజయ్ అని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి కొనియాడారు. మార్పు బాధకరం అయినా మరింత మంచి బాధ్యతలు పార్టీ సంజయ్‌కి అప్పగిస్తుందన్నారు. దేశం,ధర్మంకోసం పనిచేసే కార్యకర్తల మనోభావాలు బిజెపి అగ్ర నాయకత్వం గుర్తించబగలదని విశ్వసిస్తున్నారని విజయశాంతి పేర్కొన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:04/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 986714
2nd Prize Rs.7000/- 95639
3rd Prize Rs.3500/-
27437 39899 41331 45921 45966
76704 77992 79111 87348 99433
4th Prize Rs.200/-
2458 3390 4089 4708 5492 6209 6494
8060 8747 9287
5th Prize Rs.100/-
0453 0758 1236 2956 4490 4557 4585
5125 8141 9626
6th Prize Rs.50/-
0096 2283 4053 5256 6633 7307 9199
0341 2284 4258 5461 6725 7403 9414
0519 2302 4300 5512 6758 7486 9479
0573 2874 4399 5579 6774 7620 9589
0665 3111 4407 5587 6826 7643 9593
0995 3184 4559 5645 6882 7659 9641
1015 3302 4579 5691 6901 7793 9686
1187 3331 4637 5738 6925 8037 9803
1201 3426 4651 5747 6958 8106 9911
1451 3546 4772 5930 7001 8152 9939
1533 3642 4897 5967 7019 8237
1569 3767 4909 5994 7096 8383
1665 3872 5149 6078 7164 8629
1847 3874 5207 6242 7213 8991
1940 3929 5208 6492 7247 9196

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 336636
2nd Prize Rs.7000/- 77210
3rd Prize Rs.3500/-
12504 41099 45915 46737 50283
68947 71169 74617 79001 94883
4th Prize Rs.200/-
0056 1562 1582 2254 2509 4544 5702
6495 6725 8034
5th Prize Rs.100/-
1278 1777 2059 4016 6004 6162 6279
7727 8277 8958
6th Prize Rs.50/-
0213 1725 2510 4051 5804 7315 8891
0227 1843 2629 4083 5909 7321 8932
0353 1909 2683 4225 5919 7351 9019
0470 1925 2771 4370 6316 7401 9046
0515 1991 2805 4495 6532 7543 9198
0580 2043 2825 4522 6635 7784 9234
0641 2119 2910 4778 6661 7819 9306
0686 2157 2984 4889 6756 7891 9359
0861 2280 3055 5114 6759 7977 9720
0894 2290 3106 5240 6935 8365 9771
1095 2292 3108 5294 7019 8393
1101 2371 3385 5475 7151 8408
1188 2393 3644 5501 7191 8466
1352 2470 3806 5658 7229 8479
1509 2501 4004 5740 7293 8878

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:04/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 485729
2nd Prize Rs.7000/- 65003
3rd Prize Rs.3500/-
06838 08738 29467 55349 56594
72151 74773 77342 88892 98880
4th Prize Rs.200/-
0927 3051 4127 4604 5133 5577 5908
6464 7701 8180
5th Prize Rs.100/-
0914 1990 2701 3392 5192 5456 6256
6281 8559 8663
6th Prize Rs.50/-
0071 0973 2414 4188 5293 7408 9177
0125 1020 2484 4221 5317 7569 9287
0175 1108 2623 4236 5412 7621 9294
0183 1141 2763 4239 5522 7855 9310
0300 1180 2839 4284 5593 8046 9443
0344 1234 2982 4327 5798 8154 9479
0418 1265 3069 4573 6301 8596 9544
0422 1318 3170 4679 6347 8612 9915
0474 1446 3267 4690 6550 8723 9949
0574 1536 3383 4819 6732 8745 9954
0587 1919 3468 4837 6999 8833
0595 1965 3493 5141 7145 8900
0715 1976 3566 5180 7209 9030
0759 2087 4053 5266 7325 9144
0930 2288 4169 5290 7403 9174

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 538541
2nd Prize Rs.7000/- 96564
3rd Prize Rs.3500/-
12708 25739 29535 35415 53309
71112 77124 79273 84440 90954
4th Prize Rs.200/-
1352 1359 3317 6110 6286 6942 7934
8075 8956 9060
5th Prize Rs.100/-
1025 3134 4595 6111 6125 6320 6470
7442 8687 9792
6th Prize Rs.50/-
0052 1630 3249 4958 6506 7944 9113
0116 1802 3263 5110 6598 8007 9236
0132 1927 3473 5231 6623 8048 9262
0197 2005 3707 5371 6694 8203 9412
0589 2055 3711 5435 6810 8451 9454
0598 2168 3956 5626 6877 8458 9533
0761 2242 3972 5675 6952 8554 9664
0844 2372 4003 5718 7648 8561 9713
0855 2483 4158 5754 7713 8789 9782
1042 2517 4523 5854 7750 8845 9803
1135 2692 4694 5945 7778 8885
1304 2714 4762 6092 7797 8891
1308 2903 4847 6299 7804 8910
1315 2988 4856 6400 7869 8990
1414 3159 4941 6489 7905 9021

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:04/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 299109
2nd Prize Rs.7000/- 25270
3rd Prize Rs.3500/-
08560 09035 10420 18656 29028
29922 65403 76485 92250 99832
4th Prize Rs.200/-
0046 0081 1294 1355 1588 1978 3989
7617 8504 9045
5th Prize Rs.100/-
2166 2789 4040 6151 6442 7484 7612
7881 8693 9002
6th Prize Rs.50/-
0180 1455 3051 4323 6405 7842 8722
0190 1609 3241 4338 6486 8057 9099
0215 1635 3315 4434 6519 8128 9101
0331 1860 3431 4457 6641 8207 9545
0372 1871 3433 4589 6663 8244 9633
0644 2000 3485 4645 6695 8278 9751
0723 2205 3602 4668 7159 8281 9819
0890 2343 3603 5239 7280 8352 9825
0930 2369 3621 5306 7300 8404 9886
0962 2852 3663 5475 7329 8411 9918
0989 2853 3679 5577 7363 8475
1231 2887 3748 5706 7373 8498
1336 2900 4097 5726 7674 8548
1380 2944 4170 6009 7729 8634
1404 2969 4208 6202 7789 8647

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 923478
2nd Prize Rs.7000/- 42089
3rd Prize Rs.3500/-
13080 14625 21968 27748 51940
66261 72188 87995 89043 90727
4th Prize Rs.200/-
0320 0367 1367 2536 3859 4807 5516
5923 8222 9344
5th Prize Rs.100/-
0366 2776 3264 3712 4317 4643 5017
6215 6375 9259
6th Prize Rs.50/-
0064 1617 3102 4373 5964 7371 8849
0072 1747 3112 4594 6107 7384 9122
0121 1815 3253 4671 6380 7441 9359
0232 1889 3552 4700 6464 7529 9469
0492 2101 3565 4749 6581 7637 9496
0554 2164 3734 4805 6622 7932 9548
0800 2449 3770 4879 6656 7948 9593
0890 2532 3800 5031 6701 8000 9626
0937 2637 3848 5370 6704 8220 9772
0947 2657 3909 5448 6933 8250 9824
0967 2822 3975 5590 6964 8386
1077 2842 4018 5717 7010 8434
1296 2886 4034 5856 7177 8554
1404 2952 4168 5873 7281 8663
1610 2956 4363 5879 7305 8806

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:04/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 387160
2nd Prize Rs.7000/- 86596
3rd Prize Rs.3500/-
03524 10855 17490 28000 31470
40691 42327 61125 63460 79526
4th Prize Rs.200/-
0501 2011 3304 4123 5676 5858 6671
7029 9039 9868
5th Prize Rs.100/-
1445 2747 3071 3542 3612 4810 6724
7856 8988 9032
6th Prize Rs.50/-
0042 1604 3150 4353 5366 6630 8432
0088 1615 3252 4373 5400 6718 8510
0102 1798 3396 4396 5413 7047 8944
0297 1837 3409 4398 5556 7164 9265
0300 1885 3440 4403 5577 7354 9371
0385 1999 3457 4420 5691 7369 9436
0483 2019 3491 4476 5748 7496 9479
0524 2041 3623 4506 5814 7599 9501
0620 2307 3653 4512 5850 7616 9621
0667 2376 3788 4658 5873 7928 9754
0732 2837 3926 4779 6028 8002
0803 2892 3971 4855 6065 8042
1047 2937 4024 4961 6214 8052
1287 3004 4159 5095 6250 8120
1432 3082 4261 5151 6534 8173

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 336672
2nd Prize Rs.7000/- 43688
3rd Prize Rs.3500/-
04979 05390 13807 20455 20741
49819 54632 61594 85383 97529
4th Prize Rs.200/-
1348 4719 5483 5757 6518 6782 8435
8823 9249 9552
5th Prize Rs.100/-
1662 3364 5875 6635 6999 7327 7447
8361 9557 9702
6th Prize Rs.50/-
0105 1349 2599 4301 5488 7207 8927
0164 1526 2698 4456 5582 7394 8984
0256 1539 2943 4460 5641 7535 9064
0444 1552 3010 4678 5769 8316 9442
0663 1610 3126 4706 5861 8414 9507
0703 1794 3173 4847 6293 8526 9597
0727 1826 3195 4883 6416 8543 9804
0814 1850 3262 4907 6673 8652 9814
0819 1966 3298 4946 6677 8695 9838
0951 2251 3308 4968 6760 8720 9876
1024 2354 3395 5031 6764 8729
1074 2387 3479 5050 6928 8776
1256 2497 3926 5099 7060 8817
1257 2508 4163 5245 7079 8879
1306 2544 4251 5482 7131 8910

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:04/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 137726
2nd Prize Rs.7000/- 45535
3rd Prize Rs.3500/-
14027 19112 25538 26415 53025
65348 72338 81732 86825 87263
4th Prize Rs.200/-
0461 0507 1490 2149 2514 5436 6701
8235 8963 9201
5th Prize Rs.100/-
0181 1277 1576 1633 5596 7401 7412
8833 8879 9225
6th Prize Rs.50/-
0075 2203 3547 5422 7331 8470 9356
0147 2226 3552 5425 7371 8546 9370
0264 2382 3652 5482 7483 8587 9427
0293 2462 3904 5543 7501 8683 9452
0318 2553 4143 6010 7517 8837 9459
0375 2608 4472 6273 7518 8895 9564
0449 2872 4502 6302 7923 8901 9851
0488 2936 4656 6420 7951 9010 9853
0523 2962 4763 6522 8086 9033 9880
0908 3125 4838 6750 8150 9057 9901
1015 3167 4890 6995 8212 9093
1145 3191 4956 7049 8354 9139
1183 3206 5083 7078 8356 9167
1286 3404 5238 7139 8421 9211
2181 3472 5372 7186 8429 9247

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 652518
2nd Prize Rs.7000/- 63531
3rd Prize Rs.3500/-
00525 19759 30015 30819 32131
63485 67407 77944 80829 94893
4th Prize Rs.200/-
0036 0057 1503 2375 3997 5266 7238
8422 8739 9513
5th Prize Rs.100/-
0137 1268 2116 2184 4606 4621 5394
5758 8085 9674
6th Prize Rs.50/-
0232 1204 2667 4153 6188 7384 9180
0269 1355 2804 4241 6245 7470 9261
0352 1407 2884 4295 6312 7572 9363
0378 1479 2952 4753 6385 7671 9474
0394 1769 3007 4845 6503 7837 9592
0407 1807 3111 4929 6532 7997 9725
0429 1917 3158 4958 6551 8267 9744
0537 2243 3323 5031 6868 8606 9836
0660 2295 3426 5064 6870 8896 9944
0778 2298 3430 5349 6975 8897 9958
0877 2349 3611 5389 7000 9029
0995 2373 3653 5629 7093 9047
1100 2463 3660 5645 7128 9085
1152 2491 3777 5718 7260 9092
1179 2521 4131 6153 7360 9139

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:04/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 948400
2nd Prize Rs.7000/- 83734
3rd Prize Rs.3500/-
15242 26435 26811 37407 48993
59812 61602 72828 83514 94541
4th Prize Rs.200/-
2556 2795 3137 4230 4392 5424 6820
7005 8404 8817
5th Prize Rs.100/-
2408 3233 4493 5156 5292 5363 6397
7651 7731 8693
6th Prize Rs.50/-
0006 1614 2926 4562 6313 7637 8407
0069 1700 3028 4717 6368 7710 8914
0071 1705 3067 4742 6756 7723 8973
0211 1978 3260 5027 6940 7766 9030
0477 2020 3276 5051 7041 7785 9260
0585 2022 3277 5088 7054 7838 9361
0656 2039 3355 5144 7112 8013 9388
0680 2216 3476 5243 7115 8108 9521
1036 2402 3581 5357 7200 8111 9655
1182 2411 3838 5572 7217 8122 9921
1228 2446 3946 5671 7257 8156
1329 2496 3979 5838 7372 8187
1334 2710 4081 6018 7405 8227
1368 2827 4248 6021 7529 8293
1603 2900 4378 6112 7551 8326

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 725123
2nd Prize Rs.7000/- 47942
3rd Prize Rs.3500/-
14553 25896 36322 47109 58879
69651 71319 82304 82908 93501
4th Prize Rs.200/-
0498 1356 1960 3684 5070 5140 7518
8647 9399 9565
5th Prize Rs.100/-
0351 1297 1663 1684 4017 4596 5347
7591 7848 9435
6th Prize Rs.50/-
0016 2254 3982 4693 5993 7762 8697
0189 2292 4079 4915 6126 7783 8806
0485 2323 4095 4968 6215 7820 8925
0880 2523 4111 5003 6398 7835 9170
0903 2526 4222 5165 6418 7909 9227
0939 2880 4255 5263 6562 7943 9312
1182 3079 4284 5272 6894 8019 9451
1195 3372 4375 5291 7030 8038 9687
1465 3539 4410 5430 7069 8045 9907
1550 3616 4432 5453 7182 8170 9996
1818 3703 4484 5499 7202 8203
1947 3722 4539 5738 7280 8476
2012 3835 4580 5763 7375 8517
2115 3906 4601 5800 7432 8630
2199 3909 4660 5980 7486 8696

# కిషన్‌రెడ్డికి బిజెపి పగ్గాలు

కమిటీ చైర్మన్‌గా ఈటల రాజేందర్‌కు బాధ్యతలు అప్పగించింది. బిజెపికి విధేయుడిగా తన బాధ్యతలను నిర్విరామంగా కొనసాగిస్తూ... తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న గంగాపురం కిషన్‌రెడ్డి మరోసారి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఇప్పటికే కేంద్ర మంత్రి పర్యాటక శాఖ మంత్రిగా పనిచేస్తున్న ఆయనకు పార్టీ రాష్ట్ర సారథిగా బిజెపి అధిష్ఠానం బాధ్యతలను అప్పగించింది. 3సార్లు ఎమ్మెల్యేగా,ఓసారి ఎంపీగా గెలుపొంది... కేంద్ర కేబినెట్‌లో చోటు సంపాదించిన కిషన్‌రెడ్డి... తన కృషి, పట్టుదల,నిజాయితీ, ఓర్పుతో కూడిన ఆయన వ్యక్తిత్వమే అధిష్ఠానాన్ని మెప్పించేలా చేసింది.

**కిషన్‌రెడ్డి రాజకీయ ప్రస్థానమిలా..**

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించిన కిషన్‌రెడ్డి... బిజెపిలో సాధారణ కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2010 నుంచి బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా రెండుసార్లు బాధ్యతలు నిర్వర్తించిన ఆయన... తెలంగాణ వచ్చాక 2014 నుంచి 2016 వరకు పార్టీ సారథిగా పనిచేశారు. అసెంబ్లీలో బిజెపి శాసనసభాపక్ష నేతగా రెండుసార్లు వ్యవహరించారు. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, వాజ్‌పేయి ఆదర్శాలకు ఆకర్షితుడైన కిషన్‌రెడ్డి విద్యార్థిగా ఉన్నప్పుడే అప్పటి జనతా పార్టీలో చేరారు. ఓ వైపు పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే ఉంటూ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు తన చదువును కొనసాగించారు. 1977లో రాజకీయాల్లోకి వచ్చిన కిషన్‌రెడ్డి అప్పటి జనతా పార్టీలో యువజన విభాగం నేతగా పనిచేశారు. 1980 భారతీయ జనతాపార్టీ ఆవిర్భావించాక ఆ పార్టీలో చేశారు.

**2014-16 మధ్య బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన కిషన్‌రెడ్డి**

కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2002 నుంచి 2004 వరకు బిజెపి యువమోర్చా జాతీయ అధ్యక్షునిగా పనిచేశారు. 1999లో కార్వాన్ నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగిన కిషన్‌రెడ్డి తొలి ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2004లో హిమాయత్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏర్పడిన అంబర్‌పేట నుంచి 2009,2014లో వరుసగా విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొద్ది ఓట్ల తేడాతో పరాజయం పాలైన కిషన్‌రెడ్డి 2019 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత మోడీ కేబినెట్‌లో హోం శాఖ సహాయ మంత్రిగా చోటు దక్కించుకున్న ఆయన... ప్రస్తుతం పర్యాటక శాఖ మంత్రిగా కేబినెట్‌లో కొనసాగుతున్నారు.

ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కారానికి తనవంతు ప్రయత్నం చేస్తుంటారని కిషన్‌రెడ్డికి పేరుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో షాక్ తిన్నప్పటికీ ఫలితాలు వచ్చిన మరుసటిరోజే అంబర్‌పేటలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకోవడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్‌పేటలో వెయ్యి ఓట్ల తేడాతో ఓడిన కిషన్‌రెడ్డి,లోక్‌సభ ఎన్నికల్లో అదే అంబర్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో 45వేల మెజారిటీని సాధించడం విశేషం. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడమే కాకుండా కరోనా సమయంలో అవిశ్రాంతంగా పనిచేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సౌమ్యుడు,వివాద రహితుడు, పార్టీకి విధేయుడుగా తన బాధ్యతలను నిర్విరామంగా కొనసాగించడం ద్వారా ప్రత్యేక ప్రజల్లో మంచి ఆదరణ సంపాదించారు.

**పంజాబ్, జార్ఖండ్‌లో..**

**న్యూఢిల్లీ:** సార్వత్రిక ఎన్నికలకు భవిష్యత్‌కార్యాచరణను ఇప్పటినుంచే బిజెపి రూపొందిస్తోంది. పలు రాష్ట్రాల బిజెపిచీఫ్‌లను కూడా మార్చింది. ఈ ఏడాది డిసెంబరులో ఎన్నికలకు రానున్న రాష్ట్రాల చీఫ్‌లను కూడా మార్చివేసింది. ఏపి తెలంగాణరాష్ట్రాలతోపాటు జార్ఖండ్, రాజస్థాన్ రాష్ట్రాలకు సైతం పార్టీ చీఫ్‌లను మార్చింది. ఇందులోభాగంగా పంజాబ్‌కు మాజీ ఎంపి కాంగ్రెస్‌పార్టీనుంచి బిజెపిలో గత ఏడాది వచ్చిచేరిన సీనియర్ నాయకుడు సునీల్‌కుమార్‌జాఖర్‌కు రాష్ట్ర బిజెపిసారథ్యబాధ్యతలు అప్పగించింది. పంజాబ్‌లో జాతీయత, సమైక్యత, సోదర భావంపెంపొందాలంటే బిజెపి ప్రభుత్వం రావాలని అందుకే బిజెపిలోకి వచ్చానని చెప్పిన సునీల్‌జాఖడ్ ఇపుడు పంజాబ్ బిజెపి చీఫ్‌గా నియమితులయ్యారు. అలాగే జార్ఖండ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ప్రస్తుత అసెంబ్లీ విపక్షనేతగా ఉన్న బాబూలాల్ మరాండి జార్కండ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ప్రకటించారు. కొత్తచీఫ్‌లతోపాటు దేశవ్యాప్తంగా రాష్ట్రాల చీఫ్‌లు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర ఇన్‌ఛార్జిలను ఢిల్లీకి రావాలని బిజెపి ఆదేశాలు జారీచేసింది. చిత్తోర్‌ఘర్ ఎంపి సిపిజోషిని రాజస్థాన్ బిజెపి అధ్యక్షుడుగా ప్రకటించిన హైకమాండ్ బీహార్‌లో ఎమ్మెల్సీ సామ్రాట్‌చౌదరిని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా నియమించిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రాలన్నీ ఇపుడు కొత్తగా అసెంబ్లీ ఎన్నికలకు వస్తున్నాయి. వీటితోపాటు వచ్చే ఏడాదిజరిగే సార్వత్రిక ఎన్నికలకు రాష్ట్రాల కేడర్‌ను సన్నద్ధంచేయడంకోసం కూడా ఈ నియామకాలుచేసినట్లు తెలుస్తోంది.




నిత్యావసరాలు, కూరగాలపై పెరిగిన ధరలపై నిరసనగా ఢిల్లీలో మంగళవారం ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

# కాషాయ జెండా ఎగరడం ఖాయం

తెలంగాణలో లక్ష్మణ్ సారథ్యంలో బీజేపీ నాలుగు పార్లమెంట్ స్థానాలను గెలిచనపుడే రాష్ట్రంలో కాషాయ పాలనకు అంకురార్పన జరిగిందన్నారు. అనంతరం బండి సంజయ్ పార్టీ అధ్యక్షుడిగా దుబ్బాక, హుజురాబాద్ అసెంబ్లీ స్థానాలతో పాటు జీహెచ్‌ఎంసీలో 48 కార్పొరేట్ సీట్లను గెలుపొందిందన్నారు. ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన కిషన్‌రెడ్డికి 35 ఏళ్ల రాజకీయ అనుభవంతో పాటు పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం కూడా ఉందన్నారు. ఆయన నాయకత్వంలో తన అనుభవాన్ని జోడించి తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషిచేస్తానన్నారు. రాజకీయాలలో పూల బాట ఉండదని... ముళ్లబాటలోనే నడవాల్సి వస్తుందన్నారు. పార్టీ ముఖ్య నాయకుల వ్యాఖ్యలపై ఆయన మాట్లాడుతూ... ఏపార్టీలోనైనా వైరుధ్యాలు, విబేధాలు సహజమని వాటన్నింటినీ చర్చలతో సామరస్యంగా పరిష్కరించుకుని గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. బీజేపీలో కార్యకర్త నుంచి ప్రధాని వరకు క్రమశిక్షణతో పనిచేస్తారని వివరించారు. రాష్ట్రంలో కేసీఆర్ అహంకారాన్ని అనిచివేసే శక్తి బీజేపీకి మాత్రమే ఉందన్నారు. కేసీఆర్ బలం, బలహీనతలు అన్నీ తనకు తెలుసునన్నారు. తమ పార్టీలో కుటుంబ పాలన, వారసత్వ రాజకీయాలు ఉండవన్నారు. నిబద్ధతతో పనిచేసే వారికి, ప్రజలతో మమేకమై వారి ఆశిస్సులు పొందేవారికి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ మధ్య పోటీ ఉంటుందని కాంగ్రెస్ పోటీలోనే ఉండదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సామరంగారెడ్డి, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, లచ్చిరెడ్డి, బండారి భాస్కర్, ఉగాది ఎల్లప్ప, కడారి యాదగిరి, ఎర్రవెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మరో 330 కోట్ల పెట్టుబడి

సంస్థ ఆరిజన్ ఫార్మాస్యూటికల్ ఈ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నది. డా.రెడ్డీస్ చైర్మన్ సతీష్‌రెడ్డి, ఆరిజన్ ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ లిమిటెడ్ సిఈఓ అఃల్ రవిలు మంత్రి కెటిఆర్‌ను హైదరాబాద్‌లో కలిసి తన సంస్థ నిర్ణయాన్ని ప్రకటించారు. మంత్రి కెటిఆర్‌తో జరిగిన సమావేశం సందర్భంగా తమ ఆరిజన్ ఫార్మాస్యూటికల్ సర్వీసెస్ భవిష్యత్తు ప్రణాళికలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాము హైదరాబాద్ నగరంలో పెడుతున్న ఈ పెట్టుబడి ద్వారా సుమారు 200 మందికి నేరుగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని, మరో 60నుంచి 70 మందికి పరోక్ష ఉపాధి అవకాశాలు వస్తాయని, ఇవన్నీ కూడా లైఫ్‌సైన్సెస్ రంగంలో ఉన్నత నైపుణ్యం కలిగిన ఉద్యోగాలని మంత్రి కెటిఆర్‌కు వివరించారు. భవిష్యత్తులో తమ పెట్టుబడిని మరింతగా పెంచే ప్రణాళికలను కూడాసిద్ధంచేసుకున్నట్లు తెలిపారు. తాము ఏర్పాటుచేస్తున్న ఈ సంస్థ ద్వారా ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన బయోటెక్ ఇన్నోవేటర్లు భాగస్వామ్యంతో వారి, ఆలోచనలకు, పరిశోదనలకు ఊతం ఇచ్చేలా పనిచేస్తున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన వీరి నైపుణ్యం వలన ప్రపంచస్థాయి బయోటెక్ ఉత్పత్తులను తయారు చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఆరిజన్ ఫార్మాసుటికల్ భారీ ఎత్తున హైదరాబాద్ నగరంలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకురావడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తంచేశారు. బయోటెక్ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సంస్థ విస్తరణ ప్రణాళికలు ఉన్నాయన్నారు. ఆరిజన్ ఫార్మాస్యూటికల్ విస్తరణ ప్రణాళికలు, పెట్టుబడి బయో ఫార్మాస్యూటికల్ రంగంలో హైదరాబాద్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరాన్ని ఫార్మాస్యూటికల్, బయోటెక్నాలజీ కేంద్రంగా తయారు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి దన్యవాదాలు తెలిపిన ఆరిజన్ ఫార్మాస్యూటికల్ సంస్థ సిఈఓ అఃల్‌రవి, తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో ఉన్న మౌలిక వసతు,మానవ వనరుల వల్లనే తాము ఈ పెట్టుబడిని హైదరాబాద్‌లో పెడుతున్నట్లు తెలిపారు. 25 సంవత్సరాల సుధీర్ఘ అనుభవం కలిగిన ఉన్న తాము, బయోటెక్నాలజీ రంగంలో మందుల తయారీ, పరిశోధన, అభివృద్ధి ప్రధాన అంశాలుగా తమ సంస్థ పనిచేస్తుందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ స్థాయి బయోటెక్నాలజీ ఉత్పత్తులను తయారు చేస్తామన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

**5-7-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆరుద్ర
విదియ మ.12-56; ఉత్తరాషాఢ ఉ.08-48
వర్జ్యం మ.12-31 ల 02-00
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** స్త్రీలకు సమస్యలుంటాయి. చోర భయం పొంచి వుంది.

**మిథునం:** వ్యాపారులకు లాభాలుంటాయి. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు చేస్తారు.

**సింహం:** వృత్తి రంగాల్లోనివారికి సమస్యలు ఉంటాయి. స్వల్ప ధన నష్ట సూచన.

**కన్య:** కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల:** ప్రశాంతత కరువవుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి.

**వృశ్చికం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగం లభిస్తుంది.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. కుటుంబ ఖర్చులు పెరుగుతాయి.

**మీనం:** వ్యాపారాభివృద్ధి బాగుంటుంది. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాజగోపాల్‌రెడ్డి భేటీ

చేరికపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. రాజగోపాల్‌రెడ్డి తిరిగి సొంతగూటికి చేరుతారని కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పొంగులేటి రాజగోపాల్‌రెడ్డి భేటీ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇప్పటికే రాజగోపాల్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ చేరికలలో భాగంగానే కొద్ది రోజుల క్రితం నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా... తిరిగి హస్తం పార్టీలోకి రావడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రియాంక గాంధీని కలిసినప్పుడు కూడా రాజగోపాల్‌రెడ్డి ప్రస్తావన తీసుకురాగా రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో చర్చించాలని ఆమె సూచించిన్లు తెలిసింది. బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూడా ఏఐసిసి పెద్దలను తరచూ కలుస్తున్నట్లు తెలుస్తోంది. నెలాఖరున సభలు నిర్వహించి చేరికలు పూర్తయితే పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం వస్తుందని, ఎన్నికల సమయానికి కొత్త చేరికలు క్యాడర్‌లో జోషన నింపుతాయని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలంగాణకు భారీ వర్ష సూచన

## పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్

**హైదరాబాద్,జూలై4, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం బలపడి అల్పపీడనంగా మారింది. అలాగే రుతుపవనాలు చురుగ్గా కదలడంతో ఆవర్తనలు ఏర్పడుతున్నాయని వీటి ప్రభావంతో తెలంగాణలో రెండు రోజుల పాటు తేలికపాటి నుండి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ మేరకు పల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. దాదాపు అన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఉంటాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. ప్రధానంగా రాష్ట్రంలోని సిరిసిల్ల, కరీంనగర్, వరంగల్, జగిత్యాల, హన్మకొండ, సిద్దిపేట్ జిల్లాల్లో అక్కడక్కడ అతి భారీ వర్షం పడనుందని హెచ్చరించింది. అలాగే భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, పెద్దపల్లి, సూర్యాపేట్, ఖమ్మం, జనగాం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణ్‌పేట్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు ఉండి భారీ వర్షాలు కురిసే వీలుందని పేర్కొంది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. అలాగే హైదరాబాద్‌లో ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని. ఆవర్తనం దాని పరిసరాల్లో ఆగ్నేయ బంగాళాఖాతంలో సగటు సముద్ర మట్టం నుండి 3.1 కిలోమీటర్ల నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తు మధ్య కొనసాగుతోందని తెలిపింది. దీని కారణంగా వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

# రూ. 7 లక్షలిస్తే నీట్ పరీక్ష రాసిపెడతాం

## ● ఢిల్లీ ఎయిమ్స్ విద్యార్థుల ఘరానా మోసం

**న్యూఢిల్లీ, జులై 4:** దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ప్రవేశాలకోసం నిర్వహించే నీట్ పరీక్షల్లో భారీ మోసం బయటపడింది. నీట్‌లో ఉత్తీర్ణత సాధించేందుకు అసలైన అభ్యర్థుల స్థానంలో నకిలీ వ్యక్తులతో ఓ ముఠా పరీక్ష రాయిస్తోంది. దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ విద్యార్థులు నడిపిస్తున్న ఈ నీట్ రాకెట్‌ను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. ఈ ముఠా నాయకుడు సహా ఇప్పటివరకు నలుగురు విద్యార్థులను అరెస్టు చేశారు. ఢిల్లీ ఎయిమ్స్‌లో రేడియాలజీ రెండో సంవత్సరం చదువుతున్న నరేశ్ బిష్రోయ్ ఈ రాకెట్ నడుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. నీట్ పరీక్షలో అభ్యర్థుల స్థానంలో నకిలీ వ్యక్తులను ఏర్పాటు చేయించి నరేశ్ వారితో పరీక్ష రాయిస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. డబ్బులు ఆశచూపి అనేక మంది ఎయిమ్స్ విద్యార్థులను నిందితుడు తన గ్యాంగ్‌లో చేర్చుకున్నాడు. ఎక్కువగా ఎయిమ్స్‌లో మొదటి సంవత్సరం చదువతున్న విద్యార్థులతో నీట్ పరీక్ష రాయించేవాడు. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన నీట్ ప్రవేశపరీక్షలో నరేశ్ గ్యాంగ్‌కు చెందిన పలువురు అభ్యర్థుల స్థానంలో పరీక్ష రాస్తూ అధికారులకు చిక్కారు. ఎయిమ్స్‌లో రేడియాలజీ ప్రథమ సంవత్సరం చదువుతున్న సంజూయాదవ్ అనే విద్యార్థి వేరే అభ్యర్థి స్థానంలో నీట్ పరీక్ష రాస్తూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడు. అలాగే మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో గల ఓ నీట్ పరీక్షా కేంద్రంలో మరో ఇద్దరు విద్యార్థులు మహవీర్, జితేంద్ర కూడా ఇలాగే పట్టుబడ్డారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అనంతరం వారిని విచారించగా ఈ ముఠా గుట్టు రట్టయింది. దీంతో ఈ ముఠా నాయకుడు నరేశ్ బిష్రోయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నరేశ్ తన రెండో సంవత్సరం పరీక్ష రాస్తుండగా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఈ గ్యాంగ్ గురించి కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నకిలీ విద్యార్థులతో ప్రవేశపరీక్ష రాయించేందుకు ఒక్కో అభ్యర్థి నుండి రూ.7 లక్షలతో ఈ గ్యాంగ్ డీల్ కుదుర్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. మొదట




రూ.లక్ష అడ్వాన్స్ తీసుకుని, పరీక్ష రాసిన తర్వాత రూ.6 లక్షలు చెల్లించేవారట. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ముఠాలో ఇంకా ఎంతమంది విద్యార్థులున్నారనే దానిపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

### పోలీసు కొలువుల భర్తీ.. తుది ఫలితాల విడుదలకు

# రిక్రూట్‌మెంట్ బోర్డు కసరత్తులు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖతో పాటు రవాణా, అబ్కారీ సహా మరో రెండు విభాగాల్లో 17 వేల పైచిలుకు పోస్టుల భర్తీకి సంబంధించిన తు ది ఫలితాలను విడుదల చేసేందుకు పోలీసు నియామక మండలి సన్నామాలు చేస్తోంది. పోలీసు శాఖలో సివిల్, సాయుధ బలగం, టిఎస్ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, సిపిఎల్, ఐ టి, ఫింగర్ ప్రింట్ బ్యూరోలో ఎస్ఐ, ఏఎస్ఐ. కానిస్టేబుల్ తత్సమాన పోస్టులు, అబ్కారీ, రవాణా విభాగాల్లో కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల కోసం దాదాపు ఎనిమి ది నెలల పాటు భర్తీలు జరగడం తెలిసిందే. ఈ పోస్టుల కోసం 12 లక్షల మందికి పైగా నిరుద్యోగులు, విద్యావంతులు దరఖాస్తు చేయడం విదితమే. దీని తరువాత పురుషులకు 1600 మీటర్లు, మహిళలకు 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించగా ఇందులో రమారమి 60 శాతం మంది వరకు ఉత్తీర్ణత సాధించారు. దీ ని తరువాత పలు క్రీడా అంశాలలో జరిగిన పోటీలలో 60 శాతం వరకు అభ్యర్థులు విజయం సాధించారు.

అయితే ఎత్తు కొలిచేందుకు యంత్రాలను వాడడం వివాదా నికి దారితీయడంతో ఈ విషయంలో కోర్టు జోక్యంతో బోర్డు వెనక్కు తగ్గింది. దీంతో పాటు మరో రెండు విషయాలపైనా కోర్టు జోక్యం చేసుకుంది. దీని తరువాత చివ రగా జరిగిన రాత పరీక్షలో కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు లక్షా ఎనిమిది వేల మంది, ఎస్ఐ తత్సమాన పోస్టులకు 40 వేల మందికి పైగా అభ్యర్థులు ఉత్తీర్ణుల య్యారు. దీని తరువాత ఇటీవల జరిగిన కానిస్టేబుల్ అభ్యర్థుల సర్టిఫికేట్ల పరిశీలనలో పది శాతం మంది అభ్యర్థులు ఫెయిల్ అయ్యారు, వీరిలో ఇంటర్ ఫెయిల్ అయిన వారు, వయస్సు దాటిపోయిన వారు, ఐటిఐ చదివిన వారు ఎక్కువగా వున్నారు. ఎస్ఐ పోస్టుల వరకు వస్తే ఇందులోనూ కొందరు ఫెయిల్ అయ్యారు. మొత్త ం మీద 17 వేల పైచిలుకు పోస్టులకు లక్షా పాతికవేల మంది వరకు అభ్యర్థుల వరకు తుది ఎంపికలో స్థానం పొందారు. వీరి నుంచి రిజర్వేషన్ రోస్టర్ ప్రకారం ఓసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి, ఓపెన్ క్యాటగిరిల ప్రాతిపదికన ఎస్ఐ, ఏఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఈ ప్రక్రియను పోలీసు నియామక మండలి వేగంగా చేయసాగింది. వచ్చే సెప్టెంబర్ నెలలో పోలీసు కొలువలకు ఎంపికైన వారిని శిక్షణకు పంపేందుకు పోలీసు శాఖ ఏర్పాట్లు చేస్తుండడం తో తుది ఫలితాలు వారం రోజుల వ్యవధిలో విడుదలయ్యే వీలుంది.

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
ఫోన్: 040-23489000/
9244-040-23396552, ఫ్యాక్స్: 040-23310076,
టెండరు ప్రకటన
RC.No.2/CIV/2023-24 Date:04-07-2023
నిమ్స్ హాస్పిటల్ హైదరాబాద్ ప్రాంగణంలో నర్సుల హాస్టల్ నవీకరణ మరియు మరమ్మతులకు నమోదిత సంస్థలు/ కాంట్రాక్టర్లు/ ఉత్పత్తిదారుల నుండి టెండర్లు కోరబడుతున్నవి. బిడ్డర్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవలసి వుంది మరియు బిడ్స్ దాఖలు చేయవలెను. టెండరు స్వీకరణకు చివరి తేదీ: 12/జులై/2023 సా.05.00గం.వరకు.
సం/-.మెడికల్ సూపరింటెండెంట్.
DIPR.No.900-DP/CL/Advt/1/2023-24
తేదీ:04.07.2023

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నం.02/2023/WS.ID:435227.
పని సంఖ్య: (1) సివిల్ పని. నెహ్రూ జూలాజికల్ పార్క్ ప్రాంగణంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్ వేయుట. ECV మొత్తం: రూ.9.50 లక్షలు. బిడ్ అప్‌లోడింగ్ ప్రారంభ తేదీ: 04.07.2023 ఉ.11.00గం. నుండి. ముగింపు తేదీ: 18.07.2023 సా. 5.00గం.వరకు. తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద
సం/-. క్యూరేటర్
నెహ్రూ జూలాజికల్ పార్క్, హైదరాబాద్.
DIPR.No.904-DP/CL/Advt/1/2023-24
తేదీ: 04.07.2023

# సాగుపై ప్రతికూల ప్రభావం.. ముందుకు సాగని నాట్లు

### 39 వేల ఎకరాలకే వరి పరిమితం
### 7 జిల్లాల్లో 10 వేల ఎకరాల్లో పడని విత్తులు
### ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాలు ప్రవేశించినా, వర్షాలు లేక ప్రతికూల పరిస్థితుల్లో తెలంగాణలో వానాకాలం పంటల సాగు ముందుకు సాగడం లేదు. పలు జిల్లాల్లో అయితే కనీసం 10 వేల ఎకరాల్లో కూడా పంటలు సాగు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 14,85,787 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి అయితే 0.78 శాతం మేర 39 వేల ఎకరాలకే పరిమితం కాగా, రెండో ప్రధాన పంట పత్తి మాత్రం 24.23 శాతం చొప్పున 12,25,978 ఎకరాల్లో విత్తారు. వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి సమర్పించిన తాజా నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం వానాకాలం సాధారణ సాగు విస్తీర్ణం 1,24,28,723 ఎకరాలు కాగా ఇందులో 12 శాతం మేర 14,85,787 ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. గత ఏడాది ఇదే సమయానికి 20,81,878 ఎకరాల్లో వానాకాలం సాగు జరిగింది. ఇక ఈ వానాకాలంలో రాష్ట్రంలో ప్రధాన పంట వరికి సంబంధించి సాధారణ విస్తీర్ణం 49,86,634 ఎకరాలు కాగా, ఇప్పటివరకూ 0.78 శాతం చొప్పున 39 వేల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. అధికారుల గణాంకాల ప్రకారం గత ఏడాది ఇదే సమయంలో సాగైన వరి కంటే ఈ సారి అధికం కావడం విశేషం. గత ఏడాది ఈ కాలానికి 35 వేల ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడినట్లు అధికారులు లెక్క చూపుతున్నారు. మొత్తంగా వరి, కంది, మొక్కజొన్న, పెసర, జొన్న, రాగి, మినుము వంటి ఆహార ధాన్యాలు 9.79 శాతంగా 92,393 ఎకరాల్లో సాగయ్యాయి. అలాగే మరో ప్రధాన పత్తి పంట రాష్ట్రంలో 50,59,225 ఎకరాల సాధారణ విస్తీర్ణానికి గాను ఇంత వరకూ 24.23 శాతం చొప్పున 12,25,978 ఎకరాల్లో విత్తారు. వేరుశెనగ, ఆముదం, పొద్దుతిరుగుడు, సోయాబీన్ తదితర నూనె గింజల పంటల సాగు 6.70 చొప్పున 35 వేల ఎకరాల్లో వేయడం జరిగింది. కాగా అంతంత మాత్రంగా పడిన వర్షాల కారణంగా రాష్ట్రంలోని సూర్యాపేట్, వనపర్తి, మల్కాజిగిరి, ములుగు, జగిత్యాల, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో 10 వేల ఎకరాల్లో కూడా పంటలు సాగు కాలేదు. రాష్ట్రంలోనే అత్యంత తక్కువగా మల్కాజిగిరి జిల్లాల్లో అయితే కేవలం 12 ఎకరాల్లో మాత్రమే వానాకాలం పంటలు సాగైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు లెక్కలు చూపుతున్నారు. మిగిలిని 6 జిల్లాల్లో 2,085 ఎకరాల నుండి 8,800 ఎకరాల లోపు మాత్రమే వివిధ పంటలు వేశారు. ఇక రాష్ట్రంలోనే అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 60.14 శాతం చొప్పున 3,27,733 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు.

रक्षा सम्पदा कार्यालय
तेलंगाना एवं आंध्र प्रदेश अंचल
सिटी सिविल कोर्ट परिसर
सरदार पटेल मार्ग
सिकंदराबाद – 500 003
డిఫెన్స్ ఎస్టేట్స్ కార్యాలయం
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్ సర్కిల్
సిటీ సివిల్ కోర్టు కాంపౌండ్
సర్దార్ పటేల్ రోడ్
సికింద్రాబాద్-500003
(ఫోన్: 040-27801250-27800503, ఫ్యాక్స్: 040-27800601, ఇ-మెయిల్: deosecu-stats@nic.in
No.21/66/LVI
బహిరంగ వేలం ప్రకటన
తేదీ: 03 జులై 2023
ఇ-వేలం ప్రకటన-సికింద్రాబాద్ కంటోన్మెంట్ యొక్క GLR సర్వే నం.717లో డిఫెన్స్ ల్యాండ్‌పై ప్రకటన హోర్డింగ్స్ నెలకొల్పుట మరియు ప్రదర్శన.
ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి సమాచారం నిమిత్తం ప్రకటించునది ఏమనగా, సికింద్రాబాద్ కంటోన్మెంట్ GLR సర్వే నం.717లో ప్రకటన హోర్డింగ్‌ల నెలకొల్పుట మరియు ప్రదర్శన కొరకు 01 (ఒకటి) సంఖ్య సైట్, 25.07.2023 ఉ.11.00 గం.లకు ఇ-వేలం ద్వారా పరిష్కరించబడుతుంది. ఆ స్థలం కాంట్రాక్టర్లుకు 12.07.2023 మరియు 17.07.2023న ఉ.11.00 గం. నుండి మ.1.00 గం. చూపించబడుతుంది. స్థలం స్వాధీనం చేసిన తేదీ నుండి 2 సంవత్సరాల కాలానికి లైసెన్స్ ఇవ్వబడుతుంది. కాగోరు బిడ్డర్లు, కార్యాలయ ప్రతినిధి సమక్షంలో సదరు స్థలాన్ని సందర్శించి తనిఖీకి అనుమతించబడతారు. ప్రభుత్వ ఇ-వేలం సిస్టమ్ వెబ్ https://eauction.gov.in/eAuction/app యొక్క ఆన్‌లైన్ పోర్టల్, ఇ-వేలం డాక్యుమెంట్‌లు అప్‌లోడెడ్ చేసుకొనవచ్చును.

| క్ర.సం. | GLR సర్వే నం. | సైట్ నం. |
|---|---|---|
| 1 | 717 | 26 |

సం/- (కపిల్ గోయల్, IDES)
డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీసర్
T & AP సర్కిల్, సికింద్రాబాద్

# ఇబ్రహీంపట్నంలో ఘోర రోడ్డుప్రమాదం

### కారు, బైక్ ఢీ: ముగ్గురు యువకులు దుర్మరణం

### మృతులు భారత్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులుగా గుర్తింపు


కె.నవీన్ (ఫైల్)


ఇ.భాను ప్రసాద్ (ఫైల్)


ఎస్.నారాయణ్ రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్ (ఇబ్రహీంపట్నం), జులై 4, ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.కారు బైక్ ఢీ కొన్నాయి.బైక్ ఉన్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇబ్రహీంపట్నం నుండి రాయపోల్ వైపు వెళ్తున్న ఎపి28బిఎస్0010 నెంబరు గల మారుతి ఎర్టిగా కారు ఎదురుగా వస్తున్న టిఎస్08జిపి0552 నెంబరు గల ఆర్15 బైక్‌ను ఢీ కొట్టింది.దీంతో బైక్‌పై ఉన్న ముగ్గురు యువకులు తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందారు.మృతులు నగరంలోని హస్తినాపూర్‌కు చెందిన కె.నవీన్,లంగర్‌హౌజ్ డిఫెన్స్ కాలనీకి చెందిన భానుప్రసాద్,రంగారెడ్డి జిల్లా కందుకూర్ గ్రామానికి చెందిన నారాయణ్ రెడ్డిలుగా గుర్తించారు.వీరందరు మంగల్‌పల్లి భారత్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితియ సంవత్సరం చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు.మృతదేహాలను ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.మృతుల కుటుంబీకులు ఆసుపత్రి వద్దకు తరలిరావడంతో వారి రోధనలు మిన్నంటాయి.కారు డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. కారులో ఎయిర్‌బెలున్స్ తెరుచుకోవడంతో కారు నడుపుతున్న వ్యక్తికి ఏలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ తెలిపారు.

# బండి సంజయ్ అప్పగింతలు

### ఆఫీస్ హాండోవర్.. పంపించేసిన పార్టీ కారు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా రాజీనామా చేసిన అనంతరం బండి సంజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ తనకు కేటాయించిన ఫార్చ్యూనర్ కారును స్టేట్ బిజెపి ఆఫీసుకు పంపించారు. అంతేగాక తన ఛాంబర్‌ను కూడా హ్యాండోవర్ చేశారు.

గతేడాది 2022లో టయోటా ఫార్చూనర్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సంజయ్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ వాహనం కోసం పార్టీ తరఫున రెండు కోట్లు కేటాయించింది. తన అధ్యక్ష పదవి ముగియడంతో బండి సంజయ్ తిరిగి దానిని పార్టీకి అప్పగించారు. రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిజెపి అధిష్ఠానం బండి సంజయ్‌ను తప్పించి కిషన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. దాదాపు మూడున్నరేళ్లుగా రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా సంజయ్ ఉన్నారు. ఢిల్లీలో నడ్డాతో భేటీ ముగిసిన అనంతరం సంజయ్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అధ్యక్ష పదవికి సంబంధించిన మార్పులను బండి సంజయ్‌కు జెపీ నడ్డా వివరించారు. తెలంగాణ బిజెపి కొత్త అధ్యక్షుడిగా ప్రస్తుత కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నియమించారు. పార్టీ పెద్దలు బండి సంజయ్ సేవలను కేంద్రంలో వినియోగించుకోనున్నారు.

# ఖాతాదారులకు ఎస్‌బిఐ కొత్త సర్వీసులు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** దేశీయ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన ఖాతాదారులకు కొత్త సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎస్‌బిఐ 68వ వార్షికోత్సవం సందర్భంగా మరికొన్ని సేవలను ఖాతాదారులకు అందించనుంది. ఇప్పటికే ఎస్‌బిఐ యోనో యాప్ ద్వారా వివిధ రకాల సేవలను కల్పించింది. తాజాగా ఎస్‌బిఐ యోనో యాప్‌లో ఖాతాదారులకు కొత్తగా మరో సేవలను అందించాలని నిర్ణయించింది.

యోనోలో యూపీఐ సేవలను అందిస్తోంది. ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేటు బ్యాంకులకు పరిమితం అయిన యూపీఐ సేవలను ఇప్పుడు ఎస్‌బిఐ అందుబాటులోకి తీసుకొస్తోంది.

ఈ కొత్త సేవలతో ఖాతాదారులైన యూజర్లు యోనో యాప్ ద్వారా స్కాన్ చేసి చెల్లింపులు చేసుకునే అవకాశాన్ని కల్పించింది. అదే విధ:గా ఇతర యూపీఐ యాప్స్‌లో ఉన్నట్లుగానే బై కాంట్రాక్ట్స్, రిక్వెస్ట్ మనీ వంటి సర్వీసులను కూడా పొందే వీలును కల్పించింది. కార్డు అవసరం లేకుండానే ఏటీఎం నుండి డబ్బులు విత్ డ్రా చేయవచ్చు. అంతేకాకుండా ఇతర బ్యాంక్ ఖాతాదారులు కూడా యోనోని ఉపయోగించే వెసులుబాటు కల్పించింది.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(21-07-23): ఆదిలాబాద్; PV97GOL4445440, 4503571, 4512882, 4531398, 4565916, 4572220, 4582181, 4627220. ఆర్మూర్ జిఎల్; PB56GOL4482312, 4490558, 4510643, 4533584, 4552085, 4563841, 4598143, 4630415. బాన్స్‌వాడ; P55MGOL4630420. భద్రాచలం; PX73GOL4406651, 4435893, 4465469, 4502762, 4521051, 4541234, 4551525, 4581544, 4587923, 4600236. భోధన్; P90HGOL4413485, 4414930, 4421264, 4427927, 4428218, 4447653, 4446948, 4447173, 4481749, 4489422, 4489407, 4501659, 4510028, 4522793, 4528709, 4528704, 4543332, 4629866, 4630306. (22-07-23): భోంగీర్; P93HGOL4440524. భోంగీర్; P93HGOL4440524, 4446936, 4523903. భూపాలపల్లి; PZ34GOL4398911, 4435765, 4499333, 4529934, 4532229, 4618772. గద్వాల్; P4J7GOL4399157, 4455455, 4501635, 4627827. గజ్వేల్; P99CGOL4424397, 4420678, 4489526, 4522056, 4519796, 4544806, 4552036, 4596407. హాలియా; P96UGOL4463845, 4464277, 4498762, 4521025, 4549100, 4562398, 4572838. హుస్నాబాద్; P59MGOL4403308, 4582357, 4580659. ఇబ్రహీంపట్నం; P19WGOL4464923, 4501867. జగిత్యాల; PU61GOL4401105, 4484247, 4553432. జనగాం; PZ29GOL4480611, 4532094, 4600268, 4628036. కాగజ్‌నగర్; P71MGOL4422067, 4462974, 4514168, 4589082, 4605777. కామరెడ్డి జిఎల్; P86QGOL4409449, 4415526, 4416781, 4414647, 4423678, 4422567, 4428188, 4439392, 4445357, 4458617, 4465764, 4482243, 4491503, 4489401, 4490357, 4509659, 4521291, 4532701, 4541636, 4564870, 4561607, 4574461, 4580860, 4587953, 4590345, 4587823, 4599970, 4596603, 4620757, 4618581. కరీంనగర్; P565GOL4510830, 4519609, 4542206. (24-07-23): ఖమ్మం; P546GOL4399710. ఖమ్మం; P546GOL4399710, 4406035, 4414353, 4457248, 4454533, 4502664, 4580787, 4628672, 4628324. ఖమ్మం జిఎల్; PB54GOL4412711, 4429062, 4502908, 4509793, 4572987, 4588649. కోరుట్ల; PV44GOL4421299, 4421397, 4454451, 4473938, 4499494, 4520719. కొత్తగూడెం; P7B6GOL4446144, 4466813, 4482709. మంచిర్యాల; P544GOL4436328, 4481954, 4524301, 4551110, 4570372, 4606105. మణుగూరు; P21QGOL4399777, 4440232. మెదక్ టిఎల్; P92HGOL4402141, 4437610, 4437009, 4457404, 4458846, 4473390, 4511302, 4519171, 4519081, 4548955, 4563021. మిర్యాలగూడ; P7B7GOL4421140, 4588611, 4588350. నాగర్‌కర్నూల్; P21DGOL4454858, 4483547, 4503240, 4499637, 4509306, 4534079, 4532287, 4530890, 4530491, 4539866, 4561530, 4621742. నల్గొండ; P558GOL4412454, 4499309, 4499583, 4572160, 4604674, 4605962, 4618161. నర్సంపేట; P23DGOL4503195, 4503360. నిర్మల్; PU60GOL4500393, 4592712. నిజామాబాద్; P561GOL4414791, 4413479, 4454935, 4464080, 4463665, 4473422, 4500819, 4514491, 4530580, 4538944, 4549789, 4579742, 4580011. నిజామాబాద్ జిఎల్; PB94GOL4401076, 4428138. పెద్దపల్లె; PZ33GOL4447924, 4463406, 4570910. రామగుండం; P6W4GOL4459445, 4480538, 4548734, 4599504, 4597159. సదాశివపేట్; P91HGOL4402042, 4406387, 4445080, 4456275, 4489396, 4509422, 4607386, 4618865. షహదనగర్; P22DGOL4540232, 4600033. సంగారెడ్డి; P4D3GOL4423257, 4420295, 4428610, 4502389, 4521420, 4520083, 4542797, 4549882, 4550151, 4572453, 4590476, 4618118. సత్తుపల్లి; P94HGOL4412319, 4430647, 4436016, 4446771, 4446461, 4503846, 4508156, 4523299, 4523260, 4519063, 4533249, 4560959, 4570200, 4622681, 4618393, 4618880. శంషాబాద్; PY30GOL4400482, 4474329, 4474040, 4481517, 4533822, 4627559. సిద్దిపేట్; PU57GOL4445235. వరంగల్; P592GOL4406499, 4457735, 4471336, 4520832, 4520052, 4549347, 4561178, 4622257, 4622383. (25-07-23): వరంగల్ జిఎల్; P04IGOL4462919. వరంగల్ జిఎల్; P04IGOL4462919, 4607817, 4620694.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# పత్తి విత్తనాలకు కొరత.. వ్యాపారుల బ్లాక్ దందా

### రూ.853 పాకెట్ రూ.1,600కు అమ్మకం

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పత్తి విత్తనాలకు డిమాండ్ ఏర్పడింది. సిరిసిల్ల తదిర జిల్లా విత్తన కొరత రైతాంగాన్ని తీవ్రంగా వేధిస్తోంది. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1.60 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో 60 లక్షల ఎకరాల విస్తీర్ణం వరకూ పత్తి సాగు చేయను న్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బీటీ పత్తి విత్తనాలను 450 గ్రాముల చొప్పున ప్యాకెట్లను 853 రూపాయలకు విక్రయించాల్సి ఉంది. కానీ పలు కంపెనీలు తక్కువ ధరకే అంటూ విడిగా కిలోల చొప్పున అధిక ధరలకు పత్తి విత్తనాలను విక్రయిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. మరి కొందరు 450 గ్రాముల ప్యాకెట్‌ను 1,600 రూపాయల చొప్పున భారీగా పెంచి అమ్ముతూ రైతులను దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా సీజన్ ప్రారంభం కావడంతో రైతులు భూములను చదును చేసుకుని దుక్కు దున్నుకుని విత్తనాలు నాటేందుకు కొనుగోలు కేంద్రాలకు వెళుతున్నారు. మరికొందరు రైతులు మృగశిర కార్తె ప్రారంభంలోనే పత్తి విత్తనాలను నాటారు. అయితే ఎక్కువ మంది రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తు ఇంకా విత్తనాలు నాట లేదు. ఈ క్రమంలో వర్షాలు పడతాయని పత్తి విత్తనాలను పలువురు రైతులు కొనుగలు చేసి సిద్ధంగా ఉంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పత్తి విత్తనాలకు డిమాండ్ ఏర్పడటంతో, పలువురు వ్యాపారులు వాటికి కృత్రిమ కొరత సృష్టించి భారీగా పెంచి అమ్ముతున్నాయి. గత్యంతరం లేక రైతులు అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. బిల్లు మాత్రం ప్యాకెట్ ధర వేసినా, దానిపై రెట్టింపు వసూలు చేస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. విత్తన రేట్లు భారీగా పెరగడంతో ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు. కేంద్రం నిర్ధారించిన ధరలకన్నా మించి అమ్ముతున్నారు. ప్రధానంగా తెలంగాణలో సాగు విస్తీర్ణంలో అత్యధికంగా పత్తితే అగ్రస్థానం. అంతర్జాతీయంగా మార్కెట్‌లో పత్తికి రికార్డు స్థాయిలో ధరలు పలుకుతుండడంతో ఈసారి రైతాంగం ఈ పంటను సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని విత్తనాల కొరత పేరుతో రైతులను దోపిడీ చేస్తున్నట్లు పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా

### ● 200 కిలోల స్వాధీనం ● ఆరుగురు నిందితుల అరెస్టు.. పరారీలో ఇద్దరు

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జులై 4, ప్రభాతవార్త:** అక్రమంగా గంజాయిని రవాణా చేస్తున్న అంతరాష్ట్ర ముఠా సభ్యులను ఎల్‌బినగర్ జోన్ ఎస్ఓటి పోలీసు లతోపాటు చౌటుప్పల్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 200 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలను ఎల్‌బినగర్ సిపి క్యాంపు కార్యాలయంలో రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ విలేకరులకు వివరించారు. మహారాష్ట్రలోని పుణెకు చెందిన వివేక్ మోహన్‌రావు (36)తో పాటు షోలాపూర్‌కు చెందిన గణేష్ మారుతీరావు, సచిన్ సురేష్, సంతోష్ భరత్, స్వామాట్ సురేంద్ర, బిల్ అశోక్‌లు ముఠాగా ఏర్పడి మహ రాష్ట్రలోని పలు ప్రాంతాలలో గంజాయిని ఎక్కువ ధరకు అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదించాల నుకున్నారు. ఈ నక్రమంలో వీరందరూ కలిసి రెండు వాహనాలలో ఆంధ్రా ప్రాంతంలోని సీలేరు ప్రాంతానికి వెళ్లి అక్కడ కేశవ్ అనే వ్యక్తి ద్వారా కిలో గంజాయి 3 వేల రూపాయిలకు కొనుగోలు చేసి మహారాష్ట్ర ప్రాంతంలో కిలో గంజాయిని రూ. 20 వేలకు విక్రయించడానికి సిద్ధమయ్యారు. ఈ విధంగా కేశవ్ ద్వారా 200 కిలోల గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ గుండా మహారాష్ట్రకు తరలించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎల్‌బినగర్ జోన్ ఎస్ఓటీ పోలీసులు, చౌటుప్పల్ పోలీసులు మంగళవారం ఉదయం పంతంగి టోల్‌గేట్ వద్ద వివేక్ ప్రయాణిస్తున్న వాహనాలపై దాడులుచేసి అదుపులోకి తీసుకని వారి వద్ద నుండి 200 కిలోల గంజాయితోపాటు రెండు వాహనాలు, సెల్‌ఫోన్‌లులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో నిందితులు వివేక్, గణేష్, సచిన్, సంతోష్, స్వామాట్, బిల్ అశోక్ ఉండగా కేశవ్‌తోపాటు దత్తా అనే వ్యక్తులు పరారీలో ఉన్నారు.


అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

వార్త


ఏ సమస్యనైనా
ఎదుర్కోగలవాడు మేధావి.

-కార్లైల్

# అడ్రస్సులేని రహదారి భద్రత!

మానవుడు సుఖానికి సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధిమార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలని అందరికి తెలిసిందే. మరీ ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన బంధువులు, స్నేహితులు గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నామేమోననిపిస్తున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు, లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడు అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు, పునరావృతం కాకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తామని ప్రకటించడం, ఆ తర్వాత మరిచిపోవడమో లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. తాజాగా మొన్న శనివారం తెల్లవారుజామున మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకున్నది. బుల్దానా జిల్లాలో జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో ఇరవైఐదు మంది ప్రయాణికులు అగ్నికి ఆహుతయ్యారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటలకు నాగ్‌పూర్ నుంచి పూణెకి ముప్పైమూడు మందితో బయలుదేరిన బస్సు పింపల్‌ఖూటా వద్ద జాతీయ రహదారిపై స్తంభాన్ని డివైడర్‌ను ఢీకొన్న బస్సు బోల్తాపడిపోయింది. నిమిషాల వ్యవధిలో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తప్పించుకునే అవకాశం లేకుండాపోయింది. ఇరవై ఐదు మంది సజీవదహనం కాగా అందులో పదకొండు మంది పురుషులు, పద్నాలుగు మంది మహిళలు ఉన్నారు. మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలి మాంసం ముద్దలుగా మిగలడంతో డిఎన్‌ఎ పరీక్షల ద్వారానే గుర్తించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రమాదానికి అతి వేగంతోపాటు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక దర్యాప్తులో వెలుగుచూసినట్టు తెలిసింది. ఘటనపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే విచారణకు ఆదేశించారు. మృతుల కుటుంబాలకు ఐదులక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ ప్రమాదంతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని ప్రైవేట్ వాహనాల వేగాన్ని నియంత్రించాలని ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ అభిప్రాయ పడ్డారు. ప్రమాదాలను అడ్డుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాకరే ప్రస్తుత పాలకులపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ ప్రమాదం గూర్చి మరవక ముందే మంగళవారం మహారాష్ట్రలోనే జరిగిన రోడ్డు ప్రమాదంలో మరో పదిమంది మృత్యువాత పడ్డారు. ముంబాయి ఆగ్రా జాతీయ రహదారిపై ధులేజిల్లా పలస్నేర్ గ్రామసమీపంలో ఒక ట్రక్‌కు బ్రేకులు ఫెయిల్ కావడంతో నియంత్రణ కోల్పోయి కార్లు బైకులపైకి దూసుకుపోవడంతో పదిమందివరకు మరణించగా మరో అరడజనుమంది గాయపడ్డారు. అలాగే తెలంగాణలో మంగళవారం జరిగిన ప్రమాదాల్లో ఆరుగురుమరణించారు. దేశంలో ప్రమాదాలు అంతకంతకు పెరిగిపోతుండడం అందులో అధికశాతం ప్రమాదాలు చోదకుల నిర్లక్ష్యం, తప్పిదంవల్లనే జరుగుతున్నాయని నిపుణల అధ్యయనాల్లో తేలింది. కొందరు డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండడంవల్ల ఈప్రమాదాలు జరుగుతున్నాయి. మరొకపక్క రహదారుల్లో మద్యం షాపులు పెట్టి అమ్మేందుకు పాలకులు కూడా ప్రోత్సహిస్తున్నారు. దీనివల్ల ఆశించిన మేరకు ఆదాయం పెరుగుతుండవచ్చు కానీ జరుగుతున్న అనర్థాలను పట్టించుకోకపోవడం దురదృష్టం. ఒకరుకాదు, ఇద్దరుకాదు పదులు, వందలు కాదు ఏటా వేలసంఖ్యలో రోడ్డుప్రమాదాల్లో అసువులు బాస్తున్నారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా, మాటలతో ఎంత ఊరట కల్పించినా ఆ లోటు తీర్చలేం, పూడ్చలేం. తమ ఆప్తులను కడసారి చూడడానికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు. ఈ ప్రమాదాల నివారణలో పాలకులు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయడం లేదేమోననిపిస్తున్నది. గంటకు రెండు వందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించిన అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. కానీ అవి పూర్తిగా ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారతదేశం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు. యేటా ప్రపంచంలో రహదారి ప్రమాదాల్లో దాదాపు పద్నాలుగు లక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా. భారత్‌లో లక్షాయాభైవేల మందికి పైగా చనిపోతున్నారు. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లో ఉన్నది రెండు శాతం మాత్రమే. అయినా మొత్తం రహదారి ప్రమాదాల మరణాల్లో పదకొండు శాతం భారత్‌లోనే జరగడం ఆందోళనే కాదు ఆవేదన కలుగుతున్నది. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్ తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు చట్టాలు తీసుకురావడమే కాదు సమర్థవంతంగా అమలు చేయడంతో కొంతవరకు ప్రమాదాలు నివారించగలిగాయి. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు చట్టాలు చేయడమేకాదు అవి అమలు చేసేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. మానవతాదృష్టితోనైనా ఈ ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇంకా ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయక మానవు. వేలాది మంది ప్రాణాలు అర్థాంతరంగా ముగియక తప్పవు.

మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.



లాస్కీ

## ప్రజావాక్కు



### కోతుల బెడద పరిష్కరించండి

రాష్ట్రంలో కోతుల బెడద రోజురోజుకి పెరిగిపోతుంది. అడవులను విడిచి గ్రామీణ ప్రాంతాల్లోకి అవి ప్రవేశిస్తున్నాయి. పల్లెలను వాటి జీవన ఆవాసాలుగా మార్చుకుంటున్నాయి. ఆకలితో అలమటిస్తూ ఊర్లలో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. జనాల చేతుల్లో ఏదైనా కనిపిస్తే లాక్కునే సమయంలో వారిని తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల మధ్య జనాలు బెంబేలెత్తుతున్నారు. అడవుల్లో కోతులకు సరైన ఆహారం దొరక్కపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొనడానికి ముఖ్య కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం స్పందించి కోతులను పట్టి అడవుల్లో విడిచిపెట్టాలి. స్థానికంగా ఆయా గ్రామపంచాయతీల పాలకవర్గం తక్షణ చర్యలు తీసుకోవాలి. అదే విధంగా అడవుల్లో వాటికి అవసరమైన సరిపడా ఆహారాన్ని సమకూర్చాలి. వాటికోసం ఏర్పాటు చేసిన మంకీ ఫుడ్‌కోర్టులను పునరుద్ధరించి సక్రమంగా నిర్వహించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### షిప్పింగ్ హార్బర్ నిర్మాణం

శ్రీకాకుళం జిల్లా ప్రజలు మత్స్యకారులు దాదాపు మూడున్నర దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న భావనపాడు షిప్పింగ్ హార్బర్ ఎట్టకేలకు నిర్మాణానికి నోచుకోబోతోందన్న వార్తనిజంగా ఒక శుభవార్త. భావనపాడువద్ద షిప్పింగ్ హార్బర్ నిర్మాణానికి గత 30 ఏళ్లుగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. 1996వ సంవత్సరంలో ఇక్కడ పనులకు శంకుస్థాపన కూడా జరిగినా పలు కారణాల వలన నిర్మాణం ముందుకు సాగలేదు. అయితే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా దాదాపు మూడువేల కోట్ల రూపాయలతో దీనిని నిర్మించేందుకు అదానీ కంపెనీతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అవగాహన కుదుర్చుకుంది. దీని ద్వారా ఎగుమతులు, దిగుమతులు సులభతరమవడమే కాకుండా మత్స్యకారులకు కూడా మత్స్యసంపదను ఇతర ప్రాంతాలకు పంపించుకునేందుకు వీలుంటుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రైతుకు కరవైన ఆదరణ

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు అరకొరగా పండిన ధాన్యాన్ని తీసుకొచ్చి కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం విక్రయించడంకోసం అడుగడుగునా లంచం ఇవ్వక తప్పట్లేదు. తూకంచేసే గుమస్తాల నుంచి విక్రయ దస్తావేజులు పరిశీలించే అధికారుల వరకు అందిన కాడికి దండుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి నష్టపోయిన రైతును ఆదరించాల్సిన అధికారులు సైతం ఇటువంటి దురాక్రమణాలకు పాల్పడుతున్నారు.

-పుప్పాల నవీన్‌పటేల్, మహబూబాబాద్

### అంటురోగాలు షురూ!

రెండు తెలుగురాష్ట్రాల్లో రుతుపవనాల రాకతో వానలు మొదలయ్యాయి. వర్షాకాలం వచ్చేసింది. వాతావరణంలో తేమ, చల్లగా ఉండడంవలన దోమలు, ఈగలు ఎక్కువవుతున్నాయి. సూక్ష్మజీవులు, వైరస్‌లు వృద్ధిచెందుతాయి. వీటి కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగీ, టైఫాయిడ్, కలరా, అతిసారం, ఫ్లూ వంటి జబ్బులతోపాటు వైరస్ జ్వరాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారు వీరి బారిన పడతారు. మలేరియా తీవ్రమైన చలిజ్వరంతో మొదలవుతుంది. రోజూ విడిచి రోజూ జ్వరం వస్తూ ఉంటుంది. తలనొప్పి, ఒళ్లునొప్పులు కూడా ఉంటాయి. చికెన్‌గునియాలో చలితో జ్వరం, వాంతులు, కీళ్లనొప్పులు, శరీరంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనబడతాయి. వర్షాకాలంలో వ్యాధులకు దూరంగా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచే పాలు, పండ్లు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్‌ల తీసుకోవాలి. పిల్లలకు టీకాలు వేయించాలి. పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి. జంక్‌ఫుడ్‌లకు దూరంగా ఉండాలి.

-డి.జె.మోహన్‌రావు, ఆమదాలవలస, శ్రీకాకుళం

### ఆదేశాలతో సరి?

ఇక నుంచి ప్రతి సంవత్సరం మూడు నెలలు భూసార పరీక్షలు నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు మూడునెలల క్రితం ఆదేశించారు. అయినా రాష్ట్రంలో ఎక్కడా భూసార పరీక్షలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. ఈభూసార పరీక్షలు గత ప్రభుత్వంలో యేటా క్రమంతప్పకుండా నిర్వహించేవారు. రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చేవారు. వాస్తవం చెప్పాలంటే గత నాలుగు సంవత్సరాల నుంచి నామమాత్రంగా కూడా భూసార పరీక్షలు నిర్వహించడం లేదు. సిబ్బందికొరత, ప్రయోగశాలల్లో సదుపాయాలు మృగ్యం. ఇవేమీ సమీక్షించకుండా ఊరికే ఆదేశాలు ఇస్తే ప్రయోజనం లేదు. అధికారులు ముఖ్యమంత్రి మెప్పు కోసం లెక్కలుచెప్పడంతప్పవాస్తవాలు భిన్నంగా ఉంటున్నాయి.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### ఎన్నికల హడావిడి

రాష్ట్రంలో ఎన్నికలు ఇప్పుడే అన్నట్లుగా ఎన్నికల వేడి, వాతావరణం ఊపందుకుంటున్నాయి. రాష్ట్రరాజకీయ పార్టీ అధ్యక్షులు వారి వారి పార్టీలలో అభ్యర్థుల ఎంపిక కోసం వివిధ రకాలైన సర్వేలునిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల కోసం పార్టీ తరపున అభ్యర్థి నిలబెట్టడం కోసం, కార్యకర్తల సూచనలు, సలహాలు, అభ్యర్థి సెలక్షన్ కోసం పార్టీ ముఖ్య నాయకులు చేస్తున్న హడావుడి అంతా ఇంతాకాదు

- మహేష్, వరంగల్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అంతరాలు తొలగించే విద్య అవసరం

**ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలో నైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.**



తండ సదానందం

విద్యా వికాసంతోనే పురోగమనాభివృద్ధి జరుగుతుంది. దేశ ప్రగతికి సాధనం విద్య. అభివృద్ధిని సాధించిన దేశాలే నేడు అభివృద్ధి పథంలో దూసుకు వెళుతున్నాయి. ఏ దేశమైనా అభివృద్ధి చెందిన దేశమంటే అక్కడ విద్యాభివృద్ధిని సాధించినట్లే. విద్యకు అధిక నిధులు కేటాయించి అందరికీ సమాన విద్యను ఉచితంగా అందుబాటులోకి తేవడం మూలంగానే ప్రగతి పథంలో పయనించడానికి మార్గం సుగమమైంది అని చెప్పవచ్చు. ప్రపంచ దేశాలలో నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, కెనడా, అమెరికా దేశాలలో సైతం అత్యుత్తమ విద్యా విధానం అమల్లో ఉంది. అంతరాలు లేని విద్యను ప్రజలందరికీ ఒకే రకమైన విద్యను నాణ్యతతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తున్నాయి. కానీ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినను అందరికీ అంతరాలు లేని విద్య అందుబాటులోకి రాలేదు. రకరకాల విధానాలు రకరకాల పద్ధతులతో కూడిన విద్య ధనవంతులకు ఒకరకమైన విద్యఅనగా నాణ్యమైన విద్య, పేదలకు ఒకరకమైన విద్య అనగా నాసిరకం విద్యను ప్రభుత్వాలు అందిస్తున్నాయి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యావిధానాలు మారుతున్నాయి. వాటి అవసరాలకు, ఆలోచనలకు అనుగుణంగా మారడం వల్ల విద్య సమాజ అభివృద్ధికి దోహదపడటం లేదు. సమాజ హితం, సంక్షేమం కోసం విద్యావిధానాలు రాలేదు. ఇప్పటికీ భారతీయ విద్యావిధానం ఫలితాలు ఇవ్వని ప్రయోగంగానే, విద్య పాలకవర్గాలకు ఉపయోగపడేవిధంగా మిగిలిపోయింది. పరిపాలన సౌలభ్యం కోసం వలస పాలకులు మెకాలే విద్యావిధానం తెచ్చి అమలు చేయడం జరిగింది. అధికార మార్పిడి జరిగిన తర్వాత దేశంలో కొంత మేరకు నాణ్యమైన విద్యను అందించాలని మొదటి తరం పాలకులు తాపత్రయపడ్డారు. తర్వాత ముఖ్యంగా ఆర్థిక సంస్కరణలు అమలైన తర్వాత ప్రపంచీకరణ నేపథ్యంలో పెట్టుబడిదారీ విధానాన్ని పెంచిపోషించే విధంగా ప్రయత్నాలు శరవేగంగా జరిగాయి. నేటి పరిస్థితుల్లో విద్య లాభసాటి వ్యాపారంగా మారి, కార్పొరేట్ విద్య మూడుపువ్వులు ఆరు కాయలుగా బలంగా పునాదులు వేసుకుంది. ఫలితంగా ఎన్నో దురావస్థలు మొదలయ్యాయి. భావితరాల బాల్యాన్ని, వారి అమూల్యమైన జీవితాలను చిదిమేస్తున్నాయి. మార్కెట్లో వస్తువులను ఆకర్షించడానికి ఎలాగైతే మాయాజాల పద్ధతులను ఉపయోగిస్తారో విద్యలో కూడా వాటిని ప్రవేశపెట్టి కార్పొరేట్ సంస్థలలో చదివితేనే ఉన్నతంగా స్థిరపడతారు అనే విధంగా వ్యవస్థను రూపొందించి, చదివిస్తే అందులోనే చదివించాలని ప్రజల మనసుల్లో విషబీజాలు మొలకెత్తింపచేసిఉన్న అరకొర ఆస్తులను తెగనమ్మి విద్యకు అధికంగా ఖర్చు చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో తల్లిదండ్రులు సతమతమవుతుండగా, మరోపక్క ఇష్టంలేని చదువులతో, రకరకాల పరీక్షలలో మార్కులు తెచ్చుకోలేక, అటు తల్లిదండ్రుల ఆశయాలు, నమ్మకాలను నిలబెట్టుకోలేక తనువులు చాలిస్తున్న విద్యార్థులు అనేకం. ఇలాంటి విషాద సంఘటనలు లేని రోజులు లేవు. ప్రాణాలను పణంగాపెట్టే ఇలాంటి విద్యావిధానం మరి ఎక్కడ ఉండదు. ఉండకూడదు. భావితరాలు బలయ్యే విధానం ఎందుకు? ఇలాంటి దుర్మార్గపు విధానాన్ని అంతమొందించడానికి పాలకులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. కానీ ఈ రాష్ట్రంలో ఈ దేశంలో అలాంటి చర్యలు మచ్చుకైనా కూడా కనపడవు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాల చట్టాల ప్రకారం సమాన విద్య, నిర్బంధ ఉచిత విద్య, శాస్త్రీయ విద్య, అందరికీ అందించాలనే నిబంధనలను తుంగలోతొక్కి ప్రైవేటీకరణ కార్పొరేషన్ విధానాలకు వత్తాసుపలుకుతూ, విద్యను అలక్ష్యం చేయడం దేశ ప్రగతికి నిరోధం. ప్రభుత్వమే రకరకాల సంస్థల, పద్ధతుల పేరిట విద్యను అందించడం అభ్యంతరకరం. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, జనరల్ రెసిడెన్షియల్, సోషల్ వెల్ఫేర్,



బిసి వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ, ఏకలవ్య, ఆదర్శ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, సింగరేణి, సైనిక్‌స్కూల్స్, రైల్వే స్కూల్స్ వంటి వాటిని ప్రభుత్వరంగంలో నిర్వహిస్తుండగా, మిషనరీ స్కూల్స్, సరస్వతి విద్యామందిర్, టెక్నో, కాన్సెప్ట్, ఇంటర్నేషనల్, ఐఐటి ఫౌండేషన్, మెడికల్ ఫౌండేషన్ పేరిట పలు రకాల పాఠశాలలు ప్రైవేట్‌రంగంలో నిర్వహిస్తున్నారు. వీటన్నింటిలో ఒకే రకమైన విద్య, ఒకే రకమైన బోధన ఉండదు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం, ఒకే చట్టం, ఒకే ఆలోచన, ఒకే అభిప్రాయం, ఒకే జెండా, ఒకే పార్టీ ఇలా ఏక్‌భారత్, శ్రేష్ట్ భారత్ ప్రస్తావనతో ముందుకు సాగుతున్న నేటి కేంద్రప్రభుత్వం అందరికీ ఒకే విద్యా విధానం ఉండాలని కోరుకోకపోవడంలో మతలబ్‌ఏమిటో? వ్యాపార సంబంధాలలో విదేశీ వ్యవహారాల సంబంధాలలో అంటకాగుతున్న అమెరికా దేశంలో కూడా ఒకే విద్యావిధానం అది ప్రభుత్వం రంగంలోనే ఉండడం విశేషం. అక్కడ 87శాతం పిల్లలు ప్రజాధనంతో నడిచే ప్రభుత్వస్కూల్లోనే చదువుతున్నారు. ఇతర దేశాల కంటే అమెరికాలో ఒక్కో విద్యార్థిపై పెట్టే ఖర్చు చాలా ఎక్కువ. సగటున యేడాదికి ఒక విద్యార్థిపైసుమారు 14,840 డాలర్లు అనగా మన కరెన్సీలో 12లక్షల 17వేలు, కాగా మన దేశంలో ఒక్కో విద్యార్థిపై కేవలం 8297 రూపాయలు మాత్రమే ఖర్చు చేస్తున్నారు. ఈ విషయం ఇటీవల అమెరికాను పర్యటించిన పాలకపెద్దలకు తెలియందికాదు. పలు విషయాలలో ఆ దేశాన్ని అనుసరిస్తున్న విద్యావిధానంలో మాత్రం అనుసరించకపోవడం శోచనీయం. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొన్ని రకాల పాఠశాలలో నాణ్యమైన విద్యను, అన్ని రకాల భౌతిక మౌలిక వసతులను సమకూర్చ ప్రయత్నం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా మారుమూల పల్లెల్లో ఉన్న సర్కారు బడులపై శీతకన్ను వేయడం విద్యనుపేదలకు దూరం చేయడమే. ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా 26వేల 65 సర్కార్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రెండేళ్ల కిందట 7289.54 కోట్లతో మూడు దశలలో పాఠశాలల అభివృద్ధి చేస్తామని ఎక్కువ మంది పిల్లలు చదివే 9123 బడులను ఎంపిక చేసి 3497.62 కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించి 2022-23 విద్యాసంవత్సరానికి కేవలం 299.33కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఈ యేడాదికి మండలానికి రెండు స్కూళ్లు మాత్రమే అభివృద్ధి చేస్తామని పూర్తిస్థాయిలో చేయలేకపోవడం చేసిన పనులకు సకాలంలో బిల్లు చెల్లించకపోవడంతో పనులన్నీ మధ్యలోనే ఆగిపోవడంతో పాఠశాలలో చదివే విద్యార్థినీలు మూత్రశాలలుమరుగుదొడ్లు లేక నానాఅవస్థలు పడుతున్నారు. మధ్యాహ్నభోజన కార్మికులు అప్పులపాలై శ్రమకు తగ్గఫలితం కనీసం రోజువారి కూలీ కూడా గిట్టుబాటుకాక నాణ్యమైనభోజనం అందించడంలో అనేకఅవరోధాలు ఎదుర్కొంటున్నారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులలో నూటికి అరవై శాతం పైగా అర్థాకలితో వచ్చే పౌష్టికాహారం ఎరుగని పిల్లలే ఉంటారు. పాఠశాలల్లోనే కాదు అన్నిరకాల ప్రభుత్వసంస్థల హాస్టల్‌లో యూనివర్సిటీలలో నాణ్యమైన, శుచికరమైన భోజనం అందించకపోవంతో తరచుగా ఆయా విద్యార్థులు హాస్పిటల్స్ బారినపడి తీవ్రఅనారోగ్యానికిగురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలుఅనేకం, ఎన్నో అనుభవంలో ఉన్నాయి. అలాగే నేడు ప్రభుత్వ యాజమాన్యంలో నడిచే అన్నిరకాల విద్యాసంస్థలలో ప్రాథమికస్థాయినుండి యూనివర్సిటీ స్థాయి వృత్తిపరమైన మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రతిష్టాత్మకమైన కోర్సులకు చెందిన కళాశాలలో సైతం బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీలుఎక్కిరిస్తున్నాయి. నాణ్యమైన విద్య అందక విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా నిర్వీర్యం అవుతుంది. పాఠశాల విద్యాశాఖలో 24వేల ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. వీటికితోడు రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ల కింద 5117 కోట్లు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచడం, విద్యాసంవత్సరం ప్రారంభమై 20రోజులు గడుస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో పుస్తకాలు, యూనిఫామ్స్ ఈ సంవత్సరం నుంచి అందచేస్తామన్న నోటుపుస్తకాల పంపిణీకూడా జరగలేదు. దీంతో జూన్ నెలలో కావలసిన సిలబస్ ప్రారంభంకాకపోవడం ఇబ్బందికరం. ప్రపంచవ్యాప్తంగా ఏదేశంలోనైనా, ఏరాష్ట్రంలోనైనా అనుసరించే విద్యావిధానంపై సమాజ ప్రభావం దీర్ఘకాలికంగా ఉంటుంది. విద్య అనేది విద్యార్థులను సమాజ అవసరాలకు అనుగుణంగా తయారు చేస్తుంది. కనుక ఇప్పటికైనా పాలకులు విద్యావ్యాపారాన్ని అన్ని రూపాల్లో అరికట్టి ప్రజల ఆర్థిక, రాజకీయ సాంస్కృతిక అభివృద్ధికి అవసరమైన విద్యావిధానాలను రాజ్యాంగ విలువలపై రూపొందించి కేజీ నుంచి పీజీ వరకు, పరిశోధన రంగంలో కూడా సమాన అవకాశాలతో కూడిన సమాన ఉచితవిద్యను అందించి, ఇతర అభివృద్ధి చెందిన దేశాలలోవలె కామన్‌స్కూల్ విధానాన్ని నిర్వహించిశాస్త్రీయ లౌకిక ప్రజాతంత్ర విద్యావిధానాన్ని మానవీయ విలువలు పెంపొందించే విధంగా ఏర్పాటు చేయవలసిన అవసరం పాలకవర్గాలపైఉంది.

# సిలికాన్ ఇండియా కలలు సాకారమయ్యేనా?

**బి. మధుపాళి**

సెమికండక్టర్, కంప్యూటర్, మైక్రో లేదా ఇంటిగ్రేటెడ్ చిప్స్ రూపంలో ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ ఐసిటి ఉపకరణాల ముఖ్య భాగాలుగా ప్రపంచ మానవాళి ముందు మరో అద్భుత ప్రపంచాన్ని నిలుపుతున్నాయి. నేటి అత్యాధునిక డిజిటల్ విప్లవంతో దేశ సరిహద్దు రేఖలు చెరిగిపోయి, దూరాలు అర్థరహితం కావడంతో భూగోళం ఓ కుగ్రామంగా మారిపోవడం చూస్తున్నాం. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం తిష్టవేసింది. డిజిటల్ అంతర్జాలవలలో ప్రపంచ నలుమూలలు అనుసంధానించబడ్డాయి. ఎలక్ట్రానిక్ ఉపకరణానికి మెదడుగా కంప్యూటర్ సిలికాన్ చిప్ పనిచేస్తుంది. ఆధునిక డిజిటల్ ప్రపంచానికి గుండెకాయగా సెమికండక్టర్ చిప్స్ పేరు పొందాయి. నేటి ఆధునిక శాస్త్రసాంకేతిక యుగంలో సెమికండక్టర్ చిప్స్ రూపంలో సమాచారాన్ని నిల్వ ఉంచడం ఆప్తులతో ప్రేమల్ని పంచుకోవడం (కమ్యూనికేషన్ చిప్స్)వేకువనే నిద్ర లేవడం (లాజిక్ చిప్స్)నిద్రించినప్పుడు అవయవాల పర్యవేక్షణ (సెన్సార్ చిప్స్)చేయడం లాంటి పలుఅంశాలతో సెమికండక్టర్ చిప్స్ బహువిధాలుగా మన జీవనశైలిలో తెలియకుండానే భాగం అయ్యాయి. ప్రపంచంలో ఏ భాగంలో ఏ సమయంలో పయనించినా మనకు సుస్పష్టంగా దారిని చూపగల గూగుల్ మ్యాప్‌లు మానవాళికి ఎంతో మేలు చేస్తున్నాయి. చిప్స్‌లో అంతర్భాగంగా ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పొరలు సిలికాన్ ఉపరితలంపై ఏర్పడి ఉంటాయి. సమాచార నిల్వ, సమాచార ప్రసారం, వేగంగా డేటాను విశ్లేషించడం లాంటి ముఖ్య విధులను సెమికండక్టర్ చిప్స్ నిర్వహిస్తూ, నేటి డిజిటల్ విప్లవానికి కారణమవుతూ ఐసిటి వ్యవస్థలకు పునాదులుగా మారుతున్నాయి. ఆధునిక డిజిల్ ప్రపంచంలో అర్థవాహక చిప్స్ హీరోలుగా అగ్రభాగాన నిలుస్తున్నాయి. ముఖ్యంగా సెమికండక్టర్ చిప్స్ లాజిక్, మెమోరీ చిప్స్ అనబడే రెండు రకాలు ఉంటాయి. ప్రతి ఎలక్ట్రానిక్ ఉపకరణంలో ఈ రెండు రకాల చిప్స్ అవసరం అవుతాయి. ప్రాసెసర్స్, గ్రాఫిక్ కార్డులు లాంటివి లాజిక్ చిప్స్‌కు ఉదాహరణలు కాగా ర్యామ్, యస్‌డి కార్డులు మెమొరీ చిప్స్‌కు ఉదాహరణలుగా పేర్కొనవచ్చు. 1971లో 4004 ట్రాన్సిస్టర్‌చిప్స్ తయారు చేసిన ప్రపంచం నేడు బిలియన్ల ట్రాన్సిస్టర్లను తయారు చేసేస్థితికి చేరినా డిమాండ్‌కు తగిన ఉత్పత్తులను చేయలేకపోవడం విచారకరమే. కొవిడ్ సమయంలో మానవాళిని ఏకంచేసిన సెమికండక్టర్ చిప్స్‌తో కూడిన స్మార్ట్ ఫోన్, డిజిటల్ టివిలాంటి అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు వాడుకుంటున్నాం. ఆన్‌లైన్ విద్యాబోధనలు, వర్క్‌ఫ్రమ్‌హోమ్, ఇ-వాణిజ్యాలు మన జీవనశైలిలో అనివార్యంగా భాగం కావడంచూశాం. అనేక ఎలక్ట్రానిక్ ఉపకరణాలు తయారు చేసే పరిశ్రమలు తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. అత్యంత చిన్నదైనప్పటికీ చిప్స్ లేకుండా డిజిటల్ ప్రపంచం క్షణం కూడా గడవదు. ఆసియాకు చెందిన తైవాన్, చైనా, దక్షిణ కొరియాల్లోని కంపెనీలు సిలికాన్ చిప్స్‌ను పెద్దఎత్తున తయారు చేయడం జరుగుతోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, యూయస్-చైనా సంబంధాలు చెడిపోవడంతో చిప్స్ కొరత పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిప్స్‌కొరత ఇండియాలో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఈ చిప్స్ కొరతను తీర్చడానికి భారత ప్రభుత్వం స్వదేశీ ఉత్పత్తులను సిలికాన్ ఇండియా ప్రోగ్రామ్స్ ను ప్రోత్సహిస్తున్నది. నేడు రాజస్థాన్, ఆంధ్ర, గుజరాత్, పశ్చిమబెంగాల్, తమిళనాడు లాంటి రాష్ట్రాల్లో సిలికాన్ ముడి సరుకులు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ దేశాలతో పోటీ పడటానికి సిలికాన్ చిప్స్ తయారీలో స్వయంసమృద్ధిని పొందడం కనీస అవసరం అయింది.

# నిరుద్యోగులకు ఉపాధి కల్పించలేరా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

భూగోళంలో ఆరింట ఒకవంతు జనాభా భారత్‌లోనే ఉందనే సంగతి మర్చిపోకూడదని, భారత్ అభివృద్ధి ప్రపంచ అభివృద్ధి అని అమెరికా కాంగ్రెస్‌లో ఇటీవల మన ప్రధానమంత్రి ప్రసంగించారు. భారత్ త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిపోతుందని కూడా అన్నారు. ప్రపంచం మొత్తం భారత్‌వైపే చూస్తుందని అన్నారు. మనదేశంలో 70శాతం జనాభా పనిచేసే వయసున్న వారు ఉండడం వలన దేశాన్ని యంగ్ ఇండియా అని పిలుస్తున్నారని, యువశక్తి అధికంగా ఉండడం వలన (సగటు భారతీయుని వయసు 28 సంవత్సరాలు)మనదేశం ప్రపంచంలో మొదటిస్థానంలో రావడం మూలాన జనాభా ఉత్పత్తి కారకంగాను, వినియోగకారకంగానూ కూడా ఉన్నందున అగ్రరాజ్యంగా మనదేశం అవతరించేస్తుందని, ఇక ఈ శతాబ్దం మనదేనని భావిస్తున్నారు. మంచిదేగాని మన ప్రజలు ఉద్యోగరీత్యా, ఆదాయాలరీత్యా, విద్య, ఆరోగ్య, లింగ, వర్ణ కుల వివక్ష రీత్యా ఉన్నతమైన ఆర్థిక వ్యవస్థవైపు ప్రజలందరూ పాల్గొని ఆనందంగా ఉండే విధంగా భారత్ మెరిసిపోతుందా అనేది ఇప్పుడు ఉండే పరిస్థితుల రీత్యా పరిశీలించాల్సిందే! ఎందుకంటే ఉద్యోగం లేదా పనిచేసే వయసు 15-64 సంవత్సరాలు అనుకుంటే అలాంటి వాళ్లు 92.5 కోట్ల మంది ఉన్నారు. వీళ్లు ఉత్పత్తి వినియోగం, ఆదాయం కూడా చేయగలరు. ఉద్యోగాల విషయానికి వస్తే గత యేడాది జులైలో పార్లమెంట్‌లో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్రప్రభుత్వం సమాధానమిస్తూ 2014-22 మధ్యకాలంలో ప్రభుత్వానికి 22.05 కోట్లు దరఖాస్తులు వచ్చాయని అయితే అందులో ఉద్యోగనియామక ఉత్తర్వులు అందుకున్నది కేవలం 7.2 లక్షలు మాత్రమే లేదా 0.3 శాతం మందికి ఉద్యోగాలు మాత్రమే లభించాయి. ప్రస్తుతం దేశంలో ఉద్యోగాలు లేక నిరాశ నిస్పృహలతో అల్లాడుతున్నారు. అంతేకాకుండా ప్రపంచ జనాభా లెక్కల ప్రకారం దేశ యువజనాభాలో 30.7శాతం అటు చదువు లేదు ఇటు ఉద్యోగం లేదు. పోనీ ఏదైనా శిక్షణ పొందుతున్నారా అంటే అదీలేదు. మెరిసే భారత దేశంలో వీళ్లపాత్రఏమో అర్థం కాదు. 2022 ఏప్రిల్ నాటికి 48 లక్షల ఉద్యోగస్తులు కేంద్ర ప్రభుత్వంలో ఉండగా వారిలో ప్రభుత్వరంగ సంస్థల్లో 10 లక్షలు, ప్రభుత్వ బ్యాంకుల్లో 8లక్షలు, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగస్తులు 1.32 కోట్లు. మొత్తం రెండుకోట్ల మంది దేశంలో ఉద్యోగస్తులు ఉన్నారు. అయితే మనదేశ జనాభా 140 కోట్ల మంది ఉంటే ఉద్యోగస్తులు మాత్రం 1.5 శాతంగా ప్రజలకు తమ సేవలు చేస్తున్నారు. ఈ విధంగా దేశంలో ఉద్యోగాలు లేకుండా ఉత్పత్తి కార్యక్రమాలు లేకుండాపోతే ఆదాయాలు ఉండవు. ఆర్థికవ్యవస్థ ఎలా పురోగమనవైపు పయనిస్తుంది. దేశం ఎలా మెరిసిపోతుంది? దేశం ఎదుర్కొంటున్న ఇంకో ముఖ్యమైన సవాల్ మహిళల సాధికారిత. లింగ వివక్షత రీత్యా 147 దేశాలలో మనదేశం స్థానం 127వది. స్త్రీల ఆదాయాలు అధికారిత రాజకీయ సాంకేతిక సామాజిక పరిస్థితులు బేరీజు వేసి మనదేశానికి 127వ ర్యాంకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఇచ్చింది. ఈ శతాబ్దంలోనైనా స్త్రీల సాధికారిత జరిగేనా? మహిళలు అతి తక్కువగా కేవలం 22 శాతం మాత్రమే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందుతున్నది మనదేశంలోమాత్రమే. అమెరికాలో అయితే 73శాతం, చైనాలో ఇది 76శాతంగా ఉన్నది. ఆరోగ్యంపై దేశం పెడుతున్న ఖర్చు ప్రపంచంలోనే అత్యాల్పం. నేషనల్ ఫ్యామిలీ హెల్త్‌సర్వే ప్రకారం (2021) దేశంలో ఐదేళ్ల కంటే తక్కువ వయసు వారిలో 35 శాతం మంది వృద్ధి కుంటుపడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థల లెక్కల ప్రకారం మనదేశంలో ప్రతి పది వేలమంది పౌరులకు కేవలం ఐదు ఆస్పత్రి బెడ్లు మాత్రమే ఉన్నాయి. మహిళల్లో సగం మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. ఆకలి ఎక్కువగా ఉన్న 107 దేశాలలో భారత్‌ది 94వస్థానం. ప్రపంచంలో 1/4 మంది పేదలు భారతీయులే. ఇలా ప్రజల సేవల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం కనపరిచి నౌకాశ్రయాలను, విమానాశ్రయాలను నిర్మించి రోడ్లు, రైల్వేలని ఈ దేశంలో అన్ని వసతులు సదుపాయాలు ఉన్నాయని ప్రపంచ పారిశ్రామికవేత్తలు ఈ దేశానికి వచ్చి పెట్టుబడులు పెట్టి దేశ ఆర్థిక అభివృద్ధికి సహాయపడాలని ప్రధాని, మంత్రులు, ముఖ్యమంత్రులు విదేశీ పెట్టుబడిదారులను యాచిస్తున్నారు. దేశ స్వాతంత్ర్య తొలిరోజుల్లో భారత ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించి తద్వారా ఉత్పత్తులను ఉద్యోగ కల్పన పెంచాలని తలపెట్టి సఫలీకృతులయ్యారు. నేడు అవే సంస్థలను అమ్మేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వం అమ్మడాన్ని పెట్టుబడులు ఉపసంహారణ అంటాం. ప్రస్తుతం మనదేశంలో 3200 విదేశీ కంపెనీలు ఉన్నాయి. వారి దప్పిక తీరలేదు అన్నట్లుగా ప్రైవేటీకరణ ప్రక్రియ ఇప్పుడు పతాకస్థాయికి చేరుకున్నది. 2017-18 వరకు 347439 కోట్ల రూపాయలకు ప్రభుత్వరంగ సంస్థలను అమ్మేశారు. ఇటువంటి పరిస్థితుల్లో ఉద్యోగ కల్పన వీలుకాదు. అశేష ప్రజానీకం నిరుద్యోగంతో కనీస సౌకర్యాలు పొందలేకపోతున్నారు. దేశంలో 42.5 శాతం సంపద ఒకే ఒక శాతం జనాభా దగ్గర ఉంది. 50 శాతం జనాభా దగ్గర 2.8 శాతం సంపద మిగిలి ఉంది. మనదేశం అత్యంత అసమానతతో కూడుకున్న దేశమని 157 దేశాలలో 95వస్థానంలో ఉన్నదని సిఐఏ ప్రపంచ ఫేస్‌బుక్‌లో తెలియచేసింది. మంచినీరు కూడా లభించని దేశాలలో మనదేశం 122 దేశాల్లో 120వస్థానంలో ఉంది. దీనికంతటికి కారణం ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనపై పెట్టుబడులు పెట్టకపోవడం వలన మెరిసే భారత్ ధనికుల పరంగానే ఉంది. ఇప్పుడు మరలా అగ్రరాజ్యం అమెరికాతో న్యూవరల్డ్ ఆర్డర్ ఆవిష్కరణ అంటూ భారత్‌ప్రగతి అమెరికాకు ఉత్తమం అంటూ అమెరికా టెక్నాలజీ భారత్‌కు ఉపయోగపడాలని సాంకేతిక బదలాయింపులు జరగాలని, పెట్టుబడులు రావాలని వాణిజ్య ఒప్పందాలు, చేసుకునేందుకు శతవిధాలా ప్రయత్నించడం మూలాన ఈ శతాబ్దంలో మనదేశం ఎలా అభివృద్ధి చెందుతుందో వేచి చూడాలి.



# సుప్రీంకోర్టులో ఢిల్లీ ప్రభుత్వానికి ఊరట



**న్యూఢిల్లీ, జులై 4:** దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టులో కేజ్రీ వాల్ సర్కార్‌కు లభించింది. ఢిల్లీ ఎలక్ట్రిసిటీ రెగ్యు లేటరీ కమిషన్ (డిఇ ఆర్‌సి) ఛైర్మన్ నియామంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీనిపై తుది విచారణను జులై 11న చేపడతామని పేర్కొంది. అప్పటి వరకు డిఇఆర్‌సి ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ ఉమేష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వాయిదా వేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. కాగా ఢిల్లీ స్పీకర్ వికె సక్సేనా ఆదేశాల మేరకు గతంలో అలహాబాద్ హైకోర్టు జడ్జీగా పని చేసిన జస్టిస్ ఉమేష్ కుమార్ జూన్ 21న డిఇఆర్‌సి ఛైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టాల్సి ఉంది. అయితే ఆ రోజు ఢిల్లీ విద్యుత్ శాఖ మంత్రి అతిషి అనారోగ్యానికి గురవ్వడంతో జస్టిస్ కుమార్ ప్రమాణా స్వీకారం జులై 6కు వాయిదా పడింది. అయితే ఈ ఉమేష్ కుమార్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆదేశించింది. దీనిపై మంగళవారం విచారణ చేపట్టిన ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు నోటీసులు జారీ చేస్తామని పేర్కొంది. అదే విధంగా డిఇఆర్‌సి ఛైర్‌పర్సన్‌గా జస్టిస్ ఉమేష్ కుమార్ స్వీకారోత్స వాన్ని వాయిదా వేస్తున్నట్టున్న వెల్లడించింది. అంతేకాకుండా జస్టిస్ కుమార్ ప్రమాణ స్వీకారం గురించి ఢిల్లీ స్పీకర్ వికె సక్సేనా కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరరాదని సూచించింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు తదుపరి విచారణ 11న చేపడతామని చెప్పడంతో ఉమేష్ కుమార్ నియామకం జులై 11వరకు వాయిదా పడినట్లే. అయితే కేజ్రీవాల్ నేతృత్వంలోని ఢిల్లీ సర్కార్ జస్టిస్ సంగీత్ రాజ్ లోధా పేరును జూన్ 21న ప్రతిపాదించింది. అయితే ఆప్ ప్రభుత్వ విజ్ఞప్తిని పక్కనపెడుతూ జస్టిస్ కుమార్ పేరును ప్రకటిస్తూ కేంద్రం అదే రోజు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ ప్రభుత్వం మధ్య వార్ నడుస్తున్న విషయం విదితమే. రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై నియంత్రణకు సంబంధించి కేంద్రం ఆర్డినెన్స్ తీసుకొచ్చిన విషయం విదితమే. దీనిపై కూడా ఆప్ సర్కార్ సుప్రీంకోర్టులో పోరాడుతోంది. తాజాగా డిఇఆర్‌సి ఛైర్మన్ వివాదంతో వీరి మధ్య వైర్యం మరింత పెరిగినట్లైంది.

## అఖిలపక్ష నేతలతో
# పవార్ సమావేశం



**ముంబయి,జులై 4:** ఎన్సీపీలో తలెత్తిన రాజకీయ ప్రకంపనలు ఇప్పటికీ జోరుగా సాగుతున్నాయి. రెండుగ్రూపుల నాయకులు వేరువేరుగా ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులతో సమావేశాలునిర్వహించారు. తిరుగుబాటునేత డిప్యూటి సిఎం అజిత్‌పవార్ తన వర్గం ఎమ్మెల్యేలు, మద్దతుదార్లతో ముంబయిలోని బాంద్రాలో ఉదయం 11 గంటలకు సమావేశంనిర్వహిస్తేఎ స్పీపీ చీఫ్ వ్యవస్థాపకులు శరద్‌పవార్ అఖిలపక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటిగంటకు యశ్వంతరావు చవాన్‌కేంద్రం ఆడిటోరియంలో ఈ సమావేశం జరిగింది. అజిత్‌వర్గం తమకు 42 మంది ఎమ్మెల్యేల మద్దతున్నదని చెపుతుంటే వీరిలో అత్యధికులు తమకు సరైన సమాచారం లేకుండానే తమతో సంతకాలుచేయించుకన్నారని శరద్ పవార్‌కు చెప్పారు. అయితే శరద్‌వర్గం మాత్రం తమవద్ద ఎంతమంది ఎమ్మెల్యేలు మద్దతుదారులుగా ఉన్నా రన్నది స్పష్టంచేయడంలేదు.

## రెబెల్ ఎమ్మెల్యేలు నేతలతో అజిత్ భేటీ
## పోటాపోటీగా ఎన్సీపీ రాజకీయాలు

అయితే ఫిరాయింపుదారులు అతికొద్దిమంది మాత్రమేనని, ఎన్స్పీ చీఫ్ వెంటనే అంతా ఉన్నారని చెపుతున్నారు. పార్టీలో తలెత్తిన పరిణామాలను ప్రజలకు వివరించేందుకుగాను శరద్‌పవార్ నాశిక్‌నుంచి ఈనెల 8వ తేదీనుంచి పర్యటన చేస్తున్నారు. ప్రజల మద్దతు సాధిస్తానని ఆయన ధీమాతో ఉన్నారు. సీనియర్‌పవార్ పూణె, సోలాపూర్, నాశిక్, బీడ్, విదర్భ ప్రాంతంలోని కొన్ని ఏరియాలు, చగన్‌భుజబల్, ధనంజయ్‌ముండే ఇతర రెబెల్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. పార్టీని క్షేత్రస్థాయినుంచి నిర్మిస్తామని, అంతేకాకుండా న్యాయ పరమైన అంశాలను కూడా పరిగణనలోనికి తీసుకుని క్రమశిక్షణ వేటుకు కృషిచేస్తామని చెపుతున్నారు. ఇప్పటికే మహారాష్ట్ర స్పీకర్ వద్ద అనర్హత వేటు పిటిషన్ దాఖలుచేసిన శరద్‌పవార్ వర్గీయులు తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నారు. అంతకు ముందు రోజే ఎ న్సీపీ చీఫ్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్‌పటేల్, ప్రధాన కార్యదర్శి సునీల్ తత్కారేలను పార్టీ నుంచి తొలగించారు.

# కేరళను అతలాకుతలం చేస్తున్న భారీ వర్షాలు



**తిరువనంతపురం, జులై4:** కేరళపై నైరుతి రుతుపవనాల ప్రభావం అధికంగా ఉంది. గత కొన్ని రోజులుగా కేరళను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే జలాశయాలు నిండుకుండల్లా తొణికిసలాడుతున్నాయి. కేరళ తీర ప్రాంతాల్లో మరో 5 రోజులపాటు వర్షాలు పడతాయన్న భారత వాతావరణ సంస్థ హెచ్చరికతో ఆందోళన నెలకొంది. ఇడుక్కి, కన్నూర్‌జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండి, మరో 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండి, మరో 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇప్పటికే ఎర్నాకుళం, అళప్పుజ విద్యాసంస్థల మూసివేతకు ఆదేశాలు ఇచ్చారు. కాసర్‌గోడ్ జిల్లాలో స్కూళ్లు మూసివేయనున్నారు. ఈ జిల్లాలో చెట్టు విరిగిపడడంతో ఓ బాలిక మృతి చెందింది. కేరళ సిఎం పినరయి విజయన్ రాష్ట్రంలో వర్షభీభత్సాన్ని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. అన్ని విభాగాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్ష ప్రభావం అధికంగా ఉన్న పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మోహరించారు. కేరళలో 2018, 2020లో భారీ వరదలు సంభవించడం తెలిసిందే. ముఖ్యంగా 2018లో కేరళ వరదలకు 483 మంది మృత్యువాత పడ్డారు. ఈ వరదలపై 2018 పేరుతో ఇటీవల వచ్చిన సినిమా విజయవంతమైంది. 2020లోనూ కేరళను వరదలు ముంచెత్తగా, 104 మంది మరణించారు. అలాగే కర్ణాటక సరిహద్దుప్రాంతాలను కూడా వర్షాలు వరదలు ముంచెత్తుతున్నాయి. పాఠశాలలు విద్యాసంస్థలను మూసివేయాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే లోతట్టుత ప్రాంతాల్లోనివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కర్ణాటక ప్రభుత్వం కేరళ సరిహద్దుప్రాంతాలను అప్రమత్తంచేసింది.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

## 10 మంది మృతి



**ముంబయి, జులై4:** మహారాష్ట్రలోని ధులే జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ముంబైకి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధులే జిల్లాలోని పలస్నేర్ గ్రామ సమీపంలో గల ముంబై, ఆగ్రా జాతీయ రహదారిపై ఉదయం 10.45 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఓ ట్రక్కు బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడని, దీంతో ఆ ట్రక్కు భీభత్సం సృష్టించిందని తెలిపారు. రెండు మోటార్ సైకిల్స్, ఒక కారు, మరో కంట్టైనర్‌ను ట్రక్ ఢీకొట్టింది. ఆ తర్వాత జాతీయ రహదారిలోని బస్టాప్ సమీపంలో గల హోటల్‌లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ఘటనలో 10 మంది మృత్యువాత పడినారని, ఇరవై మందికి పైగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ ట్రక్కు మధ్యప్రదేశ్ నుండి ధులే వైపు వెళుతోంది. బస్టాప్‌లో బస్సు కోసం వేచి చూస్తున్న కొంతమంది కూడా ఈ ప్రమాద బాధితుల్లో ఉన్నారు. విషయం తెలియగానే పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని, క్షతగాత్రులను శిర్పూర్, ధులేలోని ఆసుపత్రులకు తరలించారు.

# మణిపూర్ కుకీజో ప్రతినిధి ఇంటిని దగ్ధంచేసిన మిలిటెంట్లు

**ఇంపాల్,జులై 4:** మణిపూర్ అల్లర్లలో స్తంభింపచేసిన రెండోనెంబరు జాతీయరహదారిని తిరిగి తెరిపించడంలో కీలకంగా వనయవహరించిన మిలిటెంట్ నేత ఇంటిని అర్ధరాత్రి గుర్తుతెలీని వ్యక్తులు దగ్ధంచేసారు. కుకీ నేషనల్ ఆర్గనైజేషన్ ప్రతినిధిగా ఉన్న డాక్టర్ సీలెన్ హావకిప్ ఇంటిని దుండగులు దారుణంగా తగులబెట్టేసారు.



కొండప్రాంతజిల్లాచురచంద్‌పూర్‌లో ఆయన నివసిస్తున్నారు. కెఎన్ఓ కొన్ని ఉగ్రవాదగ్రూపుల కూటమిగా పనిచేస్తోంది. ఈ గ్రూప్ ప్రభుత్వంతో శాంతిస్థాపన ప్రయత్నాలపై ఒప్పందం కూడాచేసుకుంది. ఇంటిని తగులబెట్టిన సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేకపోవడం కొంత ప్రాణాపాయం తప్పింది. అల్లరిమూకలు కాదని ఒక తెగకు చెందిన దుండగులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని హోకిప్ తెలిపారు. అస్సాం, కేంద్రప్రభుత్వ ప్రతినిధులతో కుకిజో నేతలు మరికొందరు రాజకీయ నాయకులు చర్చలుజరుపుతున్నట్లు తనపేరిట సోషల్‌మీడియాలో వచ్చిన సందేశాలే ఈ దుర్ఘటనకు కారణమని భావిస్తున్నట్లు తెలిపారు. ఎంతమాత్రం తాను లేనని, ఈ చర్చల సమాచారం కూడా తనకు తెలియదని, కేవలం అపోహలతోనే తన ఇంటిని తగులబెట్టారని హోంవ్‌కిప్ తెలిపారు. కుకి పౌరసమాజం సంస్థలు, సంఘాలు, వివిధగ్రూపులు తరచూ రాజకీయ నేతలతో చర్చలుజరుపుతున్నారని, మణిపూర్‌భద్రతకు అవసరమైన సూచనలు సలహాలు ఇస్తున్నారని కుకీజో, మైయిటీ తెగలమధ్య రగులుతున్నరావణకాష్టాన్ని కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. కుకీల డిమాండ్లపై ప్రభుత్వానికి పూర్తి అవగాహన ఉన్నదని, ఈ అంశానికి ఒక సాహసనిర్ణయం అవసరమని ఆదిశగా సాగుతుందనే విశ్వాసం వ్యక్తంచేసారు.

# అజిత్ కొత్త ఎన్సీపీ కార్యాలయానికి తాళం
## బయటే వేచి ఉన్న అజిత్ వర్గీయులు

**ముంబయి,జులై 4:** తన బాబాయ్‌పై తిరుగుబాటుప్రకటించి షిండేప్రభుత్వంతోచేతులు కలిపిన ఎన్సీపీ నాయకుడు అజిత్‌పవార్ కొత్త పార్టీ ఆఫీసును ప్రారంభించాలని తలపోస్తే ఆదిలోనే బ్రేకులు పడ్డాయి. సెక్రటేరియట్ సమీపంలో ఎన్సీపీ కొత్త కార్యాలయం ప్రారంభించాలనినిర్ణయించారు. అజిత్‌పవార్ విధేయులు కొత్తరాష్ట్రవాదిభవన్‌కు వెళ్లగానే అక్కడ తాళం వేసి ఉంది. సంబంధిత కార్యాలయం తాళాలు గల్లంతయినట్లు వెల్లడించడంతో అందరూ విస్తుపోయారు. తలుపులకు తాళాలువేసి ఉన్న కార్యాలయం బయటనే కుర్చీలువేసకుని అజిత్ నేతలు కూర్చున్నారు. ఆతర్వాత యువత నాయకులు వచ్చి తాళం పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. అయితే లోపలికి వెళ్లాకా అక్కడ కూడా సమస్యే ఎదురయింది. అక్కడ లోపలి గదుల్లో తలుపులు కూడా తెరుచుకోలేదు.



కొత్తకార్యాలయంగా ఎంపికచేసిన ఈభవనం అంబాదాస్ దాన్వేకు చెందినది. మహారాష్ట్ర మండలిలో ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఉద్ధవ్‌థాకరేకు విదేయుడుగా కొనసాగారు. అయితే దాన్వేకు మరొక బంగ్లాను కేటాయించారు. ఎన్సీపీ నేత అప్పాసావంత్ మాట్లాడుతూ దాన్వే వ్యక్తిగత సహాయకుడు బంగ్లావద్దనే పడుకున్నాడని, లోపల అన్ని ఏర్పాట్లుచేసామని, అయితే పిఎ తలుపులకు తాళాలు వేసుకుని వెళ్లిపోయాడని, ఆతడినిపిలిపించామని తెలిపారు. ఆయన మంత్రాలయానికి వెళుతున్నట్లు చెప్పాడని, తమకు తాళాలు అందచేస్తానని చెప్పిటన్లు సావంత్ తెలిపారు. ముంబయి ఎన్స్పి విబాగానికి సావంత్ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. అయితే ఈ ఉదంతం వెనుక కుట్ర ఉన్నట్లు తెలుస్తోందని ఆయన విమర్శలుచేసారు. ఇదిలా ఉంటే తిరుగుబాటు అనంతరం బాబాయ్ అబ్బాయి వర్గాలు రెండూ కూడా పోటాపోటీగా సమావేశాలునిర్వహిస్తే భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకుంటున్నాయి. ఎన్స్పి మిత్రపక్షాలు కాంగ్రెస్, శివసేన ఉద్ధవ్‌బాలాసాహెబ్ థాకరే వర్గం కూడా గడచిన రెండురోజులుగా కొనసాగుతున్న పరిణామాలపై సమావేశాలునిర్వహిస్తున్నాయి. తమదే అసలైన ఎన్స్పీ అని రెండు వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఎంతమంది ఎమ్మెల్యేలు మద్దతిస్తున్నారనది మాత్రం స్పష్టంచేయడంలేదు. శరద్‌పవార్‌వరకూ చూస్తే రెబెల్స్‌పై క్రమశిక్షణ వేటువేసారు. సీనియర్ నేతలు ప్రఫుల్‌పటేల్ వంటి వారిని తొలగించారు. పవార్ వర్గం సీనియర్‌నేతొకరు ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ రాహుల్ నర్వేకర్‌కు లేఖ ఇచ్చారు. అజిత్‌తోపాటు ఎనిమిది మందిపైనా అనర్హత వేటువేయాలని డిమాండ్‌చేసారు. అంతేకాకుండా ఎన్నికల సంఘానికి కూడా పార్టీ లేఖరాసింది. ఎన్స్పీ అధినేతగా శరద్‌పవార్ మాత్రమే కొనసాగుతారని ఆయనే పార్టీని పర్యవేక్షిస్తారని ప్రకటించారు.

# 51మంది ఎమ్మెల్యేలు బిజెపితో కలిసి వెళదామన్నారు
## తిరుగుబాటు అనంతరం కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్

**ముంబయి,జులై 4:** ఎన్సీపీలోని 53 మంది ఎమ్మెల్యేల్లో 51 మంది ఎమ్మెల్యేలు బిజెపితో చేతులు కలిపి ముందుకుపోదామని పార్టీ చీఫ్ శరద్‌పవార్‌వద్దప్రతిపాదించారని అజిత్‌వర్గం నేత ప్రఫుల్‌పటేల్ వెల్లడించారు. గత ఏడాది ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలిన సంఘటనను పరిగణనలోనికి తీసుకుని బిజెపితోనే వెళదామని సూచించామని అన్నారు. శివసేనతో కలిసి ఎన్స్పి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగితే బిజెపితో ఎందుకువెళతామని ఆయన పేర్కొన్నారు.



ఎంవిఎ ప్రభుత్వం కుప్పకూలినవెంటనే ఎన్స్పీ బిజెపితో కలిసి వెళదామని పదేపదే చెప్పిందని, ఆతర్వాతనే షిండే వర్గం చీలికతీసుకురావడంతో బిజెపితో కలిసి మహారాష్ట్రలోప్రభుత్వం ఏర్పాటుచేయగలిగిందనిఅ న్నారు. అప్పట్లో విస్తృత స్థాయి చర్చలుజరిగాయని, అయితే ఒకనిర్ణయానికి రాలేకపోయారన్నారు. ఇపుడు స్పష్టమైన పిక్చర్‌తో ఉన్నామని అజిత్‌పవార్, లేదా తాను సొంతంగా తీసుకున్న నిర్ణయం కాదని, పార్టీలో మెజార్టీ ఎమ్మెల్యేలు తీసుకున్న నిర్ణయం ప్రకారమే షిండేవర్గానికి మద్దతుపలికామని చెప్పారు. అంతేకాకుండా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, శరద్‌పవార్ విదేయుడు జయంత్‌పాటిల్‌కూడా ప్రభుత్వంలో చేరే అంశాన్ని పరిశీలించాలని కోరారని ఆనాడు కేవలం అనిల్‌దేశ్‌ముఖ్, నవాబ్‌మాలిక్‌లు మాత్రమే సమావేశంలో లేరని ప్రఫుల్‌పటేల్ చెప్పారు. ఎన్సీపీ మంత్రులు శరద్‌పవార్‌కు లేఖరాస్తూ పార్టీ అధికారంలో లేకుండా ఉండకూడదని, ప్రభుత్వంలో చేరడం వల్ల వచ్చిన ముప్పు ఏమీ ఉండదని కూడా చెప్పారని ప్రఫుల్‌పటేల్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తాను తిరుగుబాటు వర్గంలో చేరడంపై శరద్‌పవార్ షాక్‌కు గురయి ఉంటారని, తనపై ఎలాంటి అభిప్రాయం ఉంచినా తాను ఎదుర్కొనేందుకు సిద్ధమేనని అన్నారు. జయంత్‌పాటిల్ స్పీకర్‌కు లేఖరాసి అనర్హత వేటు వేయాలన్న డిమాండ్‌పై పటేల్ మాట్లాడుతూ పార్టీలో ఇప్పటివరకూ ఎలాంటి అంతర్గత ఎన్నికలు లేవని జయంత్‌పాటిల్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకోలేదన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాలు చెల్లుబాటు కావని ఆయన అన్నారు. పార్టీనుంచి తొలగిస్తూ శరద్‌పవార్‌నిర్ణయంపై స్పందించబోనని ఆయన అన్నారు. కేంద్ర కేబినెట్‌లో చేరుతున్నట్లు వచ్చినప్రచారం కూడా వాస్తవం కాదని, ఇప్పటివరకూ ఎలాంటి నిర్ణయాలు లేవన్నారు. ఇప్పటికిప్పుడుచూస్తే మేం బిజెపితోనే కలిసి ఉన్నామని అన్నారు.

## ఉక్రెయిన్‌లో 1.80లక్షల మంది
# సైనికులను మొహరించిన రష్యా

**మాస్కో, జులై 4:** రష్యా భవిష్యత్తులో ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని మరింత తీవ్రం చేసేందుకు యత్నాలు ప్రారంభించింది. దీనిలో భాగంగా లేమన్-కుపియాన్స్క్, బక్మత్ వద్ద 1,80,000 మంది సైనికులను మోహరించింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ తూర్పు ప్రాంత సైనిక ప్రతినిధి షెర్రీ చెరేవటి వెల్లడించారు.' మా పరిధిలోని తూర్పు సరిహద్దు వద్ద లేమన్-కుపియాన్స్క్ సమీపంలో దాదాపు 1.8 లక్షల మంది సైనికులను రష్యా మోహరించింది' అని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. వీటిల్లో గగనతలం నుంచి దాడి చేసే దళాలు, సాయుధ వాహన పటాలాలు, బార్స్ కాంబాట్ ఆర్మీ రిజర్వులు, స్థానిక టెరిటోరియల్ ఆర్మీ సేనలు ఉన్నాయని వివరించారు. ఖైదీలతో ఏర్పాటు చేసిన స్టార్మ్ జెడ్ బలగాలు కూడా వీటితోపాటు పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.



మరోవైపు బక్మత్ వద్ద దాదాపు 50వేల వరకు బలగాలు ఉన్నాయని షెర్రీ వివరించారు. లేమన్-కుపియాన్స్క్ నగరాలు బక్మత్‌కు 100 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఉక్రెయిన్ డిప్యూటీ డిఫెన్స్ మినిస్టర్ హన్నా మాలియర్ మాట్లాడుతూ బక్మత్ వద్ద తరచూ ఇరువైపులా సేనలు ఘర్షణ పడుతున్నాయని పేర్కొన్నారు. పరిస్థితి చాలా వేగంగా మారిపోతోందన్నారు. ఉక్రెయిన్ ల్యాండ్ ఫోర్స్ చీఫ్ ఒలెక్సాండర్ సిరిస్కి మాట్లాడుతూ,' శత్రువులు ఎదురు దాడి కోసం ఇబ్బందికర మార్గాలవైపు బలగాలను తరలిస్తున్నారు. పరిస్థితిని అస్థిర పర్చేందుకు యత్నిస్తున్నారు. ఉక్రెయిన్ రక్షణ దళాల లాజిస్టిక్స్‌ను దెబ్బతీసి నష్టపర్చాలనే యత్నాలు చేస్తున్నారు. బక్మత్ వైపు నుంచి ఛాసివ్ యార్ వైపు శత్రువుల ముప్పు పొంచి ఉంది' అని వెల్లడించారు. చాసివ్ యార్ బక్మత్‌కు కేవలం 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మాట్లాడుతూ తమ దేశాన్ని నాటో కూటమిలోకి ఆహ్వానించాలని అమెరికా అధ్యక్షుడు బైడెన్‌ను కోరారు. ఓ ఇంటర్వ్యూలో ఈ మేరకు పిలుపునిచ్చారు.

ఉక్రెయిన్‌కు నాటోలో స్థానం కల్పించడంలో కీలక వ్యక్తి బైడెన్ అని ఆయన వెల్లడించారు. నాటోలో మా భవిష్యత్తుకు బైడెన్ మద్దతు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జులై 11, 12 తేదీల్లో నాటో సమావేశాలు లిథువేనియాలో జరగనున్నాయి.

# షారూక్‌ఖాన్‌కు అమెరికాలో శస్త్రచికిత్స



**న్యూఢిల్లీ, జులై 4:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్‌కు శస్త్రచికిత్స జరిగింది. లాస్ ఏంజెల్స్ పర్యటనలో ఉన్న షారూక్ అక్కడే ప్రమాదానికి లోనుకావడంతో ఆయన్ను హడావిడిగా ఆసుపత్రికి తరలించారు. లాస్‌ఏంజెల్స్ లోనే ఒక చిత్రం షూటింగ్‌లో ఆయన పాల్గొంటున్నారు. శస్త్రచికిత్స అమెరికాలోనే పూర్తిచేసారు. వెనువెంటనే భారత్‌కు వచ్చిన షారూక్‌ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు. ఎస్సార్కెగా పరిచయం అయిన షారూక్ లాస్‌ఏంజెల్స్‌లో ఒక ప్రాజెక్టుషూటింగ్‌లో ఉండగానే జరిగిన ప్రమాదంలో ఆయన ముక్కుకు బలంగా దెబ్బతగిలింది. రక్తం ధారగా వస్తుండటంతో వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆందోళన వద్దని కింగ్‌ఖాన్ స్వల్ప సర్జరీతో పూర్తిగా నయం అవుతుందని వైద్యులు షారూక్ టీమ్‌కు తెలిపారు. శస్త్ర చికిత్స తర్వాత ముక్కుకు బ్యాండేజీతో షారూక్ కనిపించారు. ఈ ఏడాది షారూక్‌ఖాన్ పఠాన్‌తో భారీ హిట్‌కొట్టారు. వచ్చే చిత్రం అట్లీ దర్శకత్వంలో జవాన్ నయనతార, విజయ్‌సేతుపతి వంటి సీనియర్ నటులతో రూపొందుతోంది. రాజ్‌కుమార్ హిరానీ దుంకిచిత్రంలో తాప్సీ పన్నుతో నటిస్తున్నారు. ఈ చిత్రాలన్నీ ఈ ఏడాదే విడుదలకు సిద్ధం అవుతున్నాయి. నాలుగేళ్లుగా చిత్రాలకు బ్రేక్ ఇచ్చిన తర్వాత 2023లో మళ్లీ రంగంలోకి దిగారు. పఠాన్‌తో ఆయన సూపర్‌డూపర్ హిట్‌కొట్టారు. దీపికపదుకోణె, జాన్‌అబ్రహామ్ వంటి ఉద్దండ నటులు ఈ చిత్రంలో నటించారు. చిత్రనిర్మాతగా కూడా షారూక్ బిజీగా ఉన్నారు. కొన్ని చిత్రాల్లో గెస్ట్ అపియరెన్స్‌తో కూడా వస్తున్నారు. తాజాగా ఆయన డార్లింగ్స్ చిత్రాన్ని ఆలియాభట్‌తోకలిసి నిర్మించారు.

నటుడు నిర్మాతగా కూడా విజయవంతం అయిన షారూక్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఐపిఎల్ క్రికెట్‌టీమ్‌కు సహయజమానిగా కూడా ఉన్నారు. అంతేకాకుండా తనకుమారుడు ఆర్యన్‌ఖాన్ లగ్జరీ దుస్తుల బ్రాండ్‌కు ప్రచారకర్తగా కూడా వ్యవహరించారు.

# మహిళల బ్యూటీ సెలూన్లపై నిషేధం
## కొత్త ఆంక్షలు విధించిన తాలిబన్లు

**కాబుల్, జులై 4:** అఫ్ఘానిస్థాన్‌లో మహిళలపై అణచివేతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మహిళల హక్కులను కాలరాస్తూ కొత్త నిబంధనలను తాలిబన్ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కాబుల్‌లోని మహిళల బ్యూటీ సెలూన్‌లపై నిషేధం విధించింది. ఇక నుంచి మహిళలు బ్యూటీ సెలూన్లు నడపకూడదని తాలిబన్ మంత్రి మహ్మద్ అకిఫ్ మహజర్ ప్రకటించారు. ఈ మేరకు కాబుల్ మున్సిపాలిటీకి ఆదేశాలు జారీచేశారు. దీనిపై మేకప్ ఆర్టిస్టులు ఆందోళన చెందుతున్నారు.' దేశంలో చాలా వరకు మగవారికి ఉద్యోగాలు లేవు. కుటుంబ పోషణ భారంగా మారడంతో మహిళలు బయటకు రావాల్సి వస్తోంది. ఇప్పుడు సెలూన్లపై నిషేధం విధిస్తే మేం ఏమి చేయాలి'? అని మేకప్ ఆర్టిస్టు రైహాన్ ముబారిజ్ ప్రశ్నించారు.' ఇంట్లో ఉన్న మగవారు పనిచేయడానికి బయటకు వెళ్లడం లేదు. ఈ కొత్త ఆంక్షలను ప్రవేశపెట్టి మేమంతా చనిపోవాలని ప్రభుత్వం కోరుకుంటోంది' అని మరొక మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశాన్ని నాశనం చేసేవిధంగా ఉండకూడదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎలక్షన్ డ్యూటీ సిబ్బంది ఎన్నికల్లో పోటీ
## పశ్చిమ బెంగాల్‌లో విద్యా వలంటీర్ల ఎత్తుగడ

**కోల్‌కతా, జులై4:** ఓ వైపు కుటుంబ సభ్యుల పెళ్లి. అదే సమయంలో పంజాయతీ ఎన్నికలుజరగనుండడంతో విద్యా వాలంటీర్లు మాస్టర్ ప్లాన్ వేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనడం తప్పనిసరయ్యేలా ఉందని, దానిని తప్పించుకోవాలని కొత్త ఎత్తు వేశారు. ఎలక్షన్ డ్యూటీని తప్పించుకునేందుకు అదే ఎన్నికల్లో నిలబడ్డారు. దీంతో అధికారులు వారిని ఎన్నికల విధులకు దూరం పెట్టారు. తమకు కావాల్సింది కూడా అదే కావడంతో వారంతా హ్యాపీగా ఫీలయ్యారు. పశ్చిమబెంగాల్‌లో జరిందీ విచిత్రం. పశ్చిమబెంగాల్‌లో ఈ నెల 8న పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల విధుల్లో వాలంటీర్లు పాల్గొనడం తప్పనిసరి. ఈ మేరకు అధికారులు డ్యూటీ చార్ట్ సిద్ధం చేస్తున్నారు. అయితే అలిపురద్వార్ జిల్లా జటేశ్వర్ గ్రామంలో ఎన్నికల రోజే పలువురి ఇళ్లల్లో వివాహాలు జరగనున్నాయి. గ్రామంలోని ఏడుగురు విద్యా వాలంటీర్లు తమ ఇంట్లో జరిగే పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు ఎన్నికల డ్యూటీ తప్పించుకోవాలని ప్లానేశారు. ఏ కారణం చెప్పినా సెలవు ఇచ్చే పరిస్థితి ఉండదని భావించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నిలబడ్డారు. స్వతంత్ర్య అభ్యర్థులుగా రూ.500 డిపాజిట్ కట్టి నామినేషన్ వేశారు. ఎన్నికలబరిలో ఉండటం వల్ల అధికారులు వారిని ఎలక్షన్ విధులకు దూరంపెట్టారు.

# పంచాయతీ ఎన్నికలకు ముందే శాంతిభద్రతలు కట్టుదిట్టం
## బెంగాల్ డిజిపి మనోజ్ మాలవీయ

**కోల్‌కత్తా, జులై 4:** స్థానిక ఎన్నికలకు ముందుగానే బెంగాల్‌లో చెలరేగిన అల్లర్లలో ఇప్పటివకూ 14 మంది చనిపోయారు. ఈనెల 8వ తేదీ జరగనున్న పంచాయతీ ఎన్నికలకు సంబంధించి గ్రామాల్లో కక్షలు కార్పణ్యాలు చెలరేగుగుతున్నాయి. బెంగాల్ డిజిపి మనోజ్‌మాలవీయ మాత్రం ఇవన్నీ చెదురుమదురు సంఘటనలుగానే కొట్టిపారేసారు. బిజెపి కార్యకర్త బంకింమ్ హాన్‌దా పూరీలియా



ప్రాంతంలోని రోడ్డుపక్క పడి ఉండగా రికవరీచేసారు. దీనితో ఇప్పటివరకూ 14 మంది చనిపోయినట్లు తేలింది. అక్కడక్కడా ఘర్షణలు జరిగాయని, వాటిని ఎప్పటికప్పుడు కట్టడిచేస్తున్నట్లు డిజిపి వెల్లడించారు. రెండుచోట్ల హింసాత్మక సంఘటనలకు దిగారని, పోలీసులు రంగప్రవేశంతో మొత్తం సద్దుమణిగిందన్నారు. మార్గదర్శకాలప్రకారమే మేం పనిచేస్తున్నామని, బెంగాల్‌లో హింస ప్రస్తుతం కట్టడి అయిందని అన్నారు. అంతకుముందుజరిగిన ఎన్నికల్లో మరిన్ని హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయని, ఎన్నికలు పూర్తయిన తర్వాత మొత్తం గణాంకాలు అందిస్తానని డిజిపి వెల్లడించారు. డిజిపి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగింది. బిజెపి ప్రతినిధి సామిక్ భట్టాచార్య మాట్లాడుతూ ఇలాంటి వ్యాఖ్యలు ఆమోదయోగ్యం కాదని అన్నారు. ఎంతోమంది చనిపోయిన తర్వాత కూడా డిజిపి ఇలా మాట్లాడటం సరికాదన్నారు.



# జెనిన్ బ్రిగేడ్స్ లక్ష్యంగా ఇజ్రాయెల్ అతిపెద్ద సైనిక చర్య!

**జెరూసలెం, జులై4:** వెస్ట్‌బ్యాంక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఇజ్రాయెల్ దళాలు గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనంత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా అతిపెద్ద శరణార్థుల శిబిరమైన జెనిన్‌లో తనిఖీలు చేపట్టాయి. దీంతో చాలా మంది శరణార్థులు భయాందోళనలకు గురై క్యాంపును వీడి వెళ్లిపోతున్నారు. దాదాపు 3,000 మంది ఇప్పటికే వెళ్లిపోయినట్లు ది పాలస్తీనియన్ రెడ్ క్రిసెంట్ ఎమర్జెన్సీ సర్వీస్ గ్రూప్ వెల్లడించింది. ఈ విషయాన్ని జెనిన్ డిప్యూటీ గవర్నర్ అబు అల రూబ్ కూడా ధృవీకరించారు. వీరందరిని నగరంలోని పాఠశాలలు, ఇతర షెల్టర్లలో తలదాచుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో మొత్తం 18,000 మంది పాలస్తీనా శరణార్థులు ఉండేవారు. ఇటీవలి కాలంలో ఈ ప్రదేశం నుంచి ఇజ్రాయెల్‌పై చాలా దాడులు జరిగినట్లు ఆరోపణలున్నాయి. దీంతో ఐడిఎఫ్ దళాలు భారీ ఆపరేషన్ చేపట్టాయి. ఈ ప్రదేశంపై క్షేత్రస్థాయిలో పాలస్తీనా అధికార యంత్రాంగానికి కూడా పట్టులేదని పరిశీలకులు వెల్లడిస్తున్నారు. గత 20 ఏళ్లలో ఎన్నడూ లేనట్లుగా దాదాపు 1,000 మంది ఐడిఎఫ్ బలగాలు సైనిక చర్యలో పాల్గొన్నాయి. డ్రోన్ల దాడులతో ఈ ఆపరేషన్ మొదలుపెట్టింది. ఇది రాత్రి కూడా కొనసాగింది. దాంతో 9 మంది మృతి చెందగా 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఐడిఎఫ్‌బలగాలు మిలిటెంట్ల ఆయుధాగారాలు, పేలుడు పదార్థాల ల్యాబ్‌లుగా అనుమానిస్తున్న ప్రదేశాల్లో తనిఖీలు చేశారు. వెస్ట్‌బ్యాంక్ కొత్త మిలిటెంట్ గ్రూప్‌లపై ఇజ్రాయెల్ దాడులనుతీవ్రం చేయడంతో దాదాపు ఏడాది నుంచి పాలస్తీనా మిలిటెంట్లకు జెనిన్ క్యాంప్ వేదికగా మారింది. ఈ మిలిటెంట్లు మొత్తం జెనిన్ బ్రిగేడ్స్ పేరిట గ్రూపులుగా ఏర్పడ్డారు. దీనిలో పిఐజె, ఫతా, హమాస్ గ్రూప్ సభ్యులు కూడా ఉన్నారు. స్థానిక యువకులను కూడా దీనిలోకి తీసుకున్నారు. పాలస్తీనా దాడులకు గాజాతో పాటు జెనిన్‌కూడా కేంద్రంగా మారింది. తాజాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఓ ఆయుధాగారం, పేలుడు పదార్థాల గోదాం ధ్వంసనమైనట్లు ఐడిఎఫ్ పేర్కొంది. దీంతోపాటు ఓ రాకెట్ లాంఛర్‌ను కూడా ఆ దళాలు ఇక్కడ జీస్ చేశాయి. జెనిన్ ఇజ్రాయెల్ వాసులపై దాదాపు 50 సార్లు కాల్పులు జరిగాయని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌కు ముందే జోర్డాన్, పాలస్తీనియన్ అథారిటీకి సమాచారం అందించామన్నారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఇజ్రాయెల్ సైనికుడు గాయపడినట్లు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్‌పై అందుబాటుఓల ఉన్న వనరులతో దాడులు చేయాలని మిలిటెంట్ సంస్థ హమాస్ పిలుపునిచ్చింది. మరోవైపు జెనిన్‌లో హింసను ఆపేందుకు తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తామని పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ సంస్థ పేర్కొంది. జెనిన్‌లో ఘటనలకు ప్రతీకారంగా టెల్‌అవీవ్‌లో ఓ పాలస్తీనా యువకుడు ఇజ్రాయెల్ వాసిని కత్తితో పొడిచాడు. ప్రతీకారం కోసమే ఈ దాడి చేసినట్లు అతడు చెప్పాడు.

# వీరుల చరిత్ర ఇంటింటికి తెలియచేయాలి

హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 4, ప్రభాతవార్త:** మన స్వాతంత్ర్యోద్యమంలో దేశం కోసం పోరాడిన వీరుల చరిత్రను ఇంటింటికి తెలియచేయాల్సిన అవసరం ఉందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దత్తాత్రేయ మాట్లాడుతూ ప్రధాని మోదీ వీరులందరినీ గౌరవించాలని, భారత అధ్యాయంగా నూతన అధ్యాయానికి నాందిపలుకటం ఎంతో సంతోషమని అన్నారు. అందులో భాగంగానే ఆజాద్‌కా అమృత్ మహోత్సవం ద్వారా దేశ ప్రజలందరిలో జాతీయ భావాన్ని, దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు చేపడు తున్నారని గుర్తు చేశారు. రాష్ట్రపతి ద్రౌపతీ ముర్ము కూడా ఈ సందర్భంగా హైదరాబాద్‌కు రావటం, వీరులకు నివాళులర్పించటం తెలుగువారిగా మనకెంతో గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్‌రాం, మహేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఆరోగ్యంగా ఉన్నా

అస్వస్థత వార్తలన్నీ అవాస్తవం

ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తాను హైదరాబాద్ నివాసరంలో ఉన్నానని, నా ఆరోగ్యంపై ఆర్జీవి ఛానల్ తప్పుడు ప్రచారం చేస్తుందని భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. మంగళవారం ఈ మేరకు ఒకనప్రకటన విడుదల చేశారు. నేను అస్వస్థతకు గురయ్యానని వస్తున్న వార్తలు అవాస్తం అన్నారు. నాకు ఎలంటి బ్రీతింగ్ సమస్య లేదన్నారు. తప్పుడు వార్తలను ప్రచారం చేస్తే ఊరుకోనని, చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండల అమ్మన బ్రోలు గ్రామానికి చెందిన చెల్లబోయిన ఉపేందర్ కుటుంబాన్ని కలిసానని, కొద్ది రోజుల క్రితం ఆరోగ్య సమస్యలతో చనిపోయాండని, ఆయన పిల్లలకు రూ.50వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన పడవద్దని, నాకు అస్వస్థత అంటూ ఆర్జీలో వస్తున్నవి ఫేక్ వార్తలు అన్నారు. ఇప్పటికే బంజారహిల్స్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని, తప్పుడు వార్త ప్రచారం చేసినందుకు సంబంధిత ఆర్జీవికి చెందిన వారిని అరెస్టు చేయాలన్నారు. రేటింగ్ కోసం ఫేక్ న్యూస్ ఇస్తూ జనాన్ని ఇబ్బందులకు గురిచేయడం మంచింది కాదన్నారు.

# ఎంసెట్ కౌన్సెలింగ్‌కు 75,235 మంది దరఖాస్తు

స్లాట్ బుక్ చేసుకోవడానికి నేడు తుదిగడువు

జులై 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం

సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ వాకాటి కరుణ

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2023 కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు 75,235 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్‌బుక్ చేసుకోవడానికి దరఖాస్తు చేసుకున్నారు. మొదటి రోజు 36,747 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. ఆ తరువాత నుంచి దరఖాస్తు చేసుకుంటున్నారు. జూన్ 28 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రారంభించారు. మంగళవారం నాడు 5261 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసుకున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఈ నెల 6వ తేది వరకు కొనసాగనుంది. ఇప్పటి వరకు 35,779 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఈ నెల 8 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించినట్టు సాంకేతిక విద్య శాఖ కమిషనర్, అడ్మిషన్ల కమిటీ కన్వీనర్ వాకాటి కరుణ ఒక ప్రకటనలో తెలిపారు. గత సోమవారం నుంచి ప్రారంభమైన ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకోవడానికి నేడు తుది గడువు.

# అప్పా రేడియల్ రోడ్డుపై కారు బీభత్సం

అదుపుతప్పి పాదచారులను ఢీకొట్టగా

అక్కడికక్కడే తల్లీకూతురు దుర్మరణం

మరొకరికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (నార్సింగి), జులై 4, ప్రభాతవార్త:** అప్పా రేడియల్ రోడ్డుపై మంగళ వారం ఉదయం ఓ కారు బీభత్సం సృష్టించింది. వేగం అదుపు తప్పి పాదచారులను బలంగా ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందారు. మరొక మహిళ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నది. హృదయ విదారకరమైన ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్.ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామం లక్ష్మీనగర్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ భార్య అనురాధ(40), కూతురు మమత(22)లతో పాటు వీరి పక్కింట్లో ఉంటున్న కవిత ముగ్గురూ కలిసి మంగళవారం ఉదయం రేడియల్ రోడ్డుపై వాకింగ్ చేస్తున్నారు. హైదర్షాకోట్‌లోని రఘురాంనగర్ ప్రాంతం వద్ద రేడియల్ రోడ్డుకు ఎడమ వైపున వాకింగ్ చేసుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా దూసుకు వచ్చిన కారు(ఎపి09 బిజె 2588) ముగ్గురిని ఢీకొంటూ 50.మీటర్ల దూరం వరకు లాక్కెళ్లింది. ఫుట్‌పాత్‌పైన తల్లి, విద్యుత్ స్థంభం పక్కన కూతురు దుర్మరణం చెందారు. మరో మహిళ కవిత తీవ్ర గాయాలతో ఉండగా ఇతర వాహనదారులు 100.కు ఫోన్‌చేసి సమాచారం అందించడంతో 108.వాహనం వచ్చి అత్యవసర చికిత్స అందిస్తూ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్.ఐ తెలిపారు. కారు డ్రైవర్ పరారీలో ఉన్నారని, కారులో ఎంత మంది ఉన్నారో? డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడా? నిద్రలేమితో కారు వేగంపై నియంత్రణ కోల్పోయాడా? అన్న వివరాలను అతడిని విచారించిన తరువాత వివరిస్తామని తెలిపారు. కారులో ఎలాంటి మద్యం బాటిళ్లు, కత్తి ఏవీ లభించలేదని తెలిపారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించామని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్.ఐ సతీష్ వివరించారు.



ప్రమాదానికి కారణమైన కారు ఇదే

### కారు ప్రమాద ఘటనలో ఇద్దరు అరెస్టు

నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో అతివేగంగా కారు నడిపి ఇద్దరు పాదచారుల దుర్మరణానికి కారణమైన డ్రైవర్ మహ్మద్ బద్రుద్దీన్ ఖాద్రి, కారు మొదటి ఓనర్ రెహ్మాన్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# ఎంబిబిఎస్ కోసం రాష్ట్రం విడిచి వెళ్లాల్సిన అవసరం లేదు

● వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ స్థానిక విద్యార్థులు రాష్ట్రం విడిచి వెళ్లాల్సిన అవసరం లేకుండా వైద్యులు కావాలనే వారి కలను నేరవేర్చుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం ఒక అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న నిర్ణయాలు తెలంగాణ విద్యార్థుల ఆకాంక్షలను మరింత చేరువ చేశాయన్నారు. తెలంగాణ విద్యార్థులకు ప్రత్యేకంగా 1,820 మెడికల్ సీట్లను అదనంగా కేటాయించడంతో ప్రభుత్వం వైద్య విద్య అభ్యున్నతికి తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు.

తెలంగాణ ఏర్పడినప్పటికీ నుంచి ఆరోగ్య సంరక్షణ రంగం విశేషమైన వృద్ధిని సాధించిందన్నారు. జిల్లా స్థాయి వైద్య కళాశాలల స్థాపన ద్వారా ఉదాహరణగా చెప్పవచ్చుని మంత్రి తెలిపారు. అదే సమయంలో తెలం గాణ విద్యార్థులకు ఎక్కువ అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ సువర్ణవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ విద్యార్థులను మంత్రి హరీశ్‌రావు కోరారు.

### స్థానిక విద్యార్థులకు ప్రత్యేకంగా సీట్లు కేటాయించిన ప్రభుత్వం

తెలంగాణలో ఔత్సాహిక వైద్య విద్యార్థులకు శుభవార్త అందిస్తూ తెలంగాణ రాష్ట్ర వైద్య కళాశాలల అడ్మిషన్ నిబంధనలకు తెలంగాణ ప్రభుత్వం గణనీయమైన సవరణ చేసింది. ఏపీ పునర్వ్యస్థీకరణ చట్టం మరియు ఆర్టికల్ 371డి ప్రకారం ఈ సవరణలు చేయబడ్డాయి. సవరించిన నిబంధనల ప్రకారం జూన్ 2, 2014 తరువాత ఏర్పాటైన మెడికల్ కాలేజీల్లో పోటీ అథారిటీ కోటాలో అన్ని సీట్లు తెలంగాణ విద్యార్థులకు ప్రత్యేకంగా రిజర్వ్ చేయబడతాయి. మొత్తం 100 శ్శాతం రిజర్వేషన్ ఉంటుంది. గతంలో 85 శాతం సీట్లు మాత్రమే స్థానిక విద్యార్థులకు రిజర్వు చేయబడగా.. మిగిలిన 15 శాతం అన్‌రిజర్వుడ్‌గా ఉండటంతో తెలంగాణ మరియు ఏపీ విద్యార్థులు పోటీ పడే అవకాశం ఉంది. ఈ తాజా నిర్ణయంతో తెలంగాణ విద్యార్థులు ఇపుడు ఎంబీబీఎస్ సీట్లు సాధించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఉన్న 20 మెడికల్ కాలేజీల్లో ఉన్న 2850 సీట్లలో 1895 సీట్లను కాంపీటెంట్ అథారిటీ కోటా కింద కేటాయించారు. ఈ కోటాలో 15 శాతం అన్‌రిజర్వుడ్ సీట్లు మొత్తం 280 సీట్లు. ఈ సీట్లకు తెలంగాణ, ఏపీ విద్యార్థులు పోటీపడే అవకాశం ఉండేది. దురదృష్టవశాత్తు ఇది తరచుగా తెలంగాణ విద్యార్థులు తమ సరైన సీట్లను కోల్పోయేలా చేసింది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం 36 కొత్త మెడికల్ కాలేజీలను ఈ నిబంధన నుంచి మినహాయించగా కేవలం 20 పాత మెడికల్ కాలేజీలకు మాత్రమే అన్‌రిజర్వ్‌డ్ కోటాను పరిమితం చేస్తూ నిబంధనలను సవరించింది. దీంతో తెలంగాణ విద్యార్థులకు ప్రత్యేకంగా 520 మెడికల్ సీట్లు కేటాయించారు. ఇప్పటికే ఉన్న లోకల్ రిజర్వేషన్ విధానం వల్ల తెలంగాణ విద్యార్థులు ఇప్పటికే లబ్ధి పొందుతున్నారు. ఇది 85 శాతం ఎంబీబీఎస్ కేటగిరీ సీట్లను వారికి 1300 సీట్లు రిజర్వు చేసింది. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ రెండు ముఖ్యమైన నిర్ణయాలతో ఏటా మొత్తం 1820 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ పెరుగుదల దాదాపు 20 కొత్త వైద్య కళాశాలలను స్థాపించడానికి సమానం విద్యా సంస్థల విస్తరణతో పాటు సీట్ల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. కొత్త మెడికల్ కాలేజీల్లో ఆల్ ఇండియా కోటా 15 శాతం సీట్లు ప్రభావితం కావకపోవడం గమనార్హం. దీనివల్ల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు పొందే అవకాశం ఉంది.

# 10న ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు

ముగిసిన మూల్యాంకనం ప్రక్రియ

సిజిజిలో కొనసాగుతున్న ఫైనల్ చెకింగ్ ప్రాసెస్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జూన్ 12 నుంచి 18 వరకు జరిగిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను ఈ నెల 10న విడుదల చేయనున్నారు. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల మూల్యాంకనం ప్రక్రియ గత నెల 30తో ముగిసింది. దీంతో మూల్యాంకనం అనంతరం జరగాల్సిన పనులను ఇప్పటికే ప్రారంభించారు. ప్రస్తుతం సీజీజీలో ఫలితాల క్రాస్ చెకింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఆ పనులు ఒకటి, రెండు రోజుల్లో పూర్తికానున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫలితాలను ఈ నెల 10న విడుదల చేయడానికి ఇంటర్ బోర్డు అధికారులు సమాయత్తం అవుతున్నట్టు తెలిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 14 కేంద్రాల్లో జనరల్ క్యాంపులతోపాటు ఒక కేంద్రంలో ఒకేషనల్ విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనాన్ని కొనసాగించారు. జూన్ 18న ప్రారంభమైన మూల్యాంకనం ప్రక్రియ నెలాఖరుతో ముగిసింది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 12 నుంచి 18 వరకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది విద్యార్థులు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది కలిపి మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. వారు సుమారు 80 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

# ఈ యేడాది 900 ఎంబిబిఎస్ అదనపు సీట్లు

దేశంలోని మెడికల్ సీట్లలో 43 శాతం

తెలంగాణలోనివే: మంత్రి హరీశ్‌రావు ట్వీట్

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ యేడాది అదనంగా 900 ఎంబీబీఎస్ సీట్లు భర్తీ కానున్నాయి. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో తీసుకోబోయే ఎంబీబీఎస్ అడ్మిషన్లలో 900 సీట్లు అదనంగా ఉండనున్నాయని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు మంగళ వారం ట్వీట్ చేశారు. దేశంలో ఈ ఏడాది పెరిగిన 2118 సీట్లలో 43 శాతం సీట్లు తెలంగాణ నుంచే ఉండటం విశేషం. జిల్లాకొక మెడికల్ కాలేజీ ఏర్పాటు ద్వారా సూపర్ స్పెషాలిటీ వైద్యంతోపాటు వైద్య విద్యను ప్రజలకు మరింత చేరువ చేసి ఆరోగ్య తెలంగాణ సాకారం చేయాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పమని హరీశ్‌రావు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.



ఆచార్య ఇనాక్ రచించిన 'దిక్కులేనోడు' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ నందినీ సిధారెడ్డి తదితరులు

# అన్ని సాహిత్య ప్రక్రియల్లో సిద్ధహస్తుడు ఆచార్య కొలకలూరి

డాక్టర్ నందిని సిధారెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 4, ప్రభాతవార్త:** ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్ని ప్రక్రియల్లో సిద్ధహస్తుడు అని తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. ఆయన అన్నింట్లో సామర్థ్యాన్ని నిరూపించుకున్నారన్నారు. చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ నిర్వహణలో పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ 85వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యా లయం మాజీ వైస్‌చాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ సాహితీ సప్తాహం కార్య క్రమంలో భాగంగా ఆచార్య ఇనాక్ రచించిన 'దిక్కులేనోడు' నాటిక గ్రంథాన్ని డాక్టర్ నందినీ సిధారెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. ఆచార్య ఇనాక్ 134 నాటకాలు రాశారని, అవన్నీ ఎంతో ప్రతిభావంతంగా రాశారన్నారు. ఇనాక్ సాహిత్యం మాన వీయ విలువల ప్రతీకలని అన్నారు. ఒక ప్రయోగాత్మకమైన నాటిక 'దిక్కులేనోడు' పుస్తకం అని అన్నారు. ప్రసారభారతి మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్. అనంతపద్మనాభరావు, కేంద్రీయ విశ్వ విద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్ ఆచార్య అరుణకుమారి, సిటీ కళాశాల తెలుగు శాఖాధ్యక్షుడు డాక్టర్ కోయి కోటేశ్వరరావు, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్, సంగీత గురువు బాలసుష్మ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

మంగళవారం జరిగిన పరీక్షలకు 85 శాతం హాజరు

10 వరకు కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని సాంప్రదాయక డిగ్రీ, పీజీ కోర్సులను అందిస్తున్న 7 యూనివర్సిటీల్లో వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్-2023 పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన పరీక్షకు 5160 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4428 మంది హాజరైనట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం జరిగిన పరీక్షలకు 85.81 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 7 యూనివర్సిటీల్లో 45 సబ్జెక్టుల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సీపీజీఈటీ-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఎంట్రన్స్ పరీక్షలు జూన్ 30 నుంచి ప్రారంభం కాగా.. ఈనెల 10 వరకు కొనసాగనున్నాయి. ఎంట్రన్స్ పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తుంది. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, పాలమూరు, శాతవాహన, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలోని పీజీలోని 45 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నారు.

# నేటి నుంచి రాష్ట్రంలో యువ పోరాటయాత్ర

33 జిల్లాల్లో 33 రోజులు కొనసాగుతుంది

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువ పోరాట యాత్రను చేపడుతున్నామని యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అన్నారు. బుధవారం నుంచి ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. మంగళవారం గాంధీభవన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మొత్తం 33 జిల్లాలలో 33 రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగ యువత అల్లాడుతున్నారని అన్నారు. నిరుద్యోగులు టిఎస్‌పిఎస్‌సి దేవాలయంగా భావిస్తారని, కానీ కెసిఆర్ టిఎస్‌పిఎస్‌సిని బ్రోతల్ కంపెనీ మార్చారన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటునా్నన్నారు. ప్రభుత్వం కొత్తగా కట్టిన కలెక్టర్ కార్యాలయాలలోపలికి వెళితే ఉద్యోగులు లేక ఖాళీలు కనిపిస్తున్నాయన్నారు. నిరుద్యోగ భృతి ఇవ్వకుండా మోసంచేశారన్నారు. ప్రతి నిరుద్యోగికి ప్రభుత్వం లక్షా అరవై వేల రూపాయల బకాయి ఉందన్నారు. గజ్వేలన నుంచి మా యువ పోరాట యాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ప్రతి నిరుద్యోగి రోడ్లపైకి రావాలన్నారు. న్యాయం జరిగే వరకు యూత్ కాంగ్రెస్ పోరాటంచేస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించేందుకు అందరూ కలిసి కట్టుగా కలిసి రావాలన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షులు వినోద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నగేర్ ముదిరాజ్‌లు పాల్గన్నారు.

# ఉద్యోగులకు మరో డిఎ కోసం సిఎంతో ప్రస్తావించా

రూ.37కోట్లతో నిర్మల్, రూ.80కోట్లతో వరంగల్ బస్‌స్టేషన్‌లను ఆధునీకరణ

ఆర్టీసి సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 4 ప్రభాతవార్త:** ఆర్టీసి ఉద్యోగులకు మరో డీఏ ఇచ్చే విషయాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్తె, సానుకూలంగా స్పందిచారని ఆ సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొ న్నారు. మంగళవారం బాగ్‌లింగం పల్లి ఆర్టీసి కళాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యో గులకు పురస్కారాల ప్రదానోత్సవ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా పురస్కారాలను ఆర్టీసి ఎండి వీసీ.సజ్జనార్‌తో కలిసి అందించిన అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ప్రయా ణికులకు మెరుగైన సదుపాయాలను కల్పిస్తూనే సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. రూ.37కోట్లతో నిర్మల్, రూ.80కోట్లతో వరంగల్ బస్‌స్టేషన్‌లను ఆధునీకరించ బోతున్నా మని అన్నారు. ప్రతి రోజు 45లక్షల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేరవేస్తున్న అతిపెద్ద రవాణా సంస్థగా టిఎస్‌ఆర్‌టిసి దేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. క్రమక్రమంగా నష్టాలను తగ్గించుకుంటూ లాభాల బాటలో పయనించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసి ఎండి విసి. సజ్జనార్ మాట్లాడుతూ సమిష్టి కృషి ద్వారానే సంస్థకుమంచి పేరు లభిస్తోందన్నారు. గడ్డుపరిస్థితులను అధిగమించి ఉన్నతస్థాయికి ఎదగడం సంస్థలో ప్రతి ఒక్కరి కృషి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్, జాయింట్ డైరెక్టర్(వి అండ్ ఎస్) సంగ్రామ్‌సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మునిశేఖర్, కృష్ణకాంత్ పురుషోత్తమ్, వెంకటేశ్వర్లు, వినోద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లు, కండక్ట ర్‌లు, మెకానిక్‌లు, హెల్పర్‌లు, శ్రామిక్ లతో పాటు సూపర్‌వైజర్లు, డిపో మేనేజర్‌లు, డిప్యూటీ రీజనల్ మేనేజం లతోపాటు అన్ని విభాగాలకు చెందిన వారికి పురస్కారాలను, ఉత్తమ పనితీరును కనబర్చిన ఉద్యోగులు, అధికారులకు 'రోల్ ఆఫ్ హానర్' కింద సత్కరించి అభినందించారు.



పురస్కారాలను అందిస్తున్న ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి సజ్జనార్ తదితరులు

# బిఆర్ఎస్ నేతల్లో పరిపక్వత లేదు

టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** స్థితప్రజ్ఞత ఉన్న నేత రాహుల్‌గాంధీ అని, పరిపకత్వలేని నేతలు బిఆర్ఎస్ వాళ్లు అంటూ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి మండిపడ్డారు.దేశంలో అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకులు రాహుల్‌గాంధీ అన్నారు. ఏది మంచో, ఏది చెడో ఎక్కడ ఎలా ప్రవర్తించాలో, జయాపజయాలను ఎలా స్వీకరించాలో అన్ని తెలిసిన నాయకులు అన్నారు. త్యాగా నికి, దేశ సేవకు అంకితమైన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ గురించి బిఆర్ఎస్ నేతలు పరిపక్వత లేదని మాట్లాడటం నీచ రాజకీయాలకు పరాకాష్ట అన్నారు. పరిపక్వత అంటే అడ్డగోలు అవినీతి చేయడమో, ఇతర పార్టీల నుంచి నాయకులను అడ్డగోలుగా గుంజుకుని అధికారం చేయడమా? అంటూ ప్రశ్నించారు. నియంతలా పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేయడమా అన్నారు. రాహుల్‌గాంధీ ప్రజల కోసం పనిచేస్తునన నేత, ఆయన దేశంలో కోట్లాది ప్రజల మనసులను దోచుకున్నారన్నారు. దేశాన్ని, విద్వేషాల నుంచి ఐక్యత సాధించేందుకు 4000 కిలోమీటర్లు కన్యకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు.

# గజ్వేల్‌లో తీవ్ర ఉద్రిక్తత

శివాజీ విగ్రహం వద్ద ఓ వ్యక్తి మూత్రవిసర్జన

దాంతో ఇరువర్గాల మధ్య మొదలైన గొడవ

ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలతో ట్రాఫిక్‌జామ్

భారీగా మోహరించిన పోలీసు బలగాలు

**గజ్వేల్, జులై 4, ప్రభాతవార్త:** గజ్వేల్ పట్టణంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా హిందువులు, ముస్లింల మధ్య తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. సోమవారం గజ్వేల్‌లోని పిడిచెడ్ రోడ్డులో శివాజీ విగ్రహం వద్ద ఓ ముస్లిం మూత్రవిసర్జన చేయడంతో ఒక్కసారిగా ఉద్రిక్తత చెలరేగింది. మూత్ర విసర్జన చేసిన విషయాన్ని గమనించిన హిందువులు ఆర్ఎస్ఎస్, శివాజీ విగ్రహ కమిటీ, భగత్ యూత్ ఆధ్వర్యంలో సదరు వ్యక్తిని పట్టుకొని గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. అనంతరం గజ్వేల్ సిఐ వీరప్రసాద్‌కు ఫిర్యాదుచేసి కేసు నమోదు చేయాలని వారు కోరారు. అనంతరం పోలీస్‌స్టేషన్ నుండి శివాజీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వ హించారు. ఈ క్రమంలో సంగాపూర్‌కు చెందిన ఇద్దరు ముస్లింలు సందీప్ అనే యువకునిపై దాడి చేయగా తలకు గాయమైంది. దాంతో ఒక్కసారిగా హిందువు లంతా కలిసి అంబేద్కర్ చౌరస్తా చేరుకొని రాత్రి 1 గంటవరకు రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద మూత్రవిసర్జన చేసిన వ్యక్తితో పాటు సందీప్‌పై దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయాలని ధర్నాకు దిగారు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎసిపి మడత రమేష్ ఘటనా స్థలానికి చేరుకొని ఆందోళనకారులకు ఎంత నచ్చజెప్పినా వినకపోవడంతో సిద్దిపేట సిపి శ్వేత వచ్చి వారితో మాట్లాడారు. శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసిన వ్యక్తిపై, సందీప్‌పై దాడిచేసిన వారిని 24 గంటల్లో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు. మంగళవారం హిందువులు గజ్వేల్ బంద్‌కు పిలుపునిచ్చారు. మంగళవారం వారు పెద్దసంఖ్యలో ర్యాలీగా వస్తుండగా తంజుముల్ మజీద్ వద్ద ముస్లింలు జెండా పట్టుకొని హిందువులకు వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో మసీదు ముట్టడికి వెళ్లారు. దీంతో మళ్లీ ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులు పెద్దఎత్తున మోహరించి ర్యాలీని శాంతియు తంగా అంబేద్కర్ చౌరస్తా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద హైందవ సోదరులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. శివాజీ విగ్రహం ఎదుట మూత్ర విసర్జన చేసిన వ్యక్తితోపాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశామని, ధర్నా, రాస్తారోకో విరమించాలని నచ్చజెప్పారు.



మంగళవారం ధర్నా చేస్తున్న ఆందోళనకారులతో మాట్లాడుతున్న సిపి శ్వేత

### గజ్వేల్‌లో బంద్ విజయవంతం

హైందవ సోదరులు, శివాజీ విగ్రహ కమిటీ సభ్యులు, భగత్ యూత్ సభ్యులు మంగళవారం బంద్‌కు పిలుపునివ్వడంతో వ్యాపారస్తులు, అన్ని దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు గజ్వేల్ పట్టణం పోలీసుల పహారాలో ఉన్నది. శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పోలీసులు గొడవలు సద్దుమణిగేలా చేశారు.

## మెడ్‌టెక్ రంగంలో తెలంగాణ మరో మైలురాయి

### వినూత్న ఉత్పత్తులను ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** హైదరాబాద్‌లోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజెస్ పార్కులో తయారైన వినూత్న ఉత్పత్తులను పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆవిష్కరించారు. హువెల్ లైఫ్ సైన్సెస్,ఈఎంపీఈ డయోగ్నస్టిక్స్,బ్లూసెమి కంపెనీల ఉత్పత్తులను ప్రారంభించారు. ఉత్పత్తులను పరీక్షించేందుకు పార్కులోని ఆరు కంపెనీలతో మంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. న్యూక్లియర్ యాసిడ్ పరీక్షల ద్వారా వ్యాధులను నిర్ధారించే పామ్‌టాపన మాలిక్యులర్ డివైస్ హువెల్ యూనియాప్,రెండు నిమిషాల్లోనే ఫలితం వచ్చేలా ఏఐ ఆధారిత హోమోగ్లోబిన్ టెస్టింగ్ డివైస్‌లను హూవెల్ లైఫ్ సైన్సెస్ తయారు చేసింది,టీబీ బ్యాక్టీరియా, యాంటిబయోటిక్ రిసిస్టెన్స్‌ను కేవలం మూడు గంటల్లోనే ఖచ్చితంగా నిర్ధారించేలా టెస్ట్ కిట్‌ను ఈఎంపీఈ డయోగ్నస్టిక్స్ రూపొందించింది. స్పర్శతో కేవలం నిమిషంలోనే ఆరు వైటల్ కాంపోనెంట్స్‌ను పరీక్షించే ఇవ్వ గాడ్జెట్‌ను టీ హబ్ నుంచి వచ్చిన బ్లూసెమి కంపెనీ తయారు చేసింది. ఈ సందర్భంగా మాట్లాడిన కెటిఆర్... ఉత్పత్తుల ఆవిష్కరణ, కంపెనీలతో ఒప్పందం రాష్ట్ర మెడ్‌టెక్ రంగం వృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. తెలంగాణ మెడ్‌టెక్ రంగంలో మరో మైలురాయిని అధిగమించామని హర్షం వ్యక్తం చేశారు. సుల్తాన్‌పూర్‌లో తయారైన ఉత్పత్తులు దేశంలోనే,ప్రపంచంలోనే వినూత్నమైనవని కెటిఆర్ పేర్కొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అద్భుతమైన కార్యక్రమం

### ఎంపి సంతోష్‌ను అభినందించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** రాజ్యసభసభ్యుడు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త జోగినిపల్లి సంతోష్‌కుమార్ మంగవవారం హైదరాబాద్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమాన్ని రాష్ట్రపతికి వివరించారు. మొక్కల ప్రాధాన్యం తెలిపేలా రూపొందించిన వృక్షవేదం పుస్తకాన్ని రాష్ట్రపతికి అందించారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రారంభించిన ఈ ఐదేళ్లలో నాటిన మొక్కలు,సాధించిన ప్రగతినిఔ,మొక్కలు నాటడంపై ప్రజల్లో కలిగించిన అవగాహన కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను రాష్ట్రపతికి వివరించారు. ఎంపీ సంతోష్‌కుమార్ చెప్పిన విషయాలను ఆసక్తిగా తెలుసుకున్న రాష్ట్రపతి... గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటుతున్న విషయం తనకు కూడా తెలుసని చెప్పారు. తనకు మొక్కలు నాటడం అంటే చాలా ఇష్టమని... ఇప్పటికే అనేక సందర్భాలలో మొక్కలు నాటినట్లు రాష్ట్రపతి తెలిపారు. వచ్చే హైదరాబాద్ పర్యటనలో ఈసారి గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో పాల్గొని మొక్కలు నాటుతానని తెలిపారు. ఇంత నిస్వార్థమైన కార్యక్రమాన్ని అంకితభావంతో ముందుకు తీసుకుపోతున్న ఎంపీ సంతోష్‌కును ఆమె అభినందించారు.



రాష్ట్రపతి ద్రౌపదీముర్ముకు మంగళవారం విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కిషన్‌రెడ్డి తదితరులు

## తెలంగాణ సాయుధపోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య

● హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిలో డప్పు వాయిస్తున్న హర్యానా గవర్నరు బండారు దత్తాత్రేయ, మల్లేశం తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 4 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మంగళవారం ఉదయం జరిగిన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి ప్రభుత్వపరంగా మొట్టమొదటిసారి నిర్వహించారు. ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హర్యానా రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్, కురుమ మహిళా సంఘం నాయకురాళ్లు బాలమణి, శ్యామల, సుగుణ తదితరులతో కలిసి ముందుగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రకాసనం చేసి ఘననివాళులర్పించారు.
అనంతరం ఆయన ప్రసంగిస్తూ కొమురయ్య సామాన్యమైన నిరుపేద గొడ్లకాపరి కుటుంబంలో జన్మించి, ఆనాడు తెలంగాణలోని నిజాం నిరంకుశ పాలనను, రజాకార్ల దురాగత ఆగడాలను ఎన్నిరకాల దుష్టాంతరాలు ఎదురైనా ధైర్యసాహ సాలతో తెలంగాణకు వారినుండి విముక్తి ధ్యేయమని వీరోచితంగా పోరాడి పోలీసుల తూటాలకు బలైన తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుడు దొడ్డి కొమురయ్య అన్నారు. గొప్ప ధీశాలి అయిన కొమురయ్య చదువుకోపోయినా భూమి, రాష్ట్రం, దేశం కోసం ప్రాణాలర్పిస్తానని ముందుకొచ్చిన వీరుడని, ఇది చరిత్రలో నిలిచిపోయే సంఘటనన్నారు.
సామాన్యమైన అట్టడుగువర్గాల పోరాటాలు, కృషి, చరిత్రను వెలుగులోకి తెచ్చి చరిత్రపుట్టల్లో లికించాలని స్పష్టం చేశారు. అలాంటి తెలంగాణ వారిలో దొడ్డు కొమురయ్య, చాకలి ఐలమ్మలు ప్రముఖులన్నారు.
వీరి జీవితచరిత్రను నేటితరానికి విద్యార్థులకు తెలియజేయడానికి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని, అప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన గుర్తింపు, శ్రద్ధాంజలి అని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తానన్నారు. నేటికీ గొడ్లకాపర్లు చాలా పేదరికంతో దీనావస్థలో ఉన్నారని, వారు ఉద్యోగాలు పరిశ్రామిక, రాజకీయాభివృద్ధి రావాలంటే విద్య అత్యంత అవసరమని, మనమంతా పిల్లలకు ఉన్నత విద్యనభ్యసింపజేస్తేనే జాతి సమస్యలు పరిష్కారమై గుర్తింపు వస్తుందని, అన్నిరంగాల్లో రాణిస్తారని, అప్పుడే దొడ్డి కొమురయ్య మనమిచ్చే నిజమైన నివాళి అని బండారు దత్తాత్రేయ స్పష్టం చేశారు. అనంతరం ఇతర అతిథులు ప్రసంగించారు.

## దత్తత వెళ్తే.. పుట్టిన కుటుంబం ఆస్తిలో హక్కులుండవు: హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** దత్తత వెళ్లిన వ్యక్తికి పుట్టిన కుటుంబానికి చెందిన ఆస్తిలో హక్కులు ఉండవని హైకోర్టు తేల్చి చెప్పింది. ఒక వ్యక్తి రెండు కుటుంబాల్లో ఉండరని, అలాంటప్పుడు ఆస్తిలో హక్కు ఉండదని పేర్కొంది. దత్తతకు వెళ్లక ముందు పరిష్కారం జరిగి వాటా కేటాయించినట్లయితే...ఆ ఆస్తిపై మాత్రమే హక్కు ఉంటుందని తెలిపింది. దత్తతకు వెళ్లక ముందు ఎలాంటి కేటాయింపులు లేకపోతే జన్మించిన కుటుంబానికి చెందిన ఆస్తిలో వాటా ఉండదంటూ కీలక తీర్పు వెలువరించింది.
దత్తత వెళ్లినప్పటికీ జన్మించిన కుటుంబ ఆస్తిలో వాటా ఉంటుందంటూ ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలానికి చెందిన ఏవిఆర్‌ఎల్ నరసింహారావు ఖమ్మం సివిల్ కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన ఆ కోర్టు... జన్మించిన కుటుంబంలోని ఆస్తిలో వాటా ఉంటుందంటూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ నరసింహారావు సోదరుడు ఎ.నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు హైకోర్టులో అప్పీలు దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తులు జస్టిస్ పి.నవీన్‌రావు, జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ నగేశ్ భీమపాకలతో కూడిన ఫుల్‌బెంచ్ సుదీర్ఘంగా విచారించి ఇటీవల తీర్పు వెలువరించింది. ఒకసారి దత్తతకు వెళ్లినప్పుడు పుట్టిన కుటుంబంతో ఉన్న సంబంధాలున్నింటినీ వారు తెంచుకుంటారని,దత్తత తీసుకున్న కొత్త కుటుంబ బంధాలను పొందుతారని చట్టం చెబుతోందని తెలిపింది. పుట్టిన కుటుంబంలో ఎలాంటి సంబంధం లేనప్పుడు ఆస్తిలో హక్కు పొందజాలరని పేర్కొంది.
కోల్‌కతాలోని 'దాయాభాగ',తెలుగు రాష్ట్రాల్లో మితాక్షర చట్టం ప్రకారం పుట్టిన వెంటనే ఉమ్మడి కుటుంబం ఆస్తిలో హక్కు పొందుతాడన్నప్పటికీ ప్రత్యేకంగా హక్కు పేర్కొనలేదు. దీని ప్రకారం పూర్వీకుల ఆస్తిలో భాగం ఉంటుందని,అయితే పుట్టిన కుటుంబంలోని వవారు సంపాదించిన ఆస్తిలో వాటా ఉండదని స్పష్టం చేసింది. యార్లగడ్డ నాయుడమ్మ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పు చట్ట ప్రకారం సరికాదు. మేన్స్ హిందూ చట్టం,ముల్లా సూత్రాలతో పాటు పాట్నా,అలహాబాద్ హైకోర్టులు,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణలోకి తీసుకుని, దత్తతకు ముందు వాటా కేటాయించకపోతే పుట్టిన కుటంబ ఆస్తిలో హక్కు ఉండదంటూ 44 పేజీల తీర్పును తెలంగాణ హైకోర్టు వెలువరించింది.

## టిడిపి పూర్వ వైభవం కోసం కంకణబద్ధులై పనిచేయాలి: కాసాని

### పార్టీలో చేరిన మీర్‌పేట్ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 4:** తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం నాయకులు కార్యకర్తలు కంకణ బద్దులై పనిచేయాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీలో మీర్‌పేట్ స్వతంత్రం కార్పోరేట్ ఎడ్ల మల్లేష్ చేరారు. మంగళవారంనాడు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో చేరిక కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీలో పనిచేసేందుకు వచ్చిన మల్లేష్,వారితో వెంట వచ్చిన నాయకులకు టిడిపి కండువా కప్పి కాసాని స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో 119 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పూర్వవైభవం కోసం నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.

## ఖమ్మం నగర బిజెపి ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నం

### బండి సంజయ్‌ని అధ్యక్ష పదవి నుంచి తొలగింపుతో మనస్తాపం

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించడంతో మనస్థాపానికి గురైన ఖమ్మం నగర బీజేపీ ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్ ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని హుటాహుటిన ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. సంజయ్‌ను అధ్యక్ష పదవి నుండి తప్పించడం చాలా బాధాకరమని, ఈ విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నానని, ఎవరి మీదా కోపం లేదని తాను బండి సంజయ్ మీద పెంచుకున్న ప్రేమతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు అతడు లేఖలో పేర్కొన్నాడు.

## జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా రోనాల్డ్ రాస్

### నలుగురు ఐఎఎస్‌ల బదలీలు

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** నలుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమరి మంగళవారం వీటికి సంబం ధించిన ఉత్తర్వులు విడుదల చేశారు. కీలకమైన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కమిషనర్‌గా రోనాల్డ్ రాస్‌ను నియమించారు. ఇప్పటి వరకూ ఈయన ఆర్థిక శాఖ ఆఫీసర్ ఆన్ డ్యూటీ (ఓఎస్‌డీ)గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు కమిషనర్‌గా పనిచేస్తున్న లోకేష్‌కుమార్‌ను రాష్ట్ర అదనపు ఎన్నికల ప్రధాన అధికారిగా బదిలీ చేయడంతో ఈ మార్పులు జరిగాయి. ఇక ఎక్సైజ్ శాఖ డైరక్టర్‌గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్‌ను జాయింట్ ఎన్నికల అధికాఇగా నియమించడతో ఆ స్థానంలో వెయింట్‌లో ఉన్న ముషారఫ్ అలీని నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.





## యేడాదికి మోక్షం!

## రూ.2.07కోట్లతో నూతన మండపం నిర్మాణానికి శ్రీకారం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో తిరుమల పాపవినాశనం మార్గంలో ఎంతో విశిష్టమైన పురాతన పార్వేటమండపం స్థానంలో కొత్తగా అధునాతన మండపం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీకారం చుట్టింది. ఈ పనులు చేపట్టేందుకు గత ఏడాది జులై 11వతేదీ తిరుమలలో జరిగిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి సమావేశంలో నిర్ణయించి ఆమోదించారు. 2.07కోట్ల రూపాయల అంచనాతో పాతమండపం స్థానంలో కొత్తగా ఆధునిక సౌకర్యాలతో నిర్మించాలని తీర్మానించారు. అయితే ఈ పనులు ఏడాది కాలంలో చేపట్టలేక పోయారు.
పాత పార్వేటమండపాన్ని యధాత ధంగా కొనసాగిస్తూ వచ్చారు. ఇటీవల టిటిడి అభివృద్ధి పనుల జాబితాలో ఉన్న వాటిని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పరిశీలించి పునః సమీక్షిస్తున్నారు. ఇందులో ఎంతో ప్రాధాన్యత ఉన్న పార్వేటమండపం పనులు కూడా చేపట్టలేదని గుర్తించారు. ఈ పనులు చేపట్టాలని, నాణ్యతతో ఏడాదిలో జరిగే కొన్నిరోజులు జరిగే స్వామివారి కైంకర్యాలకు అనుకూలంగా అధునాతనమండపాన్ని నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. ఈ పనులు తాజాగా మంగళవారం ఉదయం మొదలయ్యాయి. ఇప్పటికే పురాతనంగా ఉన్న పార్వేటమండపాన్ని తొలగించి ఆ స్థానంలో కొత్తమండపం 2.07కోట్ల రూపాయల అంచనాతో నిర్మించేందుకు పనులు మొదలుపెట్టారు. సాధారణంగా కలియుగంలో శ్రీనివాసుడు కనుమపండుగ మరుసటిరోజు వేటకు వెళ్ళడం ఆనవాయితీ. ఈ ఉత్సవాన్ని పార్వేటమండపం లోనే తిరుమల ఆలయ అర్చకులు, అధికారులు ఆనవాయితీగా జరిపిస్తారు. అంతేగాక ప్రతి ఏటా కార్తీకమాసంలో వనభోజన కార్యక్రమం కూడా ఈ పరిసరాల్లోని ఉసిరిచెట్ల నడుమ పార్వేటమం డపంలోనే వేదో క్తంగా కైంకర్యాలు, పూజా కార్యక్రమాలతో జరిపిస్తారు. దీంతో ఈ మండపం ప్రాశస్త్యం సంతరిం చుకుంది. ఈ పనులు వీలైనంత త్వరగా పూర్తిచేసేందుకు చూడనున్నారు. ఇందుకోసం నూతన మండపాన్ని నిర్మించే పనుల కోసం చరిత్ర చెరిగిపోకుండా రాతిస్తంభాలను సిద్ధం చేశారు.

## రైతులకు 15లోగా పిఎం కిసాన్ సాయం

**హైదరాబాద్, జులై 4, ప్రభాతవార్త:** ఖరీఫ్ రైతాంగానికి కేంద్రం పెట్టుబడి సాయాన్ని అదించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 15వ తేదీ లోపుగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద ఆర్థిక సాయాన్ని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి చొప్పున మూడు విడతలుగా విడతకు 2 వేల రూపాయల చొప్పున రైతులకు సాయాన్ని అందిస్తోంది. ఈ విధంగా ఏడాదికి 6 వేల రూపాయలను అర్హత కలిగిన రైతులకు అందిస్తోంది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 13 విడతలుగా రైతులకు సాయాన్ని అందించగా, ఈ సారి 14వ విడత అందనుంది.

## ఎటిఎంలో డబ్బులు డిపాజిట్ చేస్తుండగా చోరీ

**హైదరాబాద్ (ధర్నాచౌక్), జులై 4, ప్రభాతవార్త:** ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేస్తున్న నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు డబ్బులు లాక్కుపోయిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. దోమలగూడ సీఐ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నారాయణగూడకు చెందిన ముజీబ్ (40) అనే మొబైల్ వ్యాపారి సోమవారం రాత్రి పదిన్నర ప్రాంతంలో పంజాబ్‌నేషనల్ బ్యాంక్ ఏటీఎంలో డబ్బులు డిపాజిట్ చేసేందుకు వచ్చాడు. తన దగ్గర ఉన్న ఏడు లక్షల రూపాయలు డిపాజిట్ మెషిన్‌లో పెట్టే క్రమంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఏటీఎంలోకి చొరబడి డబ్బులు లాక్కుపోయారని బాధితుడు దోమలగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీసీ ఫుటేజీల ఆధారంగా కేసును దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## టీమిండియా చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్



**న్యూఢిల్లీ, జులై 4:** టీమిండియా చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్ నియిమతులయ్యారు. భారత పురుషులజట్టు చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్‌ను ఎంపికచేసినట్లు బిసిసిఐ మంగళవారం రాత్రిప్రకటించింది. చేతన్‌శర్మ రాజీనామాతో ఖాళీ అయిన టీమిండియా చీఫ్‌సెలక్టర్‌పదవికి బిసిసిఐ దరఖాస్తులు కోరింది. ముందురోజు నిర్వహించిన ఇంటర్వ్యూలు ముగిసాక అజిత్ అగార్కర్‌పేరును అశోక్ మల్హోత్రా, సులక్షణా నాయక్, జతిన్ పరంజేప్ నాయకత్వంలోని ముగ్గురుసభ్యుల క్రికెట్ అడ్వయిజరీ కమిటీ ఏకగ్రీవడంగా ఈ పదవికి సిఫారసుచేసింది. సెలెక్టర్ల ప్యానెల్‌లో శివసుందర్‌దాస్, సలీల్ అంకోలా, సుబ్రతో బెనర్జీ, శరత్‌లు సభ్యులుగా ఉన్నారు. ఐదో సభునయడిగా అజిత్ అగార్కర్‌చేరాడు. ప్యానెల్‌లో సీనియర్‌మోస్ట్ సభ్యుడుగా చేరారు. వన్డేప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో టీమిండియా చీఫ్ సెలక్టర్‌గా అగార్కర్ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. అగార్కర్ నేతృత్వంలోనే వెస్టిండీస్ ఐదు టి20ల సిరీస్‌కోసం జట్టును ఎంపికచేస్తుంది. వచ్చే ఏడాది టి20 ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో సీనియర్లను పక్కనపెట్టి కుర్రాళ్లపై ఫోకస్ పెడుతున్నారు. టీమిండియాకు చీఫ్‌గా వచ్చిన అగార్కర్ గతంలో కూడా కొంతకాలం కొనసాగాడు. 2017-19 మధ్యలో ముంబయి జట్టు సెలక్టర్‌గా ఉన్నాడు. ఐపిఎల్‌లో ఢిల్లీ కేపిటల్స్‌కూ మాజీ ప్లేయర్ గుడ్‌బైచెప్పాడు. దీనితో చీఫ్ సెలక్టర్‌గా అజిత్ అగార్కర్‌పేరును బిసిసిఐ ఖరారుచేసింది. టీమిండియా తరఫున 26 టెస్టులు, 191 వన్డేలు, నాలుగు టి20లు ఆడిన అగార్కర్ 2007 టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టులోకూడా సభ్యుడే. 2000 నుంచి 2010 మధ్య టీమిండియాలో కీలకమైన క్రికెటర్‌గా కొనసాగాడు.

BAJAJ FINSERV

బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన
బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(21-07-23): ఆదిలాబాద్; PV97GOL4445440, 4503571, 4512882, 4531398, 4565916, 4572220, 4582181, 4627220. ఆర్మూర్ జిఎల్; PB56GOL4482312, 4490558, 4510643, 4533584, 4552085, 4563841, 4598143, 4630415. బాన్స్‌వాడ; P55MGOL4630420. భద్రాచలం; PX73GOL4406651, 4435893, 4465469, 4502762, 4521051, 4541234, 4551525, 4581544, 4587923, 4600236. భోధన్; P90HGOL4413485, 4414930, 4421264, 4427927, 4428218, 4447653, 4446948, 4447173, 4481749, 4489422, 4489407, 4501659, 4510028, 4522793, 4528709, 4528704, 4543332, 4629866, 4630306. (22-07-23): భోంగిర్; P93HGOL4440524. భోంగిర్; P93HGOL4440524, 4446936, 4523903. భూపాలపల్లి; PZ34GOL4398911, 4435765, 4499333, 4529934, 4532229, 4618772. గద్వాల్; P4J7GOL4399157, 4455455, 4501635, 4627827. గజ్వేల్; P99CGOL4424397, 4420678, 4489526, 4522056, 4519796, 4544806, 4552036, 4596407. హాలియా; P96UGOL4463845, 4464277, 4498762, 4521025, 4549100, 4562398, 4572838. హుస్నాబాద్; P59MGOL4403308, 4582357, 4580659. ఇబ్రహీంపట్నం; P19WGOL4464923, 4501867. జగిత్యాల; PU61GOL4401105, 4484247, 4553432. జనగాం; PZ29GOL4480611, 4532094, 4600268, 4628036. కాగజ్‌నగర్; P71MGOL4422067, 4462974, 4514168, 4589082, 4605777. కామారెడ్డి జిఎల్; P86QGOL4409449, 4415526, 4416781, 4414647, 4423678, 4422567, 4428188, 4439392, 4445357, 4458617, 4465764, 4482243, 4491503, 4489401, 4490357, 4509659, 4521291, 4532701, 4541636, 4564870, 4561607, 4574461, 4580860, 4587953, 4590345, 4587823, 4599970, 4596603, 4620757, 4618581. కరీంనగర్; P565GOL4510830, 4519609, 4542206. (24-07-23): ఖమ్మం; P546GOL4399710. ఖమ్మం; P546GOL4399710, 4406035, 4414353, 4457248, 4454533, 4502664, 4580787, 4628672, 4628324. ఖమ్మం జిఎల్; PB54GOL4412711, 4429062, 4502908, 4509793, 4572987, 4588649. కోరుట్ల; PV44GOL4421299, 4421397, 4454451, 4473938, 4499494, 4520719. కొత్తగూడెం; P7B6GOL4446144, 4466813, 4482709. మంచిర్యాల; P544GOL4436328, 4481954, 4524301, 4551110, 4570372, 4606105. మణుగూరు; P21QGOL4399777, 4440232. మెదక్ టిఎల్; P92HGOL4402141, 4437610, 4437009, 4457404, 4458846, 4473390, 4511302, 4519171, 4519081, 4548955, 4563021. మిర్యాలగూడ; P7B7GOL4421140, 4588611, 4588350. నాగర్‌కర్నూల్; P21DGOL4454858, 4483547, 4503240, 4499637, 4509306, 4534079, 4532287, 4530890, 4530491, 4539866, 4561530, 4621742. నల్గొండ; P558GOL4412454, 4499309, 4499583, 4572160, 4604674, 4605962, 4618161. నర్సంపేట; P23DGOL4503195, 4503360. నిర్మల్; PU60GOL4500393, 4592712. నిజామాబాద్; P561GOL4414791, 4413479, 4454935, 4464080, 4463665, 4473422, 4500819, 4514491, 4530580, 4538944, 4549789, 4579742, 4580011. నిజామాబాద్ జిఎల్; PB94GOL4401076, 4428138. పెద్దపల్లి; PZ33GOL4447924, 4463406, 4570910. రామగుండం; P6W4GOL4459445, 4480538, 4548734, 4599504, 4597159. సదాశివపేట్; P91HGOL4402042, 4406387, 4445080, 4456275, 4489396, 4509422, 4607386, 4618865. షహద్‌నగర్; P22DGOL4540232, 4600033. సంగారెడ్డి; P4D3GOL4423257, 4420295, 4428610, 4502389, 4521420, 4520083, 4542797, 4549882, 4550151, 4572453, 4590476, 4618118. సత్తుపల్లి; P94HGOL4412319, 4430647, 4436016, 4446771, 4446461, 4503846, 4508156, 4523299, 4523260, 4519063, 4533249, 4560959, 4570200, 4622681, 4618393, 4618880. శంషాబాద్; PY30GOL4400482, 4474329, 4474040, 4481517, 4533822, 4627559. సిద్దిపేట్; PU57GOL4445235. వరంగల్; P592GOL4406499, 4457735, 4471336, 4520832, 4520052, 4549347, 4561178, 4622257, 4622383. (25-07-23): వరంగల్ జిఎల్; P04IGOL4462919. వరంగల్ జిఎల్; P04IGOL4462919, 4607817, 4620694.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

# క్లైమాక్స్ కోసం భారీసెట్



ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వచ్చిన పుష్ప-ది రైజ్ సూపర్‌హిట్ అయిన సంగతి విదితమే.. ప్రస్తుతం పుష్ప-2 కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే పుష్ప2కు సంబంధించిన కీలక ఎపిసోడ్స్ పూర్తయ్యాయని తెలిసింది. ఒక్క క్లైమాక్స్ సీక్వెన్స్ మాత్రమే మిగిలి ఉందని ఈ క్లైమాక్స్ కోసం ప్రస్తుతం భారీసెట్ వేస్తున్నారని తెలిసింది.. ఈ సీక్వెన్స్‌లోనే రష్మిక పాత్రకు సంబంధించిన డెత్‌మిస్టరీ కూడ రివీల్ కానుందని తెలుస్తోంది. ఈ సీక్వెల్‌లో కొన్ని కీలక పాత్రలతోపాటు పలు కొత్త పాత్రలు కూడ ఈ పుష్ప2లో పరిచయం కానున్నాయి.. అందుకే పుష్ప2 కోసం అభిమానులు రెట్టిం పు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని భారీ ఎత్తున నిర్మిస్తోంది.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# 'రుద్రంగి' సెన్సార్ కంప్లీట్



ప్రముఖ నటుడు జగపతిబాబు ప్రధాన పాత్రలో, అజయ్ సామ్రాట్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం రుద్రంగి. ఈచిత్రం జూలై 7న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. ఈచిత్రానికి సెన్సార్ బోర్డు యుబైఎ సర్టిఫికెట్ అందించారు. ఈచిత్రం సెన్సార్ కట్స్ తర్వాత 142 నిముషాల నిడివి కలిగి ఉంది.. సెన్సార్ బోర్డు 8 కట్స్‌ను చేయటం జరిగింది.. రసమయి ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రంలో మమతా మోహన్‌దాస్, విమలారామన్, ఆశిష్ గాంధీ,గనవి లక్ష్మణ్, కాలకేయ ప్రభాకర్, దివి వదత్య కీలకపాత్రల్లో నటించారు.

## కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారు..

శ్రీసింహా కోడూరి హీరోగా నటిస్తున్న చిత్రం 'భాగ్ సాలే'.. నేహాసోలంకి నాయికగా నటిస్తోంది. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్‌కామెడీగా ఈసినిమా తెరకెక్కింది. వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ నిర్మాతగా, బిగ్‌బెన్ , సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తో అర్జున్ దాస్యన్, యష్.రంగినేని , కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈచిత్రం ఈనెల 7న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ దర్శకులు హరీష్‌శంకర్, వశిష్ట తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హరీష్ శంకర్ మాట్లాడుతూ, మత్తువదలరా




సినిమాచూశాక సింహాకు ఫ్యాన్ అయ్యానని అన్నారు. కలర్‌ఫొటో చూసి కాలభైరవకు ఫ్యాన్ అయ్యానని అన్నారు.ఈ ఇద్దరూ ఎంతో ఒదిగి ఎంతోసింపుల్‌గా ఉంటారని, ప్రణీత్ చేసిన సూర్యకాంతం నాకు చాలా నచ్చిందన్నారు. భాగ్ సాలే కథ చెప్పాడని, బాగా నచ్చిందన్నారు. ఈసినిమా అంతా సరదాగా సాగుతూ ఉంటుందన్నారు.ఈచిత్రంలో కొత్త కామెడీ టైమింగ్‌ను చూస్తారన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపార. శ్రీ సింహా మాట్లాడుతూ, ముందుగా ఈసినిమా గురించి వీడియో బైట్ ఇచ్చిన మెగాస్టార్ చిరంజీవి గారికి థాంక్స్ అని అన్నారు. రాజీవ్ మామ, జాన్ వంటి సీనియర్లలో నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమాకు ఇంతగా సపోర్ట్‌చేసిన నిర్మాతలు అర్జున్, యష్‌గారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో అందరినీ కచ్చితంగా నవ్విస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రణీత్ బ్రాహ్మండపల్లి, దశరథ్, వశిష్ట, యష్ రంగినేని, విష్ణు ఇందూరి, కాలభైరవ, కెమెరామెన్ రమేష్ మాట్లాడారు.

## 'హత్య' మూవీ నుంచి 'ఎవరు నువ్వు' పాట



బిచ్చగాడు-2 మూవీతో రీసెంట్ హిట్ అందుకున్న తమిళ హీరో విజయ్ అంటోనీ, మరో సినిమాతో అలరించేందుకు రెడీ అవుతున్నారు. సరికొత్త లైన్‌తో క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో హత్య మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతున్నారు. ఇన్వెస్టిగేషన్ థ్రిలర్ నేపథ్యంలో సాగే ఈసినిమాలో విజయ్ దేవరకొండ డిటెక్టివ్ పాత్రలో కన్పించనున్నారు. హీరోయిన్‌గా రితికా సింగ్ నటిస్తోంది.. ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. తాజాగా ఈమూవీ నుంచి ఎవరునువ్వు? అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.. ప్రేక్షకులను సరికొత్త ట్రాన్స్ లకి తీసుకెళ్లేలా ఉంది.. ఈ పాటను ఎంఎస్ కృష్ణ, అంజనా రాజగోపాలన్ ఆలపించగా, భవ్యశ్రీ సాహిత్యం అందించారు. గిరీష్ గోపాలకృష్ణన్ అందించిన సంగీతం విన సొంపుగా ఉంది.. ఈపాటతో సినిమాపై మరింత అంచనాలను పెంచేశారు. బాలాజీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రం జూలై 21న థియేటర్లలోకి రాబోతోంది..విజయ్ అంటోనీ కంప్లీట్ మేకోవర్‌తో సరికొత్త లుక్‌లోకన్పిస్తున్నారు. లోటస్‌పిక్చర్స్ తో కలిసి ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ ఈ మూవీని నిర్మిస్తున్నాయి..

## వైభవంగా 'ఇద్దరు' ప్రీరిలీజ్ ఈవెంట్

అర్జున్ సర్జా, రాధిక కుమారస్వామి, జెడి చక్రవర్తి, కీలకపాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం ఇద్దరు. ఎస్ఎస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డిఎన్‌రెడ్డి సమర్పణలో ఫర్హాన్‌ఫాతిమా నిర్మిస్తున్నారు. సమీర్ దర్శకుడు.. ఈనెల 7న విడుదల కానున్న ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా



హైదరాబాద్‌లో నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈచిత్రం సక్సెస్‌కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రసన్నకుమార్, తీన్మార్ మల్లన్న,దర్శకుడు సమీర్, నటుడు సమీర్ మాట్లాడారు కరాటే లక్ష్మి, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## ఉత్కంఠభరితంగా 'మంగళవారం' టీజర్



'ఆర్‌ఎక్స్100' మూవీ డైరెక్టర్ అజయ్ భూపతి, హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్‌తో కలిసి చేసిన సినిమా 'మంగళవారం'.. టైటిల్ పోస్టర్‌తోనే ఈసినిమాపై ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఈసినిమా నుంచి విడుదలైన ఫస్ట్‌లుక్, పోస్టర్‌లోబోల్డ్ లుక్‌లో పాయల్‌రాజ్‌పుత్ ఆకట్టుకుంది.. తాజాగా ఫియర్ ఇన్ ఐస్ కళ్లలో భయం అనే పేరుతో టీజర్‌ను విడుదల చేశారు.. టీజర్ ఆద్యంతం ఆసక్తిగా ఉత్కంఠభరితంగా సాగింది.. ఈచిత్రంచూస్తుంటే సినిమా క్రైమ్‌థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కినట్టు తెలుస్తోంది. పొలాల మధ్య సీతాకోకచిలుకలు గుండ్రంగా ఎగరటంతో ప్రారంభమైన టీజర్‌లో మొదట ఓ అమ్మవారి ఆలయాన్ని చూపించారు. ఆ తర్వాత అందరూ ఏం జరుగబోతోందో? అన్న భయంతో పైకే చూస్తున్నట్టుగా కన్పించారు. టీజర్ చివరల్లో ఎవరో ఓ వ్యక్తి ముఖానికి అమ్మవారి మాస్క్ వేసుకోవటం ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. ఆ తర్వాత అమ్మవారి విగ్రహాన్ని మాస్క్‌ని మరోసారి చూపించి ముగించారు. ఆ వ్యక్తి ఎవరనేది రివీల్ చేయలేదు.. బి.అజనీశ్ లోక్‌నాథ్ అందించిన బ్యాగ్రౌండ్ మ్యూజిక్ హైలెట్‌గా నిలిచింది.. విలేజ్ బ్యాగ్రౌండ్‌లో సాగే ఓ స్పెల్ బిండింగ్ యాక్షన్ థ్రిల్లర్ అని తెలుస్తోంది..




## చీరకట్టులో సోయగం!

చీరకట్టు అందంలో ఎలాంటి మజా ఉంటుందో మౌనిరాయ్ మరోసారి రుజువుచేస్తూ తాజాగా ఫొటోషూట్‌లో రివీల్ చేసింది. కేజీఎఫ్ చిత్రంలో ఐటమ్ నంబర్‌తో అదరగొట్టిన ఈ బ్యూటీని సౌత్ అభిమానులు సులువురుగా గుర్తుపట్టగలరు. ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ ఈ బ్యూటీ ఇచ్చే ట్రీట్‌కు ఫిదా అయిపోతుంటారు. తన ఫొటోలను అభిమానులను మరోసారి ఉర్రూతలూగిం చిందీ బ్యూటీ.. తాజాగా చిలకాకుపచ్చ మిరమిట్ల చీరలో అందాలను ఆరబోస్తున్న తీరు కుర్రహృదయాలను కొల్లగొట్టింది.. శిల్పి ఉలి వేసి చెక్కిన అందమైన విగ్రహకన్యలా కన్పించిందంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఇటీవల ఈ భామ దిశా పటానీతో కలిసి 'పింక్ లుక్'లో నటించి ఆశ్చర్యపరిచింది.. ఈ ఫొటోలు సోషల్‌మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.. కెరీర్ పరంగా చూస్తే, ఏక్తాకపూర్ 'క్యుంకీ సాస్ భీ కభీ భహు థీ'తో టివి రంగంలోకి అడుగుపెట్టిన మౌని,, నాగిన్‌లో నటించి పాపులర్ అయ్యింది.. 2018లో అక్షయ్‌కుమార్ 'గోల్డ్' చిత్రంతో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది.. గత ఏడాది అయాన్ ముఖర్జీ 'బ్రహ్మాస్త్ర'లో నటించింది. ప్రస్తుతం సైన్స్‌ఫిక్షన్ హారర్ కామెడీ చిత్రం ' ది వర్జిన్ ట్రీ'లో సంజయ్‌దత్, పాలక్ తివారి, సన్నీ సింగ్‌లతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటోంది..

## 'భాగ్ సాలే' ఆద్యంతం నవ్విస్తుంది: నిర్మాత అర్జున్ దాస్యన్




ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో నటుడు శ్రీసింహా, నేమా సోలంకి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం భాగ్‌సాలే.. క్రైమ్ కామెడీగా రూపొందింది.. వేదాన్ష్ క్రియేషన్స్ వర్క్స్ నిర్మా తగా, బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్‌తోఅర్జున్ దాస్యన్, యష్ రంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మించారు. ఈనెల 7న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత అర్జున్ దాస్యన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..భాగ్‌సాలే చిత్రాన్ని సురేష్ డిస్ట్రిబ్యూషన్ విడుదల చేస్తోంది. ప్రేక్షకులకు కచ్చితం గా నచ్చుతుందనే నమ్మకం ఉంది.. నేను చిన్ననాటి నుంచి సినిమాలు చూస్తున్నా.. క్రైమ్‌కామెడీ చాలా తక్కువగా టచ్ చేసినట్టు అన్పిం చింది.. ఈ జోనర్‌లో సినిమాలు వచ్చినా.. ఎక్కువ హిట్ వచ్చాయి.. అలాంటి మూవీ ఎందుకు తీయకూడదని అన్పించింది. అందుకే చిత్రాన్ని తీశాం.. ప్రణీత్ కథ చెప్పినపుడు చాలా బాగా నచ్చింది.. కానీ భయం కూడవేసింది.. ఆయన చెప్పింది తీయగలడా లేదా? అని భయమేసింది. మొదటి కాపీ చూసిన తర్వాత నేను అనుకున్న దానికంటే పదిరెట్లు ఎక్కువగా తీశాడు.. హీరో శ్రీసింహాకు ఈ జోనర్ బాగా సెట్ అయ్యింది.. సంగీత దర్శకుడిగా కాలభైరవ ఉండాలని ముందే అనుకున్నాం.. సినిమాలో హీరో పేరు అర్జున్.. సులభంగా ఎదగాలని అనుకునేవాడు..ఈ క్రమంలో మోసాలు చేయటం, ఎదురయ్యే సమస్యలప హీరో పాత్ర ఉంటుంది. ఓ రింగ్ ఈసినిమాకి కీరోల్ ప్లేచేస్తుంది.. ఓ కథలా చెప్పాం. మొత్తంసినిమా ఈ రింగ్ చుట్టూ తిరుగుతుంది. ఈసినిమా కల్పితమే ..

## న్యూయార్క్‌టైమ్స్‌స్క్వేర్‌పై యాడ్‌లో సితార



టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్‌బాబు, నమ్రతా శిరోద్కర్ దంపతుల పిల్లలు అందరికీ పరిచయమే.. కుమార్తె సితార ఘట్టమనేని గురించి చెప్పాల్సి పనిలేదు.. తండ్రికి తగ్గ కూతురుగా తన నిర్ణయాలు చాలా



ఉన్నతంగా అన్పిస్తాయనే సంగతి తెలిసిందే. తాజాగా సితార ఘట్టమనేని తొలి కమర్షి యల్ యాడ్ అందులోనూ మన దేశంపు ట్రెడిషనల్ లుక్స్‌లో చేసి ఓ జ్యూవెలరీయాడ్ న్యూయార్క్ సిటీలో ఫేమ్ టైమ్ స్క్వేర్‌పై మెరిసింది.. తన మొదటి యాడ్‌తో ఈ రేంజ్‌లో లాంచ్ అవ్వటం అనేది ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే.. దీంతో టైం స్క్వేర్‌పై మెరిసిపోతున్న సితార మొదటి యాడ్ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

## 'బ్రో'ని యుఎస్‌ఎలో రిలీజ్ చేయనున్న పీపుల్ సినిమాస్

పవన్ కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ కాంబినేషన్‌లో పి.సముద్రఖని దర్శకత్వంలో చేస్తున్న సినిమా 'బ్రో'.. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ , సహ నిర్మాత వివేక్ కూచిభొట్ల నిర్మిస్తున్నారు. తమిళ్‌లో సూపర్‌హిట్ అయిన ఈసినిమాకు తెలుగులో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఇప్పటికే విడు



దలైన ఫస్ట్‌లుక్‌కు అదిరిపోయే స్పందన వచ్చింది.. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన టీజర్ యూట్యూబ్‌లో మిలియన్ వ్యూస్‌తో దూసుకెళ్తోంది..బ్రో సినిమా జూలై 28న ప్రేక్షకుల ముందుకు రానుందని మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.. ఎన్నో అంచాలను క్రియేట్ చేస్తున్న ఈచిత్రాన్ని యుఎస్‌ఎలో పీపుల్ సినిమాస్ రిలీజ్ చేయబోతోంది.

## 'ఖుషి'లో స్పెషల్ సాంగ్!



సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ, సమంత కలయికలో శివ నిర్వాణ దర్శకత్వంలో ఖుషి సినిమా రాబోతున్న సంగతి విదితమే.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ రూమర్ విన్పిస్తోంది. ఈసినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందని, ఇపుడు ఈసాంగ్ కోసం ఓ స్టార్ హీరో యిన్‌ను ఒప్పించాలని ప్లాన్ చేస్తున్నారనే టాక్ విన్పిస్తోంది. అయితే దర్శకుడు ఈసాంగ్ కోసం ఏ హీరోయిన్‌ను ఎంపిక చేస్తారనే ఆసక్తి నెలకొంది.. ఇప్పటికే ఖుషి సినిమా ఓటిటి డీల్ పూర్తయిందని తెలిసింది. ఈసినిమా రైట్స్‌ను అమెజాన్ ప్రైమ్ వీడియో భారీ ధరకు దక్కించుకుందని, అన్ని భాషలకు అమోజన్ ప్రైమ్ వీడియోతో భారీ డీల్ కుదిరిందనే టాక్ విన్పిస్తోంది. కథ విషయాకొస్తే ఒక మెచ్యూర్డ్ లవ్‌స్టోరీ అని తెలుస్తోంది. శివ నిర్వాణ సినిమా అంటేనే హుందాగా ఉండే ప్రేమకథలకు కేరాఫ్ అడ్రస్‌అనే విషయం తెలిసిందే..ఆయన గత చిత్రాల మాదిరిగానే విజయ్ దేవరకొండ చిత్రం కోసం కూడ మంచి కథను రాసుకున్నారని తెలిసింది.


## 'నిజమే నే చెబుతున్నా' పాటకు 3 కోట్ల వ్యూస్

బ్యాక్ టు బ్యాక్ చార్ట్ బస్టర్స్ హిట్ సాంగ్స్ డెలివరీ చేస్తూ టాలీవుడన సంగీత దర్శకుడిగా మంచి పేరుతెచ్చుకున్నారు శేఖర్‌చంద్ర.. తాజాగా సందీప్ కిషన్ నటిస్తున్న 'ఊరు పేరు భైరవకోన' సినిమా కోసం శేఖర్‌చంద్ర కంపోజ్ చేసిన 'నిజమే నే చెబుతున్నా' లవ్‌సాంగ్ యూట్యూబ్‌లో 30 మిలియన్ వ్యూస్ క్రాస్ చేసి బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ అన్పించుకుంది.. ఇన్‌స్టాలో రీల్స్‌తో ట్రెండింగ్‌లో ఉంది.. శేఖర్ చంద్ర స్వరపరిచిన ఈపాటకు శ్రీమణి సంగీతం అందించగా, సిద్ శ్రీరామ్ ఆలపించారు. శేఖర్ చంద్ర మాట్లాడుతూ,నిజమే నే చెబుతున్నా.. సాంగ్ ఇంత సక్సెస్



అవ్వటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సాంగ్‌ని ఓన్ చేసుకుంటూ రీల్స్ చేస్తున్న అందరికీ థాంక్స్ అన్నారు. రిలీజ్ అయ్యాక చాలా మెసేజ్‌లు వచ్చాయన్నారు. దర్శకుడు విఐ ఆనంద్‌గారికి థాంక్స్ అన్నారు. ఆయనతోనాకు ఇది రెండో సినిమా అన్నారు. మా కాంబినేషన్‌లో ఇంకా మంచి పాటలు వస్తాయన్నారు.అలాగే హీరో సందీప్‌కి, నిర్మాతలకు థాంక్స్ అన్నారు.

## కాన్సెప్ట్, కమర్షియల్ ఎలిమెంట్స్



'సర్కిల్' దర్శకుడు నీలకంఠ

నేషనల్ అవార్డు విన్నింగ్ డైరెక్టర్ నీలకంఠ రూపొందించిన కొత్త సినిమా సర్కిల్.. సాయి రోనక్, బాబా భాస్కర్, అర్షిణ్ మెహతా, రిచా పనై,నైనా కీలకపాత్రల్లో నటించారు. ఆరా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంవి శరత్‌చంద్ర , టి.సుమలత అన్నిత్‌రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మిం చారు.. సరికొత్త థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల7న విడుదల కానుం ది.. తాజాగా దర్శకుడు నీలకంఠ మీడియాతో మాట్లాడారు. మాయ సినిమా తర్వాత తొమ్మిదేళ్ల గ్యాప్‌తర్వాత తెలుగులో సినిమా తీస్తున్నా... తెలుగులో మళ్లీ సినిమా తీయటం చాలా సంతోషంగా ఉంది. సరికొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కించాం.. ఫేట్ (విధి) అనే కాన్సెప్ట్ ఓ వందమందిని ఓ సర్కిల్‌లోకి తీసుకొచ్చి ..ఎట్లా వారి జీవితాలను అల్లకల్లోలం చేసిందని మెయిన్ థీమ్‌గా తీసుకున్నాం.. ఇది రొమాంటిక్ క్రైమ్ థ్రిల్లర్‌కాదు. ఇన్వెస్టిగేషన్ టైప్‌లో కాకుండా ఎమోషనల్ థ్రిల్లర్‌గా రన్ చేశాం.. సాయిరోనక్ ఫొటోగ్రాఫర్‌గా కన్పిస్తాడు.. అన్‌హ్యూమన్ సర్కిల్‌లోకి అతన్నిఎలా లాగబడ్డాడు? అక్కడ నుంచి కథ మొదలవుతుంది.. రొమాంటిక్ యాంగిల్ కూడ జత చేశాం.. ముగ్గురు హీరోయిన్లు ఇంపార్టెంట్ రోల్స్ ప్లే చేశారు. నా గత సినిమాల్లో మాదిరే హీరోయిన్స్‌కు ఈ మూవీలో కూడ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాను. ముగ్గురు హీరోయిన్లు మూడు డిఫరెంట్ రోల్స్ ప్లే చేశారు.. సినిమాలో వాళ్ల లైఫ్‌ను వాళ్లే డిసైడ్ చేసుకుని ముందుకు సాగుతారు.బాబా భాస్కర్ గారి క్యారెక్టర్ ఎవరూ ఊహించని విధంగా ఉంటుంది. నేను స్టార్ హీరోలతో చేయాలని కదు.. కాన్సెప్ట్ మీదే ఎక్కువ వర్క్ చేశా.. త్వరలో కుదిరితే స్టార్ హీరోలతో కూడ సినిమాలు చేస్తా.. నామైండ్‌లో వచ్చిన ఆలోచనల ఆధారంగానే కథలను రూపొందిస్తా..ఒరిజినల్‌గా చేయటమే నాకిష్టం.. సర్కిల్ సినిమా రియల్ లైఫ్‌కు సంబంధించిన కథ కాదు.. ఊహించి రాసిన కథే ఇది. ఫీల్ ఎలా గేమ్ ఆడిందని ఓ ఇంట్రెస్టింగ్‌గా తెరకెక్కించాం..

# ఆ బరువు వల్లేనట !



కాలంలో పాటు మన బాధ్యతలు జాబితా పెరిగిపోయింది. ఇంటా, బయటా, ఒత్తిడితో కూడుకున్న పనులెన్నో చేయాల్సి వస్తోంది. అలాంటి వాటిల్లో నిలబడి పనిచేయడం కూడా ఒకటి. దీంతో వచ్చే సమస్యల్ని అధిగమించాలంటే...

**ఎక్కువ సేపు నిలబడితే...** ఒకప్పుడు ఏవైనా వండాలంటే. పొయ్యి దగ్గర కూర్చుని చేసేవారు. కానీ, ఇప్పుడేమో అన్నీ మాడ్యులర్ కిచెన్‌లు.. వీటితో సౌకర్యం మాటెలా ఉన్నా ఎత్తుమీదున్న పొయ్యి దగ్గర రోజూ కనీసం రెండు మూడు గంటలైనా నిలబడాలి. విధులకు వెళ్లేటప్పుడు బస్సులూ, రైళ్లలోనూ, పని ప్రదేశాల్లోనూ కూడా ఇదే పరిస్థితి. ఇలా గంటల తరబడి నిలబడటం వల్ల దీర్ఘకాలంలో అనేక అనారోగ్యాల ముప్పు ఉందంటున్నాయి అనేక అధ్యయనాలు. ముఖ్యంగా స్త్రీలలో మూత్ర సంబంధిత సమస్యలు, వెరికోస్‌వెయిన్స్, కాళ్లు ఉబ్బడం, పాదాలూ, వెన్ను, నడుం నొప్పులు కనిపిస్తాయట. అందుకే అరగంట పాటు నిలబడి పనిచేయాల్సి వస్తే ఒకే భంగిమలో ఉండొద్దు. అటూ ఇటూ నడవండి.

**కూర్చుంటే హాయిగా ఉన్నా..** మెత్తని కుర్చీల్లో కూర్చోవడం, పరుపుల మీద పడుకోవడం సౌకర్యంగా ఉంటుంది. కానీ, దీన్నే అలవాటుగా మార్చుకుంటే శరీరాకృతి మారడమే కాదు.. నడుం, వెన్ను నొప్పులు వేధించొచ్చు. అందుకే ఎక్కువ కూర్చున్నా, నలుచున్నా శరీరం నిటారుగా ఉండేలా చూసుకోవాలి. విధుల్లో ఎక్కువసేపు కూర్చోవాల్సి వస్తే.. విరామంలో కాళ్లూ, చేతులూ కదిపేలా చిన్న చిన్న వ్యాయామాలు చేయడం ప్రతి అరగంటకోసారి సీటు నుంచి లేచి నడవాలి.

**వెంట తీసుకెళ్తున్నారా ...** గడప దాటి బయట అడుగు పెట్టాలంటే వెంట హ్యాండ్ బ్యాగు ఉండాలనుకునే అమ్మాయిల కాలం ఇది. కానీ, ఆ బ్యాగు బరువు ఎప్పుడైనా గమనించారా? మొబైల్, ట్యాబ్, ఛార్జర్, సన్ గ్లాసెస్, మేకప్ సామగ్రి, వాటర్ బాటిలో.. ఇలా కనిపించినవన్నీ ఇందులో పెట్టేయడం మనలో చాలామందికి అలవాటు. ఈ బరువంతా కనీసం ఒకటి రెండు కేజీలైనా ఉంటుంది. పైగా దీన్ని ఒకే భుజంపైనా మోస్తుంటారు. ఈ ఒత్తిడి, బరువు వల్ల మెడ, వెన్ను, తల నొప్పులు తప్పక పోవచ్చు. దీర్ఘకాలంలో ఇది శరీరాకృతిని దెబ్బతీస్తుంది. భుజం నొప్పి, చెయ్యి లాగడంతోపాటు నరాలు, రక్తనాళాలు, పక్కటెముక ఒత్తిడికి గురవుతాయట. అందుకే అవసరానికి మించినవేవీ అందులో ఉంచొద్దు. వీలైనంత తేలిగ్గా వాటిని తీసుకెళ్లడం, బ్యాక్‌ప్యాక్‌లపై ఆధారపడటం మంచిది. ❑

# అంతర్జాతీయ స్థాయిలో యానిమేటర్‌గా..



**ముంబయిలోని గ్రాఫిక్ స్టుడియోల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా ఒక్కరూ అవకాశం ఇవ్వలేదు. ఇది మగవాళ్ల రంగమన్నారు. నీ వయసు సరిపోదన్నారు! ఇరవైఏళ్ల క్రితం మాట ఇది. కట్ చేస్తే.. ఆమె చేసిన సినిమాలు ఆస్కార్‌కూ నామినేట్ అయ్యాయి. ఇప్పుడామె అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన యానిమేటర్. చారువీ అగర్వాల్.. ఆమె విజయ కథనం తెలుసుకుందాం.**

గ్రాఫిక్ పనితనం లేకుండా ఒక భారీ బడ్జెట్ సినిమాని ఊహించగలమా? అద్భుతమైన ప్రపంచాన్ని మన కళ్లముందు ఆవిష్కరించే ఈ కళకు మూలం సృజనాత్మకత. చారువికి ఈ నైపుణ్యం చిన్నతనంలోనే అబ్బింది. తండ్రి సివిల్ ఏవియేషన్ ఉద్యోగి. ఆయన ప్రోత్సాహంతోనే చిత్రకళపై పట్టుసాధించింది. చిన్నప్పుడు గోడలమీద పిచ్చి గీతలుగీస్తూ ఉంటే నాన్న ముచ్చటపడేవారు. అవి కూడా కళాఖండాలే అన్నట్టు పొగిడేవారు. అమ్మా నాన్నలిద్దరూ కలిసి బొమ్మలు వేసేవారు. దాంతో నాక్కూడా ఆ కళపై ఇష్టం పొగిడేవారు. నాన్న ఉద్యోగరీత్యా చండీగఢ్, కశ్మీర్, గువాహాటి వంటి ప్రాంతాలు తిరిగినప్పుడు అక్కడ సంస్కృతి. కళలు నన్ను బాగా ఆకట్టుకున్నాయి. నాన్నకి నేను ఆర్కిటెక్ట్ అవ్వాలని కోరిక. అయినా నేను ఢిల్లీ విశ్వవిద్యాలయంలో ఫైన్ ఆర్ట్స్ డిగ్రీలో చేస్తానంటే కాదనలేదు. తర్వాత కంప్యూటర్ యానిమేషన్‌లో మాస్టర్స్‌కి కెనడా వెళ్లా. షెరిడన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ నిరాశే. ఇది మగవాళ్ల రంగం కావడం. నాది చిన్న వయసు కావడంతో అవకాశాలు ఇవ్వలేదు. చివరికి అవకాశం దక్కినా రాత్రుళ్లు పని చేయాల్సివచ్చేది. సమావేశాల్లో అయితే అంతమంది మగవాళ్లలో నన్ను వింతగా చూసేవారు. ఇబ్బందిగా ఉండేది' అనే చారువీ ప్రస్తుతం అంతర్జాతీయ యానిమేటర్‌గా తన ప్రత్యేకత చాటుకుంటున్నారు.

**సొంత స్టుడియోతో.....** చిత్రకళలో వివిధ మాధ్యమాలని లోతుగా అర్థం చేసుకున్న అనుభవంతో సొంతంగా యానిమేషన్ స్టుడియోనే పెట్టారు. చారువీ. 'సమస్యను చూసి భయపడకుండా.. వాటిని స్వీకరించడం నేర్చుకున్నా విమర్శలు పట్టించుకోవడం మానేశా. ఎవరో ఇచ్చే అవకాశాల కోసం ఎదురుచూడకుండా 2009లో గుడ్‌గావ్‌లో యానిమేషన్ అండ్ డిజైన్ స్టూడియో 'చారువీ డిజైన్ ల్యాబ్స్' ప్రారంభించా. మొదట చిన్నచిన్న ప్రాజెక్టులే వచ్చాయి. రెండు మూడేళ్లకి మా వర్క్ నచ్చడంతో పెద్ద ప్రాజెక్టులు వచ్చాయి. మా ప్రాజెక్టుల్లో హనుమాన్ చాలీసా ప్రతిష్ఠాత్మకమైంది. ఏడు భాషల్లో యానిమేటెడ్ సిరీస్‌ను రూపొందించాం. చాలీసాకి దృశ్యరూపం ఇవ్వడం అంత తేలికకాదు. ఇంతవరకూ ఎవరూ చేయలేదు కూడా. దాన్నే సవాల్‌గా తీసుకుని చేశా. ఈ సిరీస్ ఆస్కార్‌కు నామినేట్ అయింది. ఎడిన్‌బర్గ్ ఫిల్మ్ ఫెస్టివల్స్ లోనూ ప్రదర్శించారు. అత్యధికంగా 23 లక్షలమంది వీక్షించిన తొలి సిరీస్‌గానూ పేరుతెచ్చుకుంది. ఈ విజయానికి గుర్తుగా ఢిల్లీసిటీ వాక్‌లో హనుమాన్ ఎగ్జిబిషన్ పెట్టా. 26,500ల లోహపు గంటలు అమర్చి 25 అడుగుల ఎత్తు హనుమాన్ శిల్పాన్ని చేశా. మరో మంచి ప్రాజెక్ట్ గౌతమబుద్ధుని జీవితంపై 230 నిమిషాల యానిమేటెడ్ సినిమా. 3డి, మోషన్ గ్రాఫిక్స్, రియల్ ఫొటోగ్రఫీ, డ్రోన్ షాట్స్ వంటివెన్నో ఇందులో కనిపిస్తాయి. అలా అంతర్జాతీయ స్థాయి సినిమాలకూ డిజిటల్ ఆర్ట్‌వర్క్స్, 3డి, 2డి యానిమేషన్ వంటి సదుపాయాలు అందిస్తున్నా. టివి కమర్షియల్స్, గేమ్ డిజైన్స్‌నీ రూపొందిస్తున్నా అనే చారువీ ప్రతిభకి మెచ్చి న్యూయార్క్‌లో 'ఇన్‌క్రెడిబుల్ ఇండియా ఎట్ 60' ఫెస్టివల్‌లో ప్రపంచం గర్వించదగ్గ యానిమేటర్‌గా గుర్తించి సత్కరించారు. అద్భుతమైన చిత్రకళతో లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో రెండుసార్లు చోటు దక్కించుకున్నారు. ఎవరేమన్నా ఆగిపోవద్దు. మీరు చేయాలనుకున్నది చేయండి. చేస్తూనే ఉండండి గుర్తింపు అదే వస్తుంది అంటారు చారువీ. ❑





# పోషకాల పప్పులు !

**ఎన్ని రుచులున్నా పప్పుతో చేసిన వంటకాల ప్రత్యేకతే వేరు. అయినా సరే? పప్పేనా అంటూ చిన్నచూపు చూస్తుంటాం. కానీ వీటిల్లోని పోషకాల గురించి తెలిస్తే మాత్రం ఔరా అనక మానం అవేంటో తెలుసుకుందాం..**

**కంది పప్పు..** ముద్దపప్పు, మామిడికాయపప్పు, సాంబారు.. ఇలా ఏ రకం వంటకానికైనా చక్కటి రుచి తెస్తుంది కందిపప్పు. దీన్నికాస్త దోరగా వేయించి వండితే సరి. ఈ పప్పులో దొరికే ఫోలిక్ యాసిడ్ మహిళలకు అవసరమైన కీలక విటమిన్, ముఖ్యంగా గర్భిణుల్లో పిండం ఎదుగుదలకు, ఆరోగ్యానికీ ఇది ఎంతో అవసరం. ఈ పప్పుని రోజూ తినడం వల్ల మేలు చేసే ప్రొటీన్లూ, కొవ్వులూ, కార్బో హైడ్రేట్‌లూ శరీరానికి అందుతాయి. తక్షణ శక్తినీ అందిస్తాయి. కొన్ని రకాల గుండె వ్యాధులనూ, క్యాన్సర్లతో పాటు టైప్-2 డయాబెటిస్‌నూ అదుపులో ఉంచే శక్తి దీనికి ఉందంటున్నాయి అధ్యయనాలు.

**పెసరపప్పు:** స్వీటే చేయాలన్నా, దోశ వేసుకోవాలన్నా.. చారే పెట్టుకోవాలన్నా పెసరపప్పుని మించింది లేదు. ఇందులో అధిక మోతాదులో ఫైబర్, తక్కువ మొత్తంలో కెలోరీలు లభిస్తాయి. అలానే దీనిలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం వంటి ఖనిజాలూ తగినన్ని లభిస్తాయి. అందుకే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి.

**సెనగపప్పు:** తాలింపుల్లో పచ్చళ్లల్లోనూ ఎక్కువగా వాడే ఈ పప్పు శాకాహారులకు చక్కని ప్రొటీన్ ఆధారం. అలానే కాపర్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఇది మధుమేహాన్నీ అదుపులో ఉంచుతుంది. ❑



## చెలి చిట్కా

ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాటంటే వంటసోడాలో నీళ్లు కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి. ❑

# జుట్టుకు, చర్మానికీ, మంత్రం !

జుట్టుకు, సౌందర్య పరిరక్షణలో భాగంగా శిరోజాలకు, చర్మ సంరక్షణకు వేర్వేరు ఉత్పత్తులను వాడుతుంటాం. మార్కెట్లో సైతం వాటికి సంబంధించిన సౌందర్య ఉత్పత్తులు విడిగానే లభ్యమవుతాయి. అయితే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలను మాత్రం అటు చర్మ సౌందర్యాన్ని, ఇటు కురుల ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు ఉపయోగించవచ్చు. మరి అవేంటో తెలుసుకుందాం ...

**కొబ్బరి నూనె....** సాధారణంగా కొబ్బరి నూనెను మనం శిరోజాల సంరక్షణకి ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటాం. అది జుట్టుకి పోషణనిచ్చి దృఢంగా అయ్యేలా చేస్తుంది. అయితే దీన్ని మనం చర్మ సంరక్షణ కోసం కూడా ఉపయోగించవచ్చు. దీనిలో యాంటీవైరల్, యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలుంటాయి. ఇవి చర్మ సమస్యల్ని దూరం చేసి మేనికి మెరుపునిస్తాయి.



**అవకాడో....** ఆరోగ్యాన్నిచ్చే అవకాడో అందాన్ని సైతం పెంపొందిస్తుంది. ఇది చర్మంలోని ఫ్రీరాడికల్స్‌ని బయటకు పంపిస్తుంది. దీనిలో ఉన్న మాయిశ్చరైజింగ్ గుణాలు జుట్టుకి, చర్మానికి పోషణనందిస్తాయి. రోజూ సగం అవకాడో ముక్కను ఆహారంగా తీసుకోవడం ద్వారా చర్మం, కురులు ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవచ్చు.



**గ్రీన్ టీ....** గ్రీన్ టీలో సౌందర్యాన్ని పరిరక్షించే ఎన్నో అద్భుతమైన గుణాలున్నాయి. దీనిలో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. ఫ్రీరాడికల్స్ కారణంగా చర్మం, వెంట్రుకలు పాడవకుండా ఇవి కాపాడతాయి. అలాగే అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. వయసు ప్రభావం కారణంగా.. చర్మంపై ముడతలు రాకుండా, సాగిపోకుండా చేస్తాయి. కురుల విషయానికి వస్తే జుట్టు రాలిపోవడానికి కారణమైన డై హైడ్రో టెస్టోస్టిరాన్ ప్రభావాన్ని గ్రీన్ టీ తగ్గిస్తుంది. ఫలితంగా వెంట్రుకలు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది.



**ఆలివ్‌నూనె...** ఆలివ్‌నూనె చక్కటి ఆరోగ్యాన్నివ్వడమే కాదు. సౌందర్యాన్ని సైతం పెంపొందిస్తుంది. ఇది జుట్టుకి పోషణనిచ్చి మృదువుగా, పట్టులా మారేలా చేస్తుంది. దీనిలో ఉన్న ఫ్యాటీ ఆమ్లాలు చార్మన్ని అతినీల లోహిత కిరణాలు నుంచి రక్షిస్తాయి, అలాగే వృద్ధాప్య ఛాయలు మీద పడకుండా చేస్తాయి.

**తెనె...** సౌందర్యాన్నందించే సహజ సిద్ధమైన పదార్థాల్లో తేనె కూడా ఒకటి. దీనిలో గ్లూకోజ్ ఫ్రక్టోజ్, ప్రొటీన్లు, అమైనో ఆమ్లాలు, ఆవశ్యక విటమిన్లు, ఖనిజ లవణాలున్నాయి. ఇవి ఆరోగ్యాన్నేకాదు. అందాన్ని కూడా పరిరక్షిస్తాయి. ఇది కురులకు కండిషనర్‌లా పని చేస్తుంది. చర్మం పిహెచ్ విలువను సమతుల్యం చేసి ముడతలు రాకుండా కాపాడుతుంది. అయితే దీనికోసం సహజసిద్ధమైన తేనెను ఉపయోగించడం మంచిది. ❑



# కోడిగుడ్డుకు కలిపి..

- మనం ఇంట్లో సాధారణంగా ఆమ్లెట్ వేస్తుంటాం. ఒక్కోసారి రెండు మూడు గుడ్లు కలిపి వేసినా అట్టు చిన్నదిగా వస్తుంది. దానిలో మైదాపిండి కలిపి వేస్తే పొంగుతుంది. అంతే కాకుండా చాలా సేపు అలాగే ఉంటుంది కూడా.
- కొంత మంది గుడ్డు అట్టు వేసేముందు ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలతో పాటు ఉప్పుకరుగుతుందని నీటినీ కలుపుతుంటారు. బదులుగా కాసిని పాలను జోడించండి ఆమ్లెట్ పొంగుతుంది.



- కోడిగుడ్ల సొనలో కొద్ది కుంకుమ పువ్వు కలపండి చూడటానికే కాదు రుచి కూడా అద్భుతంగా ఉంటుంది.
- నీటిలో కొద్దిగా ఉప్పు వేసి కోడిగుడ్లను ఉడికించండి. ఆపై వెంటనే చల్లనీటిలో వేస్తే పై పెంకు సులువగా వచ్చేస్తుంది.
- త్వరగా పాడవొద్దని గుడ్లని ఫ్రిజ్‌లో పెడుతుంటారా? కొన్నిసార్లు సరిగా ఉడకకపోవడం చూస్తుంటాం కదా! అతి చల్లదనమే కారణం. వండే రెండు గంటల ముందు బయటకు తీయండి. చక్కగా ఉడుకుతాయి. ❑

# ఆ మాత్రలతో కుంగుబాటు !

**గర్భనిరోధక మాత్రలు** వాడే మహిళల్లో కొందరికి మూడ్ స్వింగ్స్ కనిపించడం సహజం. దాంతో చాలామంది వాటిని తీసుకోవడం ఆపేస్తారు. అయితే అదేం పట్టించుకోకుండా వాటిని వాడుతూ పోతే అది కుంగుబాటుకు కారణమవతుందనీ ముఖ్యంగా చిన్నవయసు మహిళల్లో ఈ లక్షణాలు మరీ ఎక్కువనీ స్వీడన్‌లోని ఉపాసల యూనివర్సిటీ నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఈస్ట్రోజన్ ప్రొజెస్టరాన్‌లతో తయారయ్యే ఈ ట్యాబ్లెట్లు అండాశయం నుంచి అండం విడుదలను అడ్డుకోవడంతోబాటు శుక్రకణాలు గుడ్డుని చేరుకోకుండానూ ఆపుతాయి. అందుకే ఇవి నూటికి తొంభై తొమ్మిది శాతం గర్భం దాల్చకుండా చేస్తాయి. అంతేకాదు, నెలసరిలో అధిక రక్తస్రావం, పాలీసిస్టిక్ ఓవరీస్, ఎండోమెట్రియాసిస్.. వంటి సమస్యల్నీ ఈ పిల్స్ నివారిస్తాయి. అయితే తాజాగా చేసిన అధ్యయనంలో యుక్తవయసులో ఉన్న మహిళల్లో ఈ ట్యాబ్లెట్ల వల్ల డిప్రెషన్ పెరుగుతున్నట్లు గుర్తించారు. కాబట్టి వీటిని వాడేవాళ్లు తమ మూడ్ స్వింగ్స్‌ని ఓ కంట కనిపెట్టుకుంటూ డిప్రెషన్ ఛాయలు కనిపిస్తే వెంటనే వాడటం ఆపేయడమే ఉత్తమమని సూచిస్తున్నారు. ❑

# సేవతో తరించాలి



కోటి జన్మల పుణ్యఫలం ఉంటేనే మానవ జన్మ ప్రాప్తిస్తుందని పురాణేతిహాసాలు చెబుతున్నాయి. పుట్టింది మొదలు మట్టిలో కలిసే వరకు సమాజం మీద ఆధారపడి జీవిస్తున్నాం. దీన్నే సంఘ రుణమంటారు అది తీర్చుకోవలసిన బాధ్యత ఉంది. అందుకుగానూ సేవాగుణం, సత్ప్రవర్తన అవసరం. 'విత్తనంబు మర్రి వృక్షంబునకు నెంత'- అన్నట్టు భక్తితో చేసిన సేవ కొంచెమైనా కొదువ కాదు. మనం తీర్చుకోవాల్సిన రుణాల్లో ముఖ్యమైంది తల్లి దండ్రుల రుణం. వారికి వృద్ధాప్యంలో అన్నవస్త్రాలు ఇచ్చినంతలో సరిపోదు. మనోవాక్కాయకర్మలతో తల్లిదండ్రులపట్ల భక్తి ప్రపత్తులు చూపించాలి. మాంసం అమ్మి బతికే ధర్మవ్యాధుడు, తన వృద్ధికి కారణమైన తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో చేసిన సేవ కౌశిక మహర్షికి కనువిప్పు కలిగించింది. సమాజంలో అనాథలు, అభాగ్యులు, రోగులు వంటి విధివంచితుల సేవ మన కర్తవ్యమని తుకారాంజీ జీవిత చరిత్ర బోధపరుస్తుంది. అందరూ అసహ్యించుకున్న కుష్ఠురోగికి దయతో సేవ చేసిన గాంధీ మహాత్ముడు మనకు ఆదర్శప్రాయం. ఇదంతా భక్తితో చేయాల్సిన సేవ దైవంగా భావించి తరించాలి. అందుకే మానవ సేవే మాధవసేవ అంటారు. పురాణేతిహాసాలు కూడా అదే నిజమని నిరూపిస్తున్నాయి. ❑

ఆధ్యాత్మికం

# ఎలాంటి పుస్తకాలిస్తున్నారు..

**చిన్నారుల్లో సృజనాత్మకత పెరగాలన్నా,** మెదడుకు చురుకుగా పలురకాల అంశాలపై ఆలోచించగలిగే శక్తిని పెంచాలన్నా పుస్తకపఠనం తప్పనిసరి. ఈ అభిరుచిని పెంపొందించడంలో తల్లిదండ్రులు బాధ్యతవహించాలి. అలాగే బాల్యం నుంచి పిల్లలకు వయసుకు తగ్గట్లు పుస్తకాలను ఎంపిక చేసి అందిస్తే వారిలో పఠనంపై మరింత ఆసక్తి పెరుగుతుంది. పిల్లలకు మూడేళ్లు నిండేసరికి రంగురంగుల బొమ్మలతో కథలను చెప్పే పుస్తకాలెక్కువగా ఆకర్షిస్తాయి. వాటిని అందించడమే కాకుండా దగ్గరుండి ఆ బొమ్మల గురించి వివరంగా తేలికగా అర్థమయ్యేలా పెద్దవాళ్లు విడమర్చి చెప్పాలి. జంతువులతో చెప్పే కథలేఎక్కువగా వారికి ఆసక్తిని కలిగిస్తాయి. అలాకాకుండా పుస్తకాలు చేతికిచ్చి వాళ్లే చూస్తారులే అని వదిలేస్తే అర్థంకాక పక్కన పడేస్తారు. కథలు చెప్పడం కోసం వారికి కొంత సమయాన్ని కేటాయించాలి. పిల్లలు దానికోసం ఎదురు చూసేలా ఉండాలి. నాలుగో ఏట తర్వాత పిల్లల మెదడులో అద్భుతమైన కల్పన కలిగేలా పౌరాణిక కథలను ఎంపిక చేయాలి. ఆయా పాత్రల్లో చిన్నారులు లీనమయ్యేలా తల్లి దండ్రులు చదివి వినిపించాలి. ఈ వయసులో సునాయాసంగా అర్థమయ్యేవాటిపైనే పిల్లలు ఆసక్తి చూపిస్తారు.

**అభిరుచికి తగ్గట్లు..** చిన్న వయసులోనే వారికి ఎటువంటి వాటిపై ఆసక్తి ఉందో గుర్తించొచ్చు. దాన్నిబట్టి కూడా పుస్తకాల ఎంపిక ఉండాలి. కొందరు పిల్లలు అడవులు, జంతువులంటే ఇష్టపడితే కొందరు పదేళ్లు నిండకుండానే అంతరిక్షం, రాకెట్లు అంటూ కబుర్లు చెబుతుంటారు. మరికొందరు వాహనాలంటే అమితంగా ఆసక్తి చూపిస్తుంటారు. కొందరు పిల్లలు చిన్నప్పటి నుంచి ప్రపంచంలో జరిగేవన్నీ తెలుసుకోవానుకుంటారు. వీరి అభిరుచిని బట్టి దానికి సంబంధించిన పుస్తకాలను పరిచయం చేయాలి. వాటి గురించి మరింత సునాయాసంగా అవగాహన కలిగించడానికి ప్రయత్నించాలి. దాంతో వారి అభిరుచితోపాటు కెరియర్‌ను ఎంచుకోవడంలోనూ ముందుంటారు.




**దయ...** పిల్లలందరికీ స్కూల్ స్థాయి కొచ్చేసారికి సామాజిక సేవలందించేవారి స్ఫూర్తి కథనాలు. ప్రముఖుల జీవిత చరిత్రలను చదివేలా చేయాలి. ఆసక్తి కనబరచక పోయినా లేదా సమయం లేకపోయినా తల్లిదండ్రులు కనీసం కాసేపైనా వాటిని చదివి పిల్లలకు వినిపించడం మంచిది. అప్పుడే వారిలో ఎదుటివారిని ప్రేమించడం, పేదలపై దయ చూపడం, దానం వంటివన్నీ నేర్చుకుంటారు. జీవితానికో లక్ష్యం ఉండాలనే విషయాన్ని తెలుసుకుందాం. అలాగే అమ్మాయిలకు యుక్తవయసుకు వచ్చేముందు నెలసరి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి విషయాలపై అవగాహన కలిగించే పుస్తకాలను అందించాలి. ❑

# పన్నీర్ హాల్వా

**కావలసినవి :** ఫనీర్‌తురుము-500 గ్రాములు బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష-30 గ్రాము చొప్పున నెయ్యి - పావు కప్పు, పాలు-200 మిల్లీలీటర్లు, కోవా-200 గ్రాములు కుంకుమపువ్వు-1/4 టీస్పూన్, బెల్లంకోరు-100 గ్రాములు, ఏలకుల పొడి61/4 టీస్పూన్, పిస్తా- గార్నిషింగ్ కోసం

**తయారీ :** ముందుగా బాదం, జీడిపుప్పు, ఎండుద్రాక్షలను 1 టేబుల్ స్పూన్ నేతిలో దోరగా వేయించి పెట్టుకోవాలి.

- అనంతరం సగం నెయ్యి వేసి.. పనీర్ తురుముని దోరగా వేయించాలి. అందులో పాలు పోసి.. గరిటెతో తిప్పుతూ ఉడికించాలి.



- పాలు దగ్గర పడగానే. కోవా, పువ్వు వేసుకుని గరిటెతో బాగా తిప్పాలి.
- అనంతరం బెల్లం కోరు, ఏలకుల పొడి వేసి.. తిప్పుతూ ఉండాలి.
- దగ్గర పడే సమయానికి మిగిలిన నెయ్యి కూడా వేసి కాసేపు గరిటెతో అటు ఇటు తిప్పి చివరిగా నేతిలో వేగిన బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్షలను వేసి కలపాలి.
- సర్వ్ చేసుకునేముందు పిస్తా ముక్కలు వేసిసర్వ్ చేసుంటే భలే రుచిగా ఉంటుంది. పన్నీర్ హల్వా. ❑

## ఐసిసి టాప్‌రికార్డు సాధించిన

# చమరి ఆటపట్టు!



**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తోవన్డే సిరీస్‌లో రెండుసెంచరీలు బాది శ్రీలంక మహిళల జట్టు కెప్టెన్ చమరి ఆటపట్టు వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ లోకి దూసుకువెళ్లింది. ఆరుస్థానాలు ఎగబాకి అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలోనే వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలిశ్రీలంక మహిళాక్రికెటర్‌గా చరిత్రసృష్టించింది. ఓవరాల్‌గా ఈ ఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్గఆ నిలిచింది. ఇంతకుముందు సనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిన తొలి శ్రీలంక మహిళా క్రికెటర్‌గా రికార్డు సాధించింది. ఓవరాల్‌గా ఈఘనత సాధించిన రెండో శ్రీలంక క్రికెటర్‌గా నిలిచింది. అంతకుముందుసనత్‌జయసూర్య వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌ను దక్కించుకున్నాడు. భారత క్రికెటర్లు హర్మన్‌ప్రీత్‌కౌర్ 716పాయింట్లతోను, స్మృతి మంధాన 714 పాయింట్లతోనూ ఒక్కోస్థానం కిందకువెళ్లి వరుసగా ఆరు ఏడు స్థానాల్లో నిలిచారు. ఇక బౌలింగ్ విభాగంలో సోఫీ ఎకిల్‌స్టోన్ 751 పాయింట్లతో టాప్‌లో ఉంది. భారత స్పిన్నర్ రాజేశ్వరి గైక్వాడ్ 617 పాయింట్లతోను, ఆల్‌రౌండర్ దీప్తిశర్మ 751పాయింట్లతో వరుసగా ఎనిమిది, పది స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో హేలీ మాథ్యూస్ వెస్టిండీస్ క్రికెటర్ 382 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. దీప్తిశర్మ 322 పాయింట్లతో ఆరోస్థానంలో నిలిచింది. టి20 ర్యాంకింగ్స్‌లో తాహిలా మెక్‌గ్రాత్ 807 పాయింట్లతో టాప్‌లో కొనసాగుతుండగా స్మృతి మంధాన 722 పాయింట్లతోమూడోస్థానంలో ఉంది. బౌలింగ్ ర్యాంకింగ్స్ పరంగాచూస్తే దీప్తిశర్మ 729 పాయింట్లతో ఒకస్థానం ఎగబాకి నాలుగో స్థానానికి చేరుకుంది.

## బెయిర్‌స్టో స్టంపౌట్‌పై

# ప్రధానుల సంవాదం!




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టో స్టంపౌట్ వివాదం ఇంగ్లండ్ ఆసీస్‌జట్లమధ్య పెద్దచిచ్చుపెట్టింది. ఇరుదేశాల మాజీలు, ఫ్యాన్స్ విడిపోయి దుమ్మెత్తిపోసుకున్నారు. ఇపుడు ఇరుదేశాలప్రధానులు ఈఘటనలపై స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్రిటన్‌ప్రధాని రిషిసునక్ తమ ఆటగాళ్లను కొనియాడారు. క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించి సాధించే విజయం తమకు అవసరం లేదని తెలిపిన బెన్‌స్టోక్స్ వ్యాఖ్యలను రిషిసునక్ మెచ్చుకున్నారు. బ్రిటన్‌ప్రధాని కార్యాలయం ఒక ప్రకటన విడుదలచేసింది. ఆసీస్ తరహాలో విజయం సాధించాలని అనుకోమని ఈప్రకటనలో వెల్లడించింది. దీనిపై ఆసీస్‌ప్రధాని అంథోని అల్బనీస్ ఘాటుంగా స్పందించారు. తమ జట్టుకు అండగా నిలిచి ప్రశంసలు కురిపించారు. అదే ఆసీస్‌పూర్వవైభవాన్ని గుర్తుచేస్తూ విజయాలు సాధిస్తూనే ఉంది. వాళ్ల విజేతలుగా తిరిగిరావాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. విజేతలుగా తిరిగి వచ్చే మా ఆటగాళ్లకు ఘనస్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే ఆసీస్ మహిళల జట్టు అద్భుత విజయం సాధించిందని పేర్కొన్నారు.

## బెయిర్‌స్టో ఔట్‌పై

## ట్రావిస్‌హెడ్

# సంచలనం!




**లండన్:** యాషెస్‌సిరీస్‌ను బెయిర్‌స్టోరనౌట్ బాగా వేడెక్కించింది. ఇంగ్లండ్ ఆసీస్ మాజీ దిగ్గజాలుకూడా తమతమ జట్లకు మద్దతుగా వాదనలు చేసారు. రెండుదేశాలప్రధానుల మధ్య కూడా సంవాదం నెలకొంది. ఆసీస్‌స్టార్‌ట్రావిస్ హెడ్‌షాకింగ్ సమాచారం ప్రకటించాడు. ఇలా ఔట్‌చేయాలనిముందుగా బెయిర్‌స్టోనే ప్రయత్నించాడని అన్నాడు. ఇంగ్లీష్‌మీడియా అంతా కలిసి బెయిర్‌స్టోను అన్యాయంగా ఔట్ చేసారని, ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని తెగ గొడవ చేస్తున్నారన్నాడు. అయితే అసలు దీనంతటికీ కారణం బెయిర్‌స్టోనే అని ట్రావిస్ హెడ్ మాటలు వింటే అర్థం అవుతోంది. బెయిర్‌స్టో ఔట్ అయినపుడు ట్రావిస్ హెడ్‌వెళ్లి ఆతడితో ఏదో మాట్లాడాడు. అదేమిటో ఇంటర్వ్యూలో చెప్పిన హెడ్ సంచలనం సృష్టించాడు. యాషెస్ తొలిటెస్టులో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, తనను బెయిర్‌స్టో ఇలాగే ఔట్‌చేసేందుకు ప్రయత్నించాడని హెడ్ చెప్పాడు. బెయిర్‌స్టో ఇలా ఔట్ అవగానే తనకు అదేవిషయం గుర్తువచ్చిందని హెడ్ అన్నాడు. తొలిటెస్టులో బెయిర్‌స్టోతనను ఇలాగే ఔట్‌చేస్తానని బెదరించాడని అన్నాడు. ఈ క్రమంలోనే జానీ బెయిర్‌స్టోతో తన సంభాషణలు బయటపెట్టాడు. ఔట్‌అయినందుకు జానీ అంత సంతోషంగా లేదని, అప్పుడు తాను గత వారం జరిగిన ఘటనను ఆతనికి గుర్తుచేసానని ఓవర్ అయిపోవడంతో నేనుక్రీజువదిలి ముందుకొచ్చానని, అంతలోనే ఔట్‌చేస్తారనే భయంతో మళ్లీ బ్యాట్‌ను క్రీజులో పెట్టేశానన్నాడు. అపుడు జానీనీ చూసి ఇపుడు కూడా వికెట్లు కూల్చి ఔట్ అంటావా అని అడిగానని, కచ్చితంగా అదే చేస్తా అంటూ నన్ను వెదిరించి ఆవలి ఎండ్‌కువెళ్లాడని హెడ్ పేర్కొన్నాడు. ఇపుడు అదే తరహాలో బెయిర్‌స్టోను ఔట్‌చేస్తే అందరూ పెద్ద తప్పు అంటున్నారని విమర్శించారు. అదే మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్ మార్నస్ లబుషేన్‌ను అలెక్స్‌క్యారీలాగే బెయిర్‌స్టో ఔట్‌చేయడానికి ప్రయత్నించిన విడియోకూడా బయటకు వచ్చింది. ఇదంతాచూసిన ఫ్యాన్స్ అందుకే బెయిర్‌స్టోను ఆసీస్ అలా ఔట్‌చేసిందని అంటున్నారు.

## ఎమర్జింగ్ ఆసియాకప్‌కు

# భారత్ జట్టు ఎంపిక



**న్యూఢిల్లీ:** ఏసిసి మెన్స్ ఎమర్జింగ్ టీమ్ ఆసియా కప్ 2023కి భారత్ జట్టును ప్రకటించారు. వన్డేఫార్మాట్‌లోనిర్వహించే ఈ టోర్నీకి జూనియర్ క్రికెట్‌కమిటీ 15 మంది సభ్యులతోకూడిన ఇండియా ఏ జట్టును ఎంపికచేసింది. మరో నలుగురికి స్టాండ్‌బై ప్లేయర్లుగా అవకాశం ఇచ్చింది. ఎనిమిది దేశాలమధ్య ఇండియా ఏజట్టుకు యశ్‌ధుల్ కెప్టెన్‌గా ఉంటాడు. అభిషేక్‌శర్మ వైస్‌కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. తెలుగు క్రికెటర్ నితీష్‌కుమార్‌రెడ్డికి కూడా జట్టులో చోటు లభించింది. ఈ టీమ్‌కి సితాంషుకొటక్ హెడ్‌కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. జులై 13నుంచి 23వరకూ శ్రీలంకలోని కొలంబోలో ఎమర్జింగ్ ఆసియాకప్ 2023 నిర్వహించేందుకు షెడ్యూలు ఖరారుచేసారు. ఇందులోగ్రూప్‌బిలో భారత్‌తోపాటు నేపాల్ యుఎఇ, పాకిస్థానేజట్టు, శ్రీలంక బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఓమన్ ఎ జట్లు గ్రూప్‌ఏలో ఉన్నాయి. ఇరుగ్రూపులలో తొలిరెండుస్థానాల్లో నిలిచిన రెండు జట్లు సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. భారత జట్టులో సాయిసుదర్శన్, అభిషేక్‌శర్మ, నికన్‌జోస్, ప్రదోష్‌రంజన్‌పాల్, యశ్‌ధుల్, రియాన్‌పరాగ్, నిశాంత్‌సంధు, ప్రభ్‌షిమ్రన్‌సింగ్, ధ్రువ్‌జురెల్ మానవ్‌సుతార్, యువరాజ్‌సింహ్‌దోడియా, హర్షిత్‌రాణా, ఆకాశ్‌సింగ్, నితీష్‌కుమార్‌రెడ్డి, రాజ్‌వర్ధన్ హంగ్రేకర్‌లు ఉంటారు. స్టాండ్‌బై ప్లేయర్లుగా హర్ష్‌దూబే నేహాల్ వధేరా, స్నెల్‌పటేల్, మోహిత్ రేడ్కార్‌లు ఉంటారు. కోచింగ్ సిబ్బందిగా సితాంశు కొటక్, సాయిరాజ్ బహూతులే, మునిష్ బాలిలు వ్యవహరిస్తారు.

## బలమైన జట్లపై గెలిస్తే

# ఆ కిక్కేవేరు

### వన్డే వరల్డ్‌కప్‌పై సునీల్ గవాస్కర్



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కు సంబంధించిన కౌంట్‌డౌన్‌మొదలయింది. టోర్నీకి ముందే అన్ని వేదికల్లోను హోటల్‌రూమ్‌లు బుక్ అయ్యాయి. సుమారు పదిరెట్లు ఎక్కువధరకు అమ్ముడుపోయాయి. భారత్‌పాకిస్థాన్‌మ్యాచ్‌రోజున మరింతగా ధరలు పెరిగాయి. 12 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై వన్డే వరల్డ్‌కప్ జరుగుతుండటంతో 2011 వరల్డ్‌కప్ హిస్టరీ రిపీట్‌చేయాలని టీమిండియా పట్టుదలతో ఉంది. ఈటోర్నీలో బలమైన ప్రత్యర్థి జట్లను ఎదుర్కొనడం టీమిండియాకు కలిసొస్తుందని గవాస్కర్ అన్నాడు. మెగా టోర్నీలో ఆస్ట్రేలియా లమైన జట్టుతో ఆడటం టీమిండియాకు మేలుచేస్తుందని, ఇదే జట్టుతో లీగ్‌దశ చివరిలో తప్పక గెలవాల్సిన పరిస్థితుల్లో తలపడితే ఒత్తిడి తీవ్రంగా ఉంటుందని అన్నాడు. ఈపరిస్థితుల్లో బలమైన టీమ్‌లతో స్టార్టింగ్‌లోనే ఆడటం కలిసొస్తుంది. ఒకవేళ ఆసీస్‌తోమ్యాచ్‌లో ఓడితే మిగిలిన మ్యాచ్‌ల్లోప్రణాళికలు మార్చి గెలిచే వీలుంటుంది. అందుకు అనుగుణంగా వ్యూహాలు అమలుచేసేందుకు వ్యవధి ఉంటుందని గవాస్కర్ అన్నాడు. 1983 ప్రపంచకప్‌లో ఇదే జరిగిందని, భీకర వెస్టిండీస్‌తో తొలిమ్యాచ్ ఆడామని, ఆమ్యాచ్‌లో విండీస్‌ను ఓడించామని అన్నాడు. ఆ ప్రభావం మాపై ఎంతో ఉందని, మాకు ఆత్మవిశ్వాసం పెరిగి అదేజోష్‌లో కప్పును కూడా గెలిచామన్నాడు. ఇపుడు టీమిండియా ఆసీస్, పాక్‌పై గెలిస్తే ఆనాటిసీన్ మళ్లీ రిపీట్ అవుతుందని గవాస్కర్ చెప్పాడు.

# యాషెస్‌లో మూడు టెస్టులకు ఓలిపోప్ దూరం!



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో రెండుటెస్టుల్లో బోల్తాపడిన ఇంగ్లండ్ జట్టుకు మరో షాక్ తగిలింది. జట్టు వైస్‌కెప్టెన్ ఓలిపోప్ కుడిభుజం నొప్పికారణంగా మిగిలిన మూడు మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆసీస్‌తో రెండో టెస్టులో గాయపడ్డ ఓలిపోప్ మిగిలిన మ్యాచ్ లకు అందుబాటులోకి రాదని ఇంగ్లండ్ క్రికెట్‌బోర్డు ప్రకటించింది. లండన్‌లో స్కానింగ్‌చేయిస్తే ఆతడి గాయం తీవ్రతరమైనదని తేలింది. సర్జరీ అవసరమవుతుందని, అందువల్లనే మిగిలిన మ్యాచ్‌లకు దూరం అవుతున్నట్లు ఇంగ్లండ్ బోర్డు తెలిపింది. తమ వైద్య బృందం పర్యవేక్షణలో ఓలిపోప్‌చికిత్స పొందుతాడని వెల్లడించింది. కాగా ఆసీస్‌తో తొలిరెండుమ్యాచ్‌లలో ఓలిపోప్ ఓ మోస్తరుగా రాణించాడు. మొదటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో వరుసగా 31,14 పరుగులుచేసి వన్‌డౌన్ బ్యాటర్ రెండోటెస్టులో 42, మూడు పరుగులుసాధించాడు. ఇలా ఉంటే రెండోటెస్టు సందర్భంగా ఇంగ్లండ్ బ్యాటర్ జానీ బెయిర్‌స్టో ఔట్ అయిన తీరు వివాదంగా మారిన సంగతి తెలిసిందే.


# స్విస్ ఖాతాల్లో రూ.814 కోట్లు..ఈడీ విచారణలో టీనా అంబానీ

**ముంబై, జులై 4:** ప్రముఖ వ్యాపార వేత్త అనిల్ అంబానీ, అతని భార్య టీనా అంబానీని ఈడీ అధికారులు విచారించారు. విదేశీ మారకపు ద్రవ్య నిర్వహణ చట్టాన్ని (ఫెమా) ఉల్లంఘించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయానికి హాజరయ్యారు. టీనా అంబానీ కంటే ముందే అనిల్ అంబానీ ఈడీ అధికారుల విచారణను ఎదుర్కొన్నారు. 2020లో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అనిల్ అంబానీతో పాటు ఎస్ బ్యాంకు ప్రమోటర్ రాణా కపూర్‌లపై మనీ లాండరింగ్ కేసు నమోదుచేశారు. తాజాగా ఈ కేసులో భాగంగా విచారణకు హాజరైన ఆయనను ఈడీ ప్రశ్నలు సంధించింది. ఆయన సమాధానాలను రికార్డు చేసినట్లు తెలిసింది. మరికొద్ది రోజుల్లో మరోమారు ప్రశ్నించేందుకు నోటీసులు జారీ అయ్యాయి. 2021 లో ఇన్‌కమ్ టాక్స్ అధికారులు స్విస్ బ్యాంకు అకౌంట్లలో రూ.814 కోట్లు ఉండగా, వాటికి రూ.420 కోట్లు టాక్స్ చెల్లించలేదంటూ నల్లధన నియంత్రణ చట్టం కింద అనిల్ అంబానీకి నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా ఉద్దేశపూర్వకంగా తన విదేశీ బ్యాంకు ఖాతా వివరాలను అధికారులకు వెల్లడించలేదని, ఉద్దేశపూర్వకంగా ఎగవేతకు పాల్పడ్డారంటూ ఆదాయపు పన్ను శాఖ అభియోగాలు మోపింది. 2021లో ఐటి అధికారులు జారీచేసిన నోటీసుల్ని సవాలు చేస్తూ అనిల్ అంబానీ బాంబే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన కోర్టు, అదే యేడాది సెప్టెంబర్‌లో అనిల్ అంబానీకి ఊరట కల్పిస్తూ ఎటువంటి బలవంతపు చర్య తీసుకోవద్దని ఆదాయపు పన్ను శాఖను కోరింది. తాజాగా ఈ కేసులకు సంబంధించి అనిల్ అంబానీ, భార్య టీరా అంబానీలు ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫెమా, మనీ లాండరింగ్ కేసుల్లో అనిల్ అంబానీ దంపతులపై ఈడీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోనున్నారనే విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది.




# ట్విట్టర్‌కు పోటీగా మెటా 'థ్రెడ్స్'

**వాషింగ్టన్, జులై 4:** ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం మెటా ట్విట్టర్ తరహాలో థ్రెడ్స్ పేరుతో యాప్‌ను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. విడుదలకు ముందే ఆ యాప్‌కు ఎదురుదెబ్బ తగిలింది. యూజర్ల డేటా విషయంలో భద్రత లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై ట్విట్టర్‌బాస్ ఎలాన్ మస్క్ విచిత్రంగా స్పందించారు. ఇటీవల ట్విట్టర్‌లో రోజుకు వీక్షించే ట్వీట్‌లపై ఎలాన్ మస్క్ ఆంక్షలు విధించారు. దీంతో ఆయనపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ట్విట్టర్‌బాస్ మాత్రం తాను చేస్తున్న చర్యల్ని సమర్థించుకున్నారు. యూజర్లు ట్విట్టర్‌కు బానిసయ్యే ప్రమాదం ఉంది. దాని నుంచి బయటపడాల్సిన అవసరంఉంది. నేను ప్రపంచానికి మంచి చేస్తున్నాను అని పేర్కొన్నారు. అదే సమయంలో గత కొంతకాలంగా పనిచేస్తున్న థ్రెడ్ యాప్‌ను యూజర్లకు అందిస్తున్నట్లు మెటా తెలిపింది. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ ప్లే స్టోర్ కూడా ఆ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నేపథ్యంలో ఎన్‌ఎఫ్‌టి టెక్నాలజీ సిఇఒ మారియో నౌఫల్ థ్రెడ్ యాప్ గురించి ట్వీట్ చేశారు. థ్రెడ్ యాప్ విడుదలపై స్పష్టత వచ్చింది. జులై 6న అమెరికాలో విడుదల కానుంది. మెటాలోని ఓ ఎగ్జిక్యూటివ్ చెప్పినట్లుగా మెటాలక్ష్యం నీతి, నిజాయితీ, విలువలతో కూడిన సోషల్ మీడియా సైట్‌ను అభివృద్ధి చేయడం. అయినప్పటికీ, యాప్ తన వివరణలో పేర్కొన్నట్లుగా 'సనేలీ రన్' అనే పదం యాప్ మీ మొత్తం డేటాను సేకరిస్తుంది అని సూచించేలా ఉంది. వ్యక్తిగతంగా అది నిజమేనని నేను గట్టిగా నమ్ముతాను. ట్విట్టర్ ఉన్నత ఆశయాలతో పనిచేస్తుంది. జుకర్‌బర్గ్ అందుకు విరుద్ధం. వాక్ స్వాతంత్ర్యానిని నిజమైన ఛాంపిన్ అతనే అంటూ వెటకారంగా ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సానుకూల అంశం ఏంటంటే..థ్రెడ్ యాప్ విషయంలో జుకర్ బర్గ్‌తో పోటీ పడేందుకు ఎలాన్‌మస్క్ ఇప్పటికే సిద్ధంగా ఉండొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ఐటి కంపెనీలకు కొత్త సమస్యలు..

**ముంబై, జులై 4:** దేశంలోని ఐటి కంపెనీలు కొత్త సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఇది ప్రస్తుతానికి బయటకు రానప్పటికీ, పెద్ద సమస్యలను కొత్త యేడాది భారత ఐటి కంపెనీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఒకపక్క అమెరికాలో ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుతున్నప్పటికీ, టెక్ కంపెనీల వ్యాపారం మెరుగుపడకపోవడం ఆందోళనకు దారితీస్తోంది. కరోనా సమయంలో భారతీయ ఐటి కంపెనీలు ఊహించని విధంగా అధికస్థాయిలో చిన్న ప్రాజెక్టులను అందుకున్నాయి. అయితే కంపెనీల దీర్ఘకాలిక వృద్ధికి 500 మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన ప్రాజెక్టులు చాలా ముఖ్యం. ఇదే క్రమంలో 100-500 మిలియన్ డాలర్ల మధ్య విలువైన చిన్న ప్రాజెక్టులు చాలా కీలకం. ఈ చిన్న ప్రాజెక్టుల ద్వారా ఎక్కువ లాభాలు ఆర్జించడమే కాకుండా ఎక్కువ మందికి ఉపాధి కల్పనకు, కొత్త ఉద్యోగాల కల్పనకు తోడ్పడుతుంది. కొన్ని సార్లు ఈ చిన్న ప్రాజెక్టుల విజయవంతం పెద్ద ప్రాజెక్టులను ఆకర్షించేందుకు పునాదిగా నిలుస్తాయి కూడా. ప్రస్తుతం అంతర్జాతీయంగా వ్యాపారంలో ఉన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో దేశీయ దిగ్గజ ఐటి కంపెనీలకు చాలా తక్కువ సంఖ్యలో పెద్ద ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇదే సమయంలో కంపెనీల ఆదాయాలకు కీలకమైన చిన్న ప్రాజెక్టులు దాదాపుగా రావడం తగ్గిపోయింది. ఫలితంగా 2024లో భారతీయ ఐటి సేవల కంపెనీల లాభాలు, ఆదాయాలు నెమ్మదిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఇదే సమయంలో ఇన్ఫోసిస్ కంపెనీలో సీనియర్ స్థాయి అధికారులు రాజీనామాలు ఉద్యోగులను అయోమయంలోకి నెట్టేస్తున్నాయి. అంతర్జాతీయంగా ఉన్న మాంద్యం భయాలతో కేవలం నిధులు అధికంగా ఉండే కంపెనీలు మాత్రమే విస్తరణ ప్రణాళికలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నాయి. దీంతో దేశీయ ఐటి సేవల కంపెనీలకు కొత్త ప్రాజెక్టుల రాక భారీగా తగ్గింది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టెక్‌ఉద్యోగులు నేరుగా ప్రభావితం కానప్పటికీ, వారికి అందించే జీతం, వేరియబుల్ పే, కొత్త ఉద్యోగులకు ఆఫర్ చేసే ప్యాకేజీలపై ప్రభావితం ఉండవచ్చని టెక్ రంగంలోని నిపుణులు చెబుతున్నారు. పైగా ప్రాజెక్టులు లేకపోవడం వల్ల కొత్త నియామకాలు తగ్గి, బెంచ్‌పై ఉండే టెక్కీల సంఖ్య పెరుగుతోంది.




# కమర్షియల్ సిలిండర్ ధర పెంపు

**న్యూఢిల్లీ, జులై 4:** చమురు మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ల ధరలను పెంచాయి. డొమెస్టిక్ సిలిండర్ ధరలను మాత్రం యధాతథంగా ఉంచారు. ఒక్కో కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.7 చొప్పున పెంచారు. తాజా పెంపు తర్వాత న్యూఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ.1773 నుంచి రూ.1780కి పెరిగింది. కోల్‌కతాలో 1,902 రూపాయలకు, ముంబైలో 1,740 రూపాయలు, చెన్నైలో 1,952 రూపాయలకి పెరిగాయి. అంతకు ముందు జూన్ నెలలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర 83.50 రూపాయలు తగ్గింది. ఓ వైపు కమర్షియల్ ఎల్‌పిజి సిలిండర్ ధర గత కొన్ని నెలలుగా పెరుగుతూ, తగ్గుతూ ఉండగా, 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలు మాత్రం దాదాపు స్థిరంగా ఉంటున్నాయి. చివరిసారి మార్చి 1, 2023న 50 రూపాయలు పెరిగింది. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర ఢిల్లీలో 1,103 రూపాయలుగా ఉంది.



# వాణిజ్యం

# లాభాలతో లిస్టయిన హెచ్‌ఎంఎ ఆగ్రో

**ముంబై, జులై 4:** మార్కెట్లోకి మంగళవారం హెచ్‌ఎంఎ ఆగ్రో ఇండస్ట్రీస్ షేర్లు లిస్ట్ అయ్యాయి. ఇవి ఇష్యూ ధర కంటే ఎక్కువకు ప్రీమియం ధరకు లిస్ట్ అయ్యాయి. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో ఐపిఒ మంచి లాభాలను ఇన్వెస్టర్లకు అందించింది. బిఎస్‌ఇలో స్టాక్ ధర రూ.615కు, ఎన్‌ఎస్‌ఇలో రూ.625 వద్ద లిస్ట్ అయింది. ఆగ్రో ఐపిఒ లిస్టింగ్‌లో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు 7శాతం లిస్టింగ్ గెయిన్ అందుకున్నారు. స్టా లిస్టింగ్ తర్వాత మరింతగా పెరిగింది. కంపెనీ ఐపిఒలో పాల్గొన్న ఇన్వెస్టర్లకు ఒక్కో షేరును రూ.585 ధరకు కేటాయించింది. గేదె మాంసం ఎగుమతి వ్యాపారంలో ఉన్న కంపెనీ త్రైమాసిక ఫలితాలను ఇటీవల వెలువరించింది. భారతదేశంలో వ్యాపారంలో తాము మార్కెట్ లీడర్లుగా ఉన్నట్లు వెల్లడించింది. రానున్న రోజుల్లోన్ల లిస్టింగ్ తర్వాత మొదటి త్రైమాసిక ఫలితాలు విడుదలైతే అది స్టాక్ ర్యాలీకి తోడ్పడుతుందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. రానున్న ఒకటి, రెండు నెలల్లో స్టాక్ ధర రూ.750కి చేరుకోవచ్చని అంచనావేస్తున్నారు. స్వల్ప కాలిక లాభాల కోసం కంపెనీ షేర్లలో ఇన్వెస్ట్‌చేసిన వారు త్రైమాసిక ఫలితాల వరకు వేచి చూస్తే క్షీణతను నమోదు చేసే ప్రమాదం ఉన్నందున లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వల్ల మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే కొంత మేర రిస్క్ తీసుకోవాలనుకునే ఇన్వెస్టర్లు త్రైమాసిక ఫలితాల విడుదల వరకు వేచి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. మంగళవారం ఈ స్టాక్ 4.70 శాతం పెరిగి 612 రూపాయల వద్ద కొనసాగింది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. దలాల్ స్ట్రీట్ సరికొత్త రికార్డులను నెలకొల్పుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల కొనుగోళ్ల వంటివి ఇన్వెస్టర్లలో సెంటిమెంట్‌కు కారణమయ్యాయి. దీంతో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హీరో మోటోకార్ప్, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు రాణించడంతో చివరికి సెన్సెక్స్ 274.00 పాయింట్ల లాభంతో 65,479.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 66.45 పాయింట్లు పెరిగి 19,389 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, టెక్ మహీంద్రా, సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.02 వద్ద నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.